RNI.No. APTEL/2014/57702
ESTD: 1999
www.voodayam.com
Postal Regd. No. GTR/117/2025-27




# వుదయం




గుంటూరు | 15-02-2026 ఆదివారం | సంపుటి : 12 | సంచిక : 351 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily
Simultaneously Published from Guntur, Hyderabad, Adilabad, Karimnagar, Khammam & Warangal
Follow us on

# రూ.3,32,205 కోట్లతో ఏపీ బడ్జెట్

## ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి మంత్రి పయ్యావుల కేశవ్

ఏపీ శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అనంతరం ప్రసంగాన్ని ప్రారంభించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెద్దుల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని పేర్కొన్నారు. - అమరావతి



### ఇదీ బడ్జెట్ స్వరూపం..

| |
|---|
| రూ. 3,32,205 కోట్లు |
| రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు |
| మూలధన వ్యయం రూ. 53,915 కోట్లు |
| రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు |
| ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లు |



### ప్రధాన శాఖలకు బడ్జెట్ కేటాయింపులు..

- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6 వేల కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- పరిశ్రమలకు రూ.3,161 కోట్లు
- సర్దుబాటు నిధి.. రూ.1,500 కోట్లు
- వీబీ జీ రామ్ జీకి.. రూ.8365 కోట్లు
- గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు
- విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000 కోట్లు..
- విశాఖ ఆర్థిక ప్రాంతం పరిధిలోకి పది జిల్లాలు
- 9 జిల్లాలతో అమరావతి ఆర్థిక ప్రాంతం
- రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు
- పాఠశాల విద్యాశాఖ- రూ.32,308 కోట్లు
- పంచాయతీరాజ్- రూ.22,942 కోట్లు
- వ్యవసాయం, అనుబంధ రంగాలు - రూ.13,598 కోట్లు
- అన్నదాత సుఖీభవ- రూ.6,660 కోట్లు
- పోలవరం- రూ.6,105 కోట్లు
- హోంశాఖ- రూ.9,165 కోట్లు
- మున్సిపల్ శాఖ-రూ.14,539 కోట్లు
- జలవనరుల శాఖ రూ.18,224 కోట్లు
- హాస్టళ్లు, గురుకులాలకు రూ.300 కోట్లు
- విద్యార్థులకు ఉపకారవేతనాలకు రూ.3,836 కోట్లు
- మధ్యాహ్న భోజన పథకం.. రూ.2,161 కోట్లు
- ఎన్టీఆర్ భరోసా.. రూ.27,719 కోట్లు
- ప్రతి జిల్లాకు ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీసు స్టేషన్



## ఇంద్రకీలాద్రిపై ఏపీ బడ్జెట్ ప్రతులకు ప్రత్యేక పూజలు

**విద్యాధరపురం:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం రాష్ట్ర ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు విజయవాడలోని కనక దుర్గమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి పాదాలచెంత బడ్జెట్ ప్రతులను ఉంచి, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత అధికారులకు ఆలయ ఈవో శీనా నాయక్ ఘనస్వాగతం పలికారు. బడ్జెట్ ప్రతులకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం వారికి వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. రాష్ట్రాభివృద్ధిని, ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తూ రూపొందించిన ఈ బడ్జెట్ నిర్విఘ్నంగా అమలు కావాలని ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ పీయూష్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, తదితరులు అమ్మవారిని ప్రార్థించారు.



## హార్టికల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడంతో ఎమ్మెల్యేలంతా హ్యాపీ

### సీఎం చంద్రబాబు

**అమరావతి :**

రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. ఇవాళ సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో మీడియాతో మాటామంతీ జరిపారు. ఈ సంభాషణలో అమరావతి అభివృద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి మీద కీలక వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. ఆదాయం తక్కువ, ఖర్చులు ఎక్కువ అనే వారసత్వ సమస్యను కేంద్ర సహకారంతో మేనేజ్ చేస్తున్నామని తెలిపారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు.

రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్‌లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్‌ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్‌గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్‌తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు.

ప్రపంచంలో టాప్-3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు (ముఖ్యంగా దానిమ్మ) పండుతున్నాయని, అప్పుడు తెచ్చిన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు.

## శైవక్షేత్రాలకు 146 బస్సుల తరలింపు

**తిరుపతి:**

శివరాత్రిని పురస్కరించుకొని రాష్ట్రంలో పలు శైవక్షేత్రాలకు జిల్లాలోని వివిధ డిపోల నుంచి 146 ఆర్టీసీ బస్సులు తరలివెళ్లాయి. నరసారావుపేట జిల్లా కోటప్పకొండకు 70 సప్తగిరి ఎక్స్‌ప్రెస్ లు, 6 సాధారణ ఎక్స్‌ప్రెస్ లు, మదనపల్లెలోని మల్లయ్యకొండకు 30 సప్తగిరి ఎక్స్‌ప్రెస్ లు, శ్రీశైలానికి సాధారణ ఎక్స్‌ప్రెస్ లు 30, అల్ట్రాడీలక్స్‌లు 2, సూపర్‌లగ్జరీలు 8 బస్సులు శుక్రవారం మధ్యాహ్నం నుంచి బయల్దేరి వెళ్లాయి. శని, ఆది, సోమవారాల్లో ఆయా క్షేత్రాలకు రాకపోకలు సాగించి శివభక్తులను గమ్యస్థానాలకు చేర్చనున్నాయి. మంగళవారం ఉదయానికి తిరిగిరానున్నాయి. జిల్లాలో బస్సుల కొరత ఏర్పడకుండా అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. తిరుమలకు ఎలక్ట్రిక్ బస్సులను పూర్తిస్థాయిలో తిప్పనున్నారు. కడప, నెల్లూరు, మదనపల్లె పట్టణాలకు తిరిగే ఎలక్ట్రిక్ బస్సుల్లో కొన్నింటిని దారిమళ్లించారు. చెన్నై, బెంగళూరు, కంచి, వేలూరు, సత్యవేడు వంటి దూరప్రాంతాలకు ఆపివేసి మూడురోజుల పాటు ఘాట్ సెక్షన్‌కు కేటాయించారు. తిరుపతి - శ్రీకాళహస్తికి నడిపేందుకు చిత్తూరు 1, 2 డిపోల నుంచి 10 ఎక్స్‌ప్రెస్ బస్సులు రప్పించారు. సిబ్బంది కొరతతో డ్యూటీలు కేటాయించడం అధికారులకు తలనొప్పిగా మారింది.

## ప్రజా రాజధాని 'అమరావతి'.. బడ్జెట్‌లో ప్రత్యేకంగా ప్రస్తావించిన పయ్యావుల



**అమరావతి:**

ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే నిబద్ధతతో తమ ప్రభుత్వం పని చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. శనివారం శాసనసభలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రాష్ట్ర బడ్జెట్‌ను ఆయన ప్రవేశపెట్టారు. వివిధ ఆర్థిక సంస్థల ద్వారా స్వయంసమృద్ధినమూనాలో నిధులను సమీకరించి రాజధాని పనులను వేగంగా ముందుకు తీసుకెళ్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. రూ.57,868 కోట్ల విలువైన 97 పనులకు పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రజల రాజధాని అమరావతిని నిర్మించాలనే తమ ప్రభుత్వ నిబద్ధతకు ఇదే స్పష్టమైన నిదర్శనమని పయ్యావుల అన్నారు.ఇతర పట్టణాల్లోనూ ప్రాజెక్టులు ''ప్రజల రాజధాని అమరావతి అభివృద్ధికి మద్దతు అందించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా అమరావతికి చట్టబద్ధ హోదా కల్పించే ప్రక్రియను ప్రారంభించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు. అమృత్ 2.0 పథకం కింద 117 పట్టణ, స్థానిక సంస్థలలో మొత్తం 506 ప్రాజెక్టులు అమలులో ఉన్నాయి. అదనంగా యూఐడీఎఫ్, ఏఐఐబీ సహకారంతో చేపట్టిన ప్రాజెక్టులు కూడా పురోగతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నింటినీ 2027 డిసెంబరు నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకుసాగుతున్నాం'' ఈ రెండేళ్ల వ్యవధిలో యూఐడీఎఫ్ కింద ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రూ.4,000 కోట్లను మంజూరుచేసిన కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు మా కృతజ్ఞతలు. ఇక విశాఖపట్నం, విజయవాడ వంటి ప్రధాన నగరాల్లో ఆధునిక మెట్రో రైలు వ్యవస్థలో ప్రయాణించే కల త్వరలో సాకారం కానుంది. అలాగే ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ), ఎన్టీఆర్ నగర్స్ కింద ఆర్థికంగా బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలకు 25 లక్షల గృహ పట్టాలు/ఇళ్లను అందించి, సొంత ఇంటి కలను నెరవేర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం'' అని పయ్యావుల తన బడ్జెట్ (ప్రసంగంలో తెలిపారు.

## దేశ వ్యవసాయ రంగం ఉత్పత్తిలో ఏపీ వాటా 10 శాతం

### మంత్రి అచ్చెన్నాయుడు



**అమరావతి:**

వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడుతుందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటేనే రాష్ట్రం ఆర్థికంగా సుభిక్షంగా ఉంటుందని చెప్పారు. శాసనసభలో ఆయన వ్యవసాయ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.''వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసి రైతును రాజుగా నిలబెట్టాలనే సంకల్పం మాది. దీని కోసం 'రైతన్న మీకోసం' కార్యక్రమం ప్రారంభించాం. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే.. వ్యవసాయం లాభదాయక వృత్తిగా మారాలి. ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నాం'' అని తెలిపారు.

**మంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు..**

వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతంగా నమోదు. దేశ వ్యవసాయ రంగం ఉత్పత్తిలో ఏపీ వాటా 10 శాతమని గర్వంగా చెబుతున్నాం. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా వ్యవసాయ రంగంలో 15 శాతం వార్షిక వృద్ధి సాధనకు 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తింపు. ఏటా రైతు కుటుంబానికి రూ.20 వేల చొప్పున అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ పథకం కింద నిధులు అందిస్తున్నాం. ధాన్యం సేకరణలో పాత బకాయిలను చెల్లించి రైతులను ఆదుకున్నాం. ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 సాధన కోసం రూపొందించిన పది సూత్రాల్లో ఫార్మర్ అగ్రిటెక్ కీలకం. డీప్ టెక్నాలజీ, ఏఐ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తున్నాం.




## రేపు అమరావతికి బిల్‌గేట్స్..

# హెల్త్ కేర్ రంగంలో 'గేమ్ ఛేంజర్': సీఎం చంద్రబాబు

**అమరావతి :**

మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ సోమవారం (ఫిబ్రవరి 16) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు. 'ఎల్లుండి అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నారు. బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే' అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు.

**సంజీవని పథకం:**

ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ & మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని



ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సంజీవని పథకం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2025లో ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత ప్రజా ఆరోగ్య కార్యక్రమం. ఇది రాష్ట్రాన్ని 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా మార్చడం, ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ రికార్డులు, ముందస్తు రోగ నిర్ధారణ, ఉచిత, సులభ వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**అమరావతితో సంబంధం..**

అమరావతి రాజధాని ప్రాంతంగా ఉండటంతో.. సంజీవని పథకం ఇక్కడ ప్రధానంగా అమలు చేయాలని చూస్తున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలు అమరావతిలో ఫోకస్ చేస్తున్నారు. బిల్ గేట్స్ తన పర్యటనలో (ఫిబ్రవరి 16) అమరావతికి వచ్చి ఈ పథకంపై చర్చలు జరుపుతారు. ఇది అమరావతిని హెల్త్‌కేర్ & టెక్నాలజీ హబ్‌గా మార్చే భాగంగా చూస్తున్నారు.

**అమలు స్థితి..**

మొదటి పైలట్ ప్రోగ్రాం కుప్పం నియోజకవర్గం (చిత్తూరు జిల్లా)లో విజయవంతంగా ప్రారంభమైంది. తర్వాత 2026 జనవరి నుంచి చిత్తూరు జిల్లా మొత్తం అమల్లోకి తెచ్చారు. 2026లో రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా అమలు చేస్తారు.

# మెడికల్ మాఫియాను అరికట్టకపోతే ప్రజా తిరుగుబాటు

- దేశంలో ప్రతి పౌరుడికి వైద్యం అందించే బాధ్యత పాలక ప్రభుత్వాలదే
- ప్రజలకు వైద్యం దూరం చేసే మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ రద్దు చేయాలి
- కడప ఆర్డీవో ఆఫీస్ వద్ద జరిగిన ఆందోళనలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**కడప, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న మెడికల్ మాఫియా ప్రజల జీవించే హక్కుపై పరోక్ష దాడి కొనసాగిస్తోందని, నాణ్యతలేని, బోగస్ మందులు విచ్చలవిడిగా మార్కెట్లో ప్రవేశించి వేలాది మంది ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదం లోకి నెడుతున్న మెడికల్ ఫార్మా మాఫియాను అరికట్టే వరకూ పోరాడతామని శనివారం స్థానిక ఆర్ డి ఓ కార్యాలయం వద్ద జరిగిన ఆందోళనలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమలు, కార్పొరేట్ ఆసుపత్రుల నిరంతర దోపిడీపై పోరాటం నాసిరకం మందులు, జనరిక్, అధిక ధరల ఫార్మా మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట, అద్దె సర్టిఫికెట్లతో ఫార్మాసిస్టులు లేకుండా మందుల అమ్మకానికి నిరసనగా, ప్రైవేట్ – ప్రభుత్వరంగ వైద్య సంస్థల్లో అడుగడుగునా పేరుకుపోయిన అవినీతికి వ్యతిరేకంగా, మడికల్ కాలేజీల ప్రైవేటీకరణ / పి.పి.పి. విధానానికి వ్యతిరేకంగా, ప్రైవేట్ వైద్య కళాశాలల్లో ఏటా రూ. 300 కోట్లకు పైగా సైఫండ్ ఎగవేతపై ,ఫార్మసీ, మెడికల్, డెంటల్, నర్సింగ్ మరియు పారా మెడికల్ కౌన్సిళ్ళ అవినీతిపై విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. ఇది కేవలం వైద్య రంగ సమస్య మాత్రమే కాదు.. ఇది ప్రజల ప్రాణాలపై జరుగుతున్న వ్యవస్థీకృత దోపిడీ అన్నారు.

ఫార్మాస్యూటికల్ కంపెనీల అధిక లాభాల ఆశ, కార్పొరేట్ ఆసుపత్రుల వ్యాపార ధోరణి, పరీక్షల పేరుతో ల్యాబ్ సెంటర్ల భారీ దందా కలిసి ప్రజలను ఆర్థికంగా, శారీరకంగా దోచుకుంటున్నాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. అవసరం లేని టెస్టులు, అధిక ధరల మందులు, నకిలీ ఔషధాలు – ఇవన్నీ కలిసి సాధారణ




కుటుంబాలపై తీవ్ర భారంగా మారాయి అన్నారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని అరికట్టడంలో ఘోర వైఫల్యం చెందుతోంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి, జి వేణుగోపాల్, ఎన్ విజయ లక్ష్మి , సుబ్రమణ్యం, కేసి బాదుల్లా, జి మద్దిలేటి, పి మల్లికార్జున, టి మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్ భాగ్యలక్ష్మి , మునయ్య లింగన్న నారాయణ, బ్రహ్మం, అరుణ్, శేఖర్, బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## బడ్జెట్ సమావేశాలను వీక్షించిన విద్యార్థులు

### ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చొరవతో బడ్జెట్ సమావేశాలను చూసిన విద్యార్థులు

**విజయవాడ ఫిబ్రవరి 14 వుదయం న్యూస్ బ్యూరో :**– విద్యార్థి దశలోనే అసెంబ్లీ సమావేశాల నిర్వహణ తీరును తెల్సుకోవడం ద్వారా విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమావేశాలను తూర్పు నియోజకవర్గ పరిధి లోని పటమట చైత్ర స్కూల్ విద్యార్థులు స్వయంగా వీక్షించారు. ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ ప్రత్యేక చోరవ తీసుకుని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కో–ఆర్డినేటర్ సహకారంతో అసెంబ్లీ సమావేశాలను శనివారం వీక్షించారు. బడ్జెట్ సమావేశాన్ని విద్యార్థులు స్వయంగా చూసి బడ్జెట్‌పై అవగాహన చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే అసెంబ్లీ సమావేశాలు, రాష్ట్ర బడ్జెట్‌పై అవగాహన చేసుకోవడం ద్వారా వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో బడ్జెట్ అనేది చాలా కీలకమని, అలాంటి బడ్జెట్ గురించి అవగాహన తప్పనిసరి అన్నారు. విద్యార్థులతో ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడారు. ప్రధానోపాధ్యాయురలు ఆర్.శ్రీధర్ మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను స్వయంగా వీక్షించే అవకాశం కల్పించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులు పూర్ణిమ, మల్లికాదేవితో పాటుగా విద్యార్థులు సమావేశాలను వీక్షించారు.

## టీటీడీకి నెయ్యి సరఫరా ఆరోపణలు అబద్ధం

- చట్టపరమైన చర్యలకు వెనకాడబోం
- హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జే.సాంబమూర్తి

**హైదరాబాద్ , ఫిబ్రవరి 14, 2026:** తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) నెయ్యి సరఫరా చేసినట్లు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సాక్షి మీడియా చేస్తున్న ఆరోపణలు పచ్చి అబద్ధమని హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ జే సాంబమూర్తి తెలిపారు. ఇందాపూర్ డెయిరీతో తమకు ఎటువంటి సంస్థాగత సంబంధం లేదని, కేవలం కొన్ని పాల ఉత్పత్తుల కొనుగోలుకు మాత్రమే ఒప్పందం ఉందన్నారు. కంపెనీ ప్రతిష్టను దెబ్బతీస్తూ మా వ్యాపారానికి, రైతులకు, వినియోగదారులకు నష్టం కలిగిస్తున్న ప్రతి వ్యక్తి, సంస్థపై పరువు నష్టం దావా వేస్తామన్నారు. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై కావాలని రాజకీయ ప్రేరేపిత అబద్ధాలు ప్రచారం చేస్తున్న వారిపై పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు. ఈ నిరాధార, పరువు నష్టం కలిగించే ఆరోపణలను ఖండిస్తున్నామన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ సాక్షి మీడియా ద్వారా ఈ అసత్య కథనాలను ప్రచారం చేస్తోందని పేర్కొన్నారు. వీటిని కొందరు రాజకీయ నాయకులు, రాజకీయ ప్రేరేపిత సోషల్ మీడియా కార్యకర్తలు సర్క్యులేట్ చేస్తున్నారన్నారు. బీ కరుణాకర్ రెడ్డి, సాక్షి మీడియా గ్రూప్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకులు, సోషల్ మీడియా కార్యకర్తలు ప్రచారం చేస్తున్న ఆరోపణలు ముమ్మాటికీ అబద్ధమన్నారు. 2014–2019 మధ్య కాలంలో హెరిటేజ్ ఫుడ్స్ టీటీడీకి నెయ్యి సరఫరా చేసిందని చెప్పడం పూర్తిగా పరువు నష్టం కలిగించేలా ఉందన్నారు. ఇది కేవలం రాజకీయ ప్రేరేపితమైనదన్నారు. టీటీడీకి ఎప్పుడైనా నెయ్యి సరఫరా చేసిన ఏ కంపెనీనైనా హెరిటేజ్ ఫుడ్స్‌తో ముడిపెట్టాలని ఈ అబద్ధాలకోరులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోందన్నారు. టీటీడీకి సరఫరా చేసిన నెయ్యితో హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు.

33 ఏళ్లుగా లక్షలాది మంది రైతులు, కోట్లాది మంది వినియోగదారులకు ఎంతో చిత్తశుద్ధితో సేవలందిస్తున్నామని తెలిపారు. సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడానికి ఇటువంటి దురుద్దేశపూర్వక ఆరోపణలు చేస్తున్నారన్నారు. కోట్ల మంది భక్తుల మతపరమైన భావాలతో కూడిన అంశాలపై కావాలని తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తుంటే మౌనంగా ఉండబోమన్నారు. ఇందాపూర్ డెయిరీ అనేది హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ యూనిట్ కాదన్నారు. ఇందాపూర్ డెయిరీ మహారాష్ట్రలోని ఒక స్వతంత్ర ప్రైవేట్ డెయిరీ కంపెనీ అన్నారు. దీనికి ప్రపంచవ్యాప్తంగా సొంత కార్యకలాపాలు ఉన్నాయన్నారు. కేవలం పనీర్, చీజ్, ఎస్ఎంపీ, యుహెచ్‌టీ పాలను కొనుగోలు చేయడానికి మాత్రమే ఇందాపూర్ డెయిరీతో కాంట్రాక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఒప్పందాన్ని కలిగి ఉన్నామన్నారు. టీటీడీకి నెయ్యి తయారు చేయడానికి, సరఫరా చేయడానికి ఇందాపూర్ డెయిరీతో సహా ఏ ఇతర కంపెనీతోనూ హెరిటేజ్ ఫుడ్స్‌కు ఒప్పందం లేదన్నారు.

హెరిటేజ్ ఫుడ్స్ కొన్ని పరిశ్రమ భాగస్వాములతో కాంట్రాక్ట్ మ్యానుఫ్యాక్చరింగ్ ఒప్పందాలను కలిగి ఉందన్నారు. అందులో ఇందాపూర్ డెయిరీ ఒకటన్నారు. దురుద్దేశంతో అబద్ధాలు ప్రచారం చేసేవారు.. టీటీడీకి నెయ్యి సరఫరా చేయడానికి హెరిటేజ్ ఫుడ్స్ సిండికేట్‌గా మరో ఐదు డెయిరీల పేర్లను జాబితా చేశారన్నారు. ఆ కంపెనీలతో హెరిటేజ్ ఫుడ్స్‌కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఏయే ఉత్పత్తుల కోసం ఏ కంపెనీలతో లావాదేవీలు జరుపుతామో మా వెబ్‌సైట్‌లో స్పష్టంగా ఉందన్నారు. అత్యంత సున్నితమైన మతపరమైన అంశంపై భక్తులను తప్పుదోవ పట్టించేలా, కావాలని తప్పుడు సంబంధాలను సృష్టించి చేస్తున్న ఈ ప్రయత్నం పరువు నష్టం కలిగించే చర్యగా పరిగణించబడుతుందని పేర్కొన్నారు.



## గురుకులాలు సద్వినియోగం చేసుకోవాలి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

**అవనిగడ్డ ఫిబ్రవరి14 (వుదయం ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం నిర్వహిస్తున్న గురుకులాలు సద్వినియోగం చేసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. శనివారం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో చల్లపల్లి నారాయణ రావు నగరులో నిర్వహిస్తున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులములో ప్రవేశాల కరపత్రాలను ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరింపచారు. 2026–27 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 19వ తేదీలోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తున్న ఈ గురుకుల పాఠశాలలు, కళాశాలలో చేరి ఉత్తమ విద్య అందుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే.విజయలక్ష్మి , టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, అధ్యాపకులు పీ.జ్యోతిర్మయి, ఏ.దివ్య తేజ పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి

- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల
- బోగోలు తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శన

**కావలి (బోగోలు), ఫిబ్రవరి 14, వుదయం న్యూస్:** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. శనివారం ఉదయం బోగోలు తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. బోగోలు తహసిల్దార్ కార్యాలయంలో భూముల రీసర్వే పురోగతి, మూడు నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ అధికారులకు అధికారాలను బదలాయిస్తూ జారీ చేసిన ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు కానున్నాయని, ఇందుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పరిశ్రమలు ఏర్పాటుతో అభివృద్ధితోపాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా లభిస్తాయి అన్న కలెక్టర్, ఈ దిశగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వస్తున్న పారిశ్రామికవేత్తలకు పూర్తి సహాయ సహకారాలు ప్రభుత్వం తరపున అందిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన తాజా ఉత్తర్వులపై రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన పెంపొందించుకుని, ప్రజల రెవెన్యూ సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. మండలంలో భూముల రీసర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి, పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని బిట్రగుంట రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే పరిధిలో సుమారు 500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని, రైల్వే అధికారులతో చర్చించి ఆ భూమిని భవిష్యత్తులో పారిశ్రామిక అవసరాలకు వినియోగించే దిశగా చర్యలు చేపట్టే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు. మండలంలో పరిశ్రమల స్థాపనకు అందుబాటులో ఉన్న భూముల వివరాలు, అవకాశాలపై తహసిల్దార్‌తో చర్చించినట్లు వెల్లడించారు. అక్రమ రేషన్ బియ్యం రవాణా, అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించామని, వీటిని పూర్తిగా కట్టడి చేయడానికి జిల్లా ఎస్పీతో కూడా చర్చలు జరిపినట్లు తెలిపారు. తొలుత మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కలెక్టర్ నివాళులర్పించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి సహా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## ఆయుష్ భవనానికి భూమి పూజ

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో 50 లక్షల రూపాయలతో మంజూరైన ఆయుష్ భవనానికి భూమి పూజ చేసిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి,డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి,రాయలసీమ రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కుమార్ బాబు,జిల్లా ఆసుపత్రి సూపరిడెంట్ ఆనంద్ బాబు,ఆసుపత్రి వైద్యులు, అధికారులు పాల్గొన్నారు. శ్రీనివాసుల రెడ్డి మాట్లాడుతూ మన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి సహకారంతో కేంద్ర నిధులు 50 లక్షల రూపాయలతో ప్రొద్దుటూరు నియోజకవర్గానికి ఆయుష్ హాస్పిటల్ మంజూరు కావడం జరిగింది.గతంలో జిల్లా ఆసుపత్రి నందే ఆయుష్ విభాగం అనేది ఉండేది.ఇప్పుడు అలోపతి, యునాని,హోమియోపతి వైద్య సేవలు అందించడానికి ప్రత్యేక భవనం ఉండాలనే ఉద్దేశ్యంతో ఆయుష్‌హాస్పిటల్ ని మంచి సౌకర్యాలతో ప్రజలకు అందుబాటులోకి తేవడం జరుగుతుందని తెలియజేశారు.



## పెరమళ్ళపాడులో నాగమల్లేశ్వరి గుడి దర్శనం నిషేధం

**ఆత్మకూరు రూరల్ చేజర్ల (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 14వ తేదీ** చేజర్ల మండలంలోని పెరమళ్ళపాడు గ్రామంలో రేపు మూడు రోజులు నాగ మల్లేశ్వర స్వామి గుడి శిదల వస్తలు ఉన్న చేత గుడిలో ప్రవేశము దర్శనాలు నిషేధించబడ్డాయి అక్కడ ఇటువంటి పూజా కార్యక్రమాలు జరుపబడవు కావున ప్రజలందరూ వివిధ సోషల్ మీడియాలో యూట్యూబ్ ఛానల్ లలో వచ్చు వార్తలను నమ్మి రావద్దని చేజర్ల పోలీసు వారు తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ సిఐ గంగాధర్ చేజర్ల తాసిల్దార్ మస్తానయ్య చేజర్ల ఎస్సె తిరుమలరావు ఈ కార్యక్రమం పరిశీలించి రాకపోకలు నిషేధంపై తగు ఏర్పాట్లు చేశారు.



## దామోదరం సంజీవయ్యను గుర్తించుకోవాలి

### టీడీపీ నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య

**కడప, ఫిబ్రవరి 14,(వుదయం జిల్లా బ్యూరో)** మన ఉమ్మడి తెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యను ప్రతి ఒక్కరు గుర్తించుకోవాలని టిడిపి నగరా ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, వివిఎంసి నెంబర్ ఎన్ నాగ లక్ష్మి అన్నారు. శనివారం నా దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కొండా సుబ్బయ్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంజీవయ్య 38వ సంవత్సరంలోనే మన రాష్ట్రానికి ముఖ్యమంత్రి రెండు సంవత్సరాల నుండి మాత్రమే తన పాలనలో నీతి నిజాయితీగ ప్రజలకు సేవలు అందించి ప్రజల మన్నలను పొందారని ఆంధ్రప్రదేశ్ కు రెండవ ముఖ్యమంత్రి తొలి దళిత ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య కావడం వృద్ధులకు పెన్షన్ ముఖ్యంగా ఆయన నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ముఖ్య ప్రాంతాన్ని తెచ్చి త్వరత్వరన కంప్లీట్ చేయడం అలాగే దళితులకు రిజిస్ట్రేషన్లు రెండుసార్లు ఏఐసిఐ అధ్యక్షులుగా విశేషం అని ఆయన అన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు సామగ్రి పంపిణీ

### ప్రభుత్వ ప్రోత్సాహంతో సేవా కార్యక్రమం

**విజయవాడ ఫిబ్రవరి 14 వుదయం న్యూస్ బ్యూరో:**–శనివారం ఉదయం ఐడిబిఐ బ్యాంక్ వారి సహకారంతో రూ. 30 వేలు విలువ చేసే ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు మరియు ఇతర వినియోగ వస్తువులను దర్శిపేట అంగన్‌వాడి స్కూల్‌తో పాటు ఎలక్ట్రిసిటీ కాలనీలోని రెండు అంగన్‌వాడి కేంద్రాలకు గద్దె క్రాంతి కుమార్ స్వయంగా వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడి కేంద్రాలు కీలకమని పేర్కొన్నారు. పిల్లలకు పోషకాహారం, పరిశుభ్రమైన వాతావరణం మరియు అవసరమైన సౌకర్యాలు అందించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మిని అంగన్‌వాడి కేంద్రాలను మెయిన్ అంగన్‌వాడి కేంద్రాలుగా అభివృద్ధి చేస్తూ, అన్ని రకాల మౌలిక సదుపాయాలు



కల్పిస్తున్నారని తెలిపారు. భవిష్యత్ తరాలకు నాణ్యమైన సంరక్షణ, విద్య అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐడిబిఐ బ్యాంక్ మేనేజర్ అప్పలరాజు, కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, గద్దె రమేష్, కర్ణా రమేష్, నూతి శ్రీనివాస్, వీరంకి డాంగే కుమారి, గరికపాటి శ్రీనివాస్ బద్రి, శౌంరి సాయి లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## డీ–నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

**కడప, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** మేము ముస్లిం సమైక్య వేదిక తరపున, అలాగే రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సమాజ ప్రతినిధులుగా, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ పట్ల గాఢమైన ఆవేదనతో ఈ వినతి పత్రాన్ని మీకు సమర్పిస్తున్నాము. గుంటూరు అంజుమన్ ఇస్లామియా భూములు మంగళగిరి నియోజకవర్గం చిన్న కాకాని గ్రామంలోని ప్రాంతం లో గల అంజుమన్ ఇస్లామియా సంస్థకు చెందిన సుమారు 71.57ఎకరాల వక్ఫ్ భూమిని, ఐటీ పార్కు నిర్మాణం పేరుతో డీ–నోటిఫికేషన్ చేయడం జరిగింది. ఈ చర్య వక్ఫ్ చట్టం, 1995కి విరుద్ధంగా ఉండటమే కాకుండా, ముస్లిం మైనారిటీ సమాజానికి చెందిన ధార్మిక మరియు సామాజిక హక్కులను తీవ్రంగా దెబ్బతీసేదిగా ఉంది. క్ఫ్ భూములు దైవ సంబంధిత, విద్యా, సంక్షేమ కార్యక్రమాల కోసం మాత్రమే వినియోగించవలసినవిగా చట్టబద్ధమైన రక్షణ పొందుతున్నాయి. అలాంటి పవిత్రమైన వక్ఫ్ ఆస్తులను వాణిజ్య అవసరాల కోసం డీ–నోటిఫికేషన్ చేయడం అన్యాయమని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మేము గట్టిగా విశ్వసిస్తున్నాము. గౌరవనీయులైన కాంగ్రెస్ పార్టీ ఏపీ పీసీసీ అధ్యక్షులు మీరు ఈ ప్రాంతంలో



పర్యటించి మైనారిటీ హక్కుల పరిరక్షణకు, వక్ఫ్ ఆస్తుల భతకు ప్రత్యేక శ్రద్ధ వహించి ముస్లిం లకు న్యాయం చేయావలసిందిగా కోరుతున్నాం విషయం ముస్లిం సమాజానికి సదా గుర్తుండే విషయమే. అదే నమ్మకంతో, నేడు కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షురాలీగా మీరు ఈ అంశంపై స్పందించి, బాధిత వర్గాలకు న్యాయం చేయాలని మనస్ఫూర్తిగా కోరారు. అంజుమన్ ఇస్లామియా వక్ఫ్ భూములకు ఇచ్చిన డీ–నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయించేందుకు మీ రాజకీయ , నైతిక జోక్యం కల్పించవలసిందిగా అంతేకాకుండా రాష్ట్రంలోని వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకురావలసిందిగా, ముస్లిం మైనారిటీ సమాజానికి న్యాయం జరిగేలా మీ వంతు సహకారం అందించవలసిందిగా మేము గౌరవపూర్వకంగా కోరుతున్నాం అని అన్నారు.

## ఘనంగా దామోదరం సంజీవయ్య జయంతి

**నెల్లూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 14వ తేదీ** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 105వ జయంతి కార్యక్రమానికిముఖ్య అతిథులుగా హాజరైన డిఆర్ఓ విజయ్ కుమార్, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శోభారాణి హాజరవడం జరిగింది. నెల్లూరు నగరంలోని స్థానిక అంబేద్కర్ భవన్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దివంగత దామోదరం సంజీవయ్య 105వ జయంతి వేడుకలను సంజీవయ్య విగ్రహ కమిటీ చైర్మన్ పల్లం వెంకయ్య, దళిత నేతలు కొప్పోలు రఘు, దళిత బాబు, బొమ్మిళ్ళ బాల చెన్నయ్య, స్వర్ణ వెంకయ్య, కుదుముల సుబ్బారావు, సభాధ్యక్షులు జ్యోతి సోమశేఖర్ వరప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఆర్ఓ విజయ్ కుమార్, నెల్లూరు రూరల్ డిఎస్పి ఘంటామనేని శ్రీనివాసులు రావు,



సాంఘిక సంక్షేమ శాఖ డిడి శోభారాణి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఆర్ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పదంలో నడిపించడంతోపాటు అట్టడుగు వర్గాల అభ్యున్నతికి దామోదరం సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు. అనంతరం పేదలకు దుప్పట్లు చీరలు పంపిణీ చేశారు.

## మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందుకు ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబ సమేతంగా హాజరు





**విజయవాడ ఫిబ్రవరి 14 వుదయం న్యూస్ బ్యూరో :**–గుంటూరు, విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధులతో ఐటీ విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహించిన ఆత్మీయ విందు సమావేశానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), సతీమణి కేశినేని జానకి లక్ష్మీ, కుమారుడు కేశినేని వెంకట్ తో కలిసి హాజరయ్యారు. శనివారం మధ్యాహ్నం ఉండవల్లిలోని మంత్రి నారా లోకేష్ నివాసంలో నిర్వహించిన ఆత్మీయ విందు సమావేశం లో ఎంపీ కేశినేని శివనాథ్ కుటుంబసభ్యులతో పాల్గొని, మంత్రి లోకేష్‌తో పాటు ఇతర ప్రజాప్రతినిధులతో స్నేహపూర్వకంగా ముచ్చటించారు. మంత్రి నారా లోకేష్ ఎంపీ కేశినేని శివనాథ్ సతీమణి జానకి లక్ష్మీ కి మంగళగిరి చేనేత చీర బహుకరించారు. అలాగే యువనాయకుడు కేశినేని వెంకట్ తో ప్రత్యేకంగా మాట్లాడి భవిష్యత్ ప్రణాళికలు అడిగి తెలుసుకుని తన సహకారం ఎప్పుడు వుంటుందని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా కుటుంబ సభ్యుల బాగోగులు, పిల్లల విద్య, క్రీడలపై చర్చలు సాగిన ఈ కార్యక్రమంలో, అందరూ ఒకేచోట భోజనం చేస్తూ ఆహ్లాదకరమైన వాతావరణంలో గడపటం,. తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ ఆత్మీయ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.

ఇలాంటి కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల మధ్య స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. మంత్రి లోకేష్ ప్రజాప్రతినిధుల కుటుంబాలతో ఆత్మీయ విందు సమావేశ కార్యక్రమం చేపట్టి ఏపీ రాజకీయాల్లో నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారని కొనియాడుతూ…మంత్రి నారా లోకేష్‌లో ఒక రాజనీతిజ్ఞుడు కనిపిస్తున్నాడని ప్రశంసించారు.

## డాక్టర్ ప్రణీత్ సేవతో వికలాంగురాలికి కొత్త జీవితం

**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 14వ తేదీ** ఆత్మకూర్ టౌన్ 18వ వార్డుకు చెందిన శేఖ్ ఖాదర్ ఉనీషా అనే వికలాంగురాలికి. డాక్టర్ వింజం దొరసాలమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్త వీల్ చైర్ అందజేయడం జరిగింది. నడవలేని పరిస్థితిలో ఉన్న ఆమెకు ఇప్పటివరకు ఉపయోగిస్తున్న పాత వీల్ చైర్ పూర్తిగా పాడైపోయింది. ఇంటి బయట అడుగు పెట్టాలన్నా, చిన్న చిన్న అవసరాలు తీర్చుకోవాలన్నా కూడా వీల్ చైర్ అత్యవసరంగా అవసరమైంది. ఆమె పరిస్థితిని గమనించిన ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ప్రణీత్ ఆమె బాధను తమ బాధగా భావించి వెంటనే స్పందించి ఈ సహాయం అందించారు.





## సుందరం ఆత్మహత్యకు కారణమైన డీఈవో, డిప్యూటీ డీఈవోలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**కడప, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** కడప మున్సిపల్ హై స్కూల్ ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జమీమా సుందరం ఆత్మహత్యకు కారణమైన కడప జిల్లా విద్యాశాఖ అధికారి, ఉప విద్యాశాఖ అధికారిలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ, ఏ.ఐ.ఎస్.బి, పి.ఎస్.యూ ఆధ్వర్యంలో కడప కలెక్టరేట్ ముందు ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏ.ఐ.ఎస్.బి రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు జాల సుమంత్, పి.ఎస్.యూ జిల్లా కార్యదర్శి దార గోపి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాహుల్ లు మాట్లాడుతూ కడప మున్సిపల్ మున్సిపల్ హైస్కూల్ మెయిన్ లో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు నిర్వహిస్తున్న జమీమా సుందరం తనకు ఇష్టం లేకున్నా సీనియర్స్ ని కాదని తనకు ఇంచార్జ్ ఇవ్వడంతో పని వత్తిడి తట్టుకోలేక ఇంచార్జ్ వద్దని జిల్లా విద్యాశాఖ అధికారికి, ఉప విద్యాశాఖ అధికారి కి రాతపూర్వకంగా నో విల్లింగ్ లెటర్ ఇచ్చి పిర్యాదు చేసిన వారు పట్టించుకోక పోవడంతో ఫిబ్రవరి 6న తమ నివాసంలో ఆత్మహత్య కు ప్రయత్నించడం జరిగిందని వారు చెప్పారు. ఆ సమయంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జమీమా సుందరం తన ఆత్మహత్యకు డీఈవో, డిప్యూటీ డీఈవో లే కారణమని వాట్సాప్ మెసేజ్ ద్వారా తోటి ఉపాధ్యాయులకు తెలిపి ఆత్మహత్య యత్నం కు పాల్పడిందని వారు తెలిపారు. అప్పటినుండి హాస్పటిల్ లో చికిత్స పొందుతూ శుక్రవారం నాడు రిమ్స్ లో మరణించడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు జమీమా ఆత్మహత్యకు జిల్లా విద్యాశాఖ అధికారుల వత్తిడే కారణమని వారు తెలిపారు. జమీమా ఆత్మహత్యకు ముందు పంపిన వాయిస్ మెసేజ్ ను మరణ వాంగ్మూలంగా తీసుకొని జిల్లా డీఈవో, డిప్యూటీ డీఈవో లపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిలేష్, కార్తీక్, ఏ.ఐ.ఎస్.బి నాయకులు అఖిల్, దిలీప్, ప్రణయ్, పి.ఎస్.యూ నాయకులు పాల్గొన్నారు.

## మ్యాథ్స్, అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

**కడప, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** స్థానిక అక్కాయపల్లి, సాయిబాబా హై స్కూల్ లో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల లో ప్రతిభకనబరిచారు.వేదిక్ మ్యాథ్స్" రాష్ట్ర స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థిని "బి. మాన్విత" రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ సాధించి విజేతగా నిలిచింది. అలాగే పాఠశాల మొదటి తరగతి విద్యార్థిని "ఎస్. కేత్విక అబాకస్" విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలలో మూడవ స్థానం సాధించి విశేష ప్రతిభ కనబరిచింది. ఈ సందర్భంగా పాఠశాల 'వైస్ చైర్మన్ సాయి సుధీర్ కుమార్ రెడ్డి విజేత విద్యార్థులను అభినందిస్తూ మాట్లాడుతూ. "విద్యార్థులు సాధించిన ఈ రాష్ట్ర స్థాయి విజయాలు మా పాఠశాల నాణ్యమైన విద్యా ప్రమాణాలను ప్రతిబింబిస్తున్నాయి అని తెలిపారు. అలాగే మా పాఠశాలపై నిరంతరం విశ్వాసం ఉంచి, సహకారం అందిస్తున్న తల్లి



దండ్రులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు అని తెలిపారు. పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విజేత విద్యార్థులను అభినందించి, వారి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, శిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.

## సేవే ధ్యేయంగా జన్మభూమికి అండగా ప్రవాస ఆంధ్రులు

### గద్దె క్రాంతి కుమార్

**విజయవాడ ఫిబ్రవరి 14 వుదయం న్యూస్ బ్యూరో :**–విదేశాల్లో ఉన్నప్పటికీ జన్మభూమి పట్ల అపారమైన ప్రేమతో ఇక్కడి ప్రజలకు అనేక రకాలుగా సేవ చేస్తూ జన్మభూమికి అండగా ప్రవాస ఆంధ్రులు నిలుస్తున్నారని, వారు నిజమైన దేశభక్తులని టిడిపి యువ నాయకులు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కృష్ణలంక 20వ డివిజన్‌లో ఎన్నారై టీడీపీ మరియు గల్లా శ్రీను 50 కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గద్దె క్రాంతి కుమార్, తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరామ్ పాల్గొని లబ్ధిదారులకు సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ కష్టకాలంలో ప్రజలకు అండగా నిలవడం తమ బాధ్యతగా తానా మరియు ఎన్నారై సభ్యులు భావిస్తున్నారని చెప్పారు. ఇటీవల వరదలు సంభవించినప్పుడు కూడా పెద్ద ఎత్తున సీఎం రిలీఫ్ ఫండ్‌కు విరాళాలు అందజేసి ప్రజలకు సహాయం చేసిన ఎన్నారై సోదరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రవాస ఆంధ్రుల సేవలు రాష్ట్రానికి అవసరమని గద్దె క్రాంతి కుమార్ తెలిపారు. మంచి ప్రభుత్వం ఉండి పరిపాలన విధానం ఉంటే ఎన్నారైలు ఎల్లప్పుడూ రాష్ట్రానికి అండగా ఉంటారనే విషయం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి పాలన రుజువు చేస్తుందని పేర్కొన్నారు. అభివృద్ధి, పారదర్శకత, ప్రజా సంక్షేమం ఉన్నచోట ప్రవాస భారతీయుల మద్దతు సహజంగానే లభిస్తుందని అన్నారు. తానా మాజీ అధ్యక్షులు కోమటి జయరామ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తాను కలిసి చదువుకున్నామని, అప్పటి నుంచే ఆయనలో ఉన్న ప్రజాసేవా తపనను దగ్గరగా చూసినవాడినని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండే నాయకుడిగా ఆయన రాష్ట్రంలోనే ఉత్తమ ఎమ్మెల్యేగా నిలుస్తున్నారని ప్రశంసించారు. తండ్రి బాటలో నడుస్తూ ప్రజాసేవలో ముందుకు సాగుతున్న గద్దె క్రాంతి కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన కుటుంబాలకు తక్షణ సహాయం అందించడంతో పాటు, సామాజిక బాధ్యతను చాటిన ఎన్నారై , టీడీపీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో ఎన్.ఆర్ ఐలు కాజా చంద్రశేఖర్, గంపా కృష్ణా, అనీల్, కొత్తపల్లి హనుమంత్, నాయకులు గల్లా శ్రీను, జి. జయ, వాసా పల్లపు రాజు తదితరులు ఉన్నారు.





# జాతీయం-అంతర్జాతీయం



## న్యాయ సారథ్య భావనలో మార్పు రావాలి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (వుదయం) :**
న్యాయమూర్తులు తాము అసంపూర్ణులమై ఉండి, కాదని నటించినప్పుడు న్యాయ నాయకత్వం దెబ్బతింటుందే తప్ప, వారు అసంపూర్ణులు అయినందువల్ల కాదని భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అన్నారు.
న్యాయ సారథ్యం అన్న భావనలో సమూలమైన మార్పు రావాలని, సభ్య దేశాలలో న్యాయ విద్య, బార్ బెంచ్‌ను ఏకీకృతం చేయడానికి 'కామన్వెల్త్ అపెక్స్ బాడీ'ని ఏర్పాటు చేయాలని ప్రధాన న్యాయమూర్తి పిలుపునిచ్చారు. కామన్వెల్త్ జ్యుడీషియల్ ఎడ్యుకేటర్స్ (సిజెఇల) 11వ ద్వైవార్షిక సమావేశం ప్రారంభోత్సవంలో జస్టిస్ సూర్యకాంత్ కీలకోపన్యాసం చేశారు. న్యాయమూర్తులు న్యాయ సంస్థల మాదిరిగానే వృద్ధి, దిద్దుబాటు, మెరుగుదలకు సామర్థ్యం కలిగి ఉంటారని అన్నారు.
పూర్వనిర్ణయాలపై పట్టు మాత్రమే కాకుండా, ప్రస్తుత కాలంలో న్యాయాన్ని అందించే విధంగా చట్టాన్ని అర్థం చేసుకునే చురుకుదనం కూడా అవసరమని న్యాయమూర్తుల పాత్రను ఉద్దేశించి ఆయన అన్నారు.
చరిత్రలో అత్యంత గౌరవనీయమైన న్యాయ సారథులు దోషరాహిత్యాన్ని లేదా పరిపూర్ణతను ప్రదర్శించలేదు; బదులుగా, ఉత్తమ నాయకులు తమ స్వంత జ్ఞానపు పరిమితుల గురించి స్పృహతో, తప్పులు తలెత్తే పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, అభ్యాసానికి సిద్ధంగా ఉండేవారని సిజెఐ అన్నారు.
ఆ కోణంలో, వినయం అనేది వ్యక్తిగత సద్గుణం ఎప్పుడూ కాదు; అది వృత్తిపరమైన రక్షణగా ఉంది. ఈ ముఖ్యమైన సాధనాన్ని ప్రతి న్యాయ అధికారికి మినహాయింపు లేకుండా నేర్పించాలని నేను విశ్వసిస్తున్నాను అని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమ ఇతివృత్తమైన 'న్యాయ నాయకత్వం కోసం విద్య'పై, మాట్లాడుతూ, జస్టిస్ సూర్యకాంత్ దీనిని సకాలంలో నిర్వహించాలని అన్నారు. ఎందుకంటే దీర్ఘ కాలంగా న్యాయమూర్తులు పరిపూర్ణమైనవారని; నియామకం నుండి ఉద్భవించిన వ్యక్తులని; ఇప్పటికే సంపూర్ణం, ఇప్పటికే వికసించి సంపూర్ణతను పొందారనే భావన ఉన్న నేపథ్యంలో దీనిని సకాలంలో నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు.
నా ఉద్దేశ్యంలో , ఆ అభిప్రాయం సంస్థను కొనియాడేదే అయినప్పటికీ, అది దానికి ప్రయోజనాన్ని అందించదు. న్యాయమూర్తులు అసంపూర్ణులం కాబట్టి న్యాయ నాయకత్వం బాధపడదు; అసంపూర్ణులు కాదని నటించినప్పుడు అది బాధపడుతుంది," అని సిజెఐ అన్నారు.
న్యాయ నాయకత్వాన్ని బోధించడానికి, మరింత నిజాయితీ గల తార్కిక ఆమోదం అవసరమని కూడా ఆయన అన్నారు న్యాయమూర్తులు, వారు నాయకత్వం వహించే సంస్థల మాదిరిగానే, వృద్ధి, దిద్దుబాటు, మెరుగుదల సామర్థ్యం కలిగి ఉంటారని వివరించారు. ఇక్కడే కామన్వెల్త్ జ్యుడీషియల్ ఎడ్యుకేటర్లు అడుగు పెడతారని నేను విశ్వసిస్తున్నాను. పరివర్తన ప్రయాణాల వెనుక ఉన్న నిశ్శబ్ద వాస్తుశిల్పులు ప్రధాన న్యాయమూర్తులు అని ఆయన అన్నారు.

> **చరిత్రలో అత్యంత గౌరవనీయమైన న్యాయ సారథులు దోషరాహిత్యాన్నిలేదా పరిపూర్ణతను ప్రదర్శించలేదు; బదులుగా, ఉత్తమ నాయకులు తమ స్వంత జ్ఞానపు పరిమితుల గురించి స్పృహతో, తప్పులు తలెత్తే పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, అభ్యాసానికి సిద్ధంగా ఉండేవారని సిజెఐ అన్నారు.**

ఖండాలు, సంస్కృతులు, చట్టపరమైన సంప్రదాయాలు వ్యాప్తమై ఉన్న మన విస్తారమైన దేశాలలో, కామన్వెల్త్ జ్యుడీషియల్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ (సిజెఇఐ) న్యాయమూర్తులను కేవలం చట్టానికి వ్యాఖ్యాతలుగా కాకుండా, న్యాయాన్ని తెలివిగా సంరక్షించేవారిగా మలచడానికి మార్గనిర్దేశం చేస్తుంది, ప్రపంచ క్రమపు నైతిక, సాంకేతిక సవాళ్ల గుండా ప్రయాణించడానికి సన్నద్ధం చేస్తుందని ఆయన అన్నారు.
చట్టం అనేది ఒక సజీవమైన, శ్వాసించే అస్తిత్వం అని, తన చుట్టూ ఉన్న ప్రపంచంతో పాటుగా పరిణామం చెందుతుందని, సమాజం మారినప్పుడు, కొత్త సవాళ్లు తలెత్తినప్పుడు, సంక్లిష్టమైన ప్రశ్నలు తలెత్తినప్పుడు న్యాయమూర్తుల అవగాహన పరీక్షకు లోనవుతుందని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.
ఇటువంటి క్రియాశీలక పరిదృశ్యంలో, న్యాయమూర్తులుగా మన పాత్రకు ప్రెసిడెంట్ ( మార్గదర్శిగా పరిగణించే మునుపటి సంఘటన లేదా చర్య) పై పట్టు మాత్రమే కాకుండా, వర్తమాన కాలంలో న్యాయాన్ని అందించే విధంగా చట్టాన్ని అర్థం చేసుకునే చురుకుదనం కూడా అవసరం.
మనం ఒకరి నుంచి ఒకరం నేర్చుకున్నప్పుడు, మన నిర్ణయాలు చట్టం ద్వారా మాత్రమే కాకుండా, ప్రపంచ న్యాయవ్యవస్థ సమిష్టి జ్ఞానం ద్వారా కూడా వెల్లడవుతాయని నిర్ధారించవచ్చు. అందువల్ల పరస్పర అభ్యాసం న్యాయ వృద్ధికి జీవనాడి" అని ప్రధాన న్యాయమూర్తి అన్నారు.
న్యాయ విద్యావేత్తలను అనుసంధానించడం, సహచరుల అభ్యాసాన్ని ప్రోత్సహించడం, తమ ప్రత్యేక సందర్భాన్ని వదిలిపెట్టకుండా న్యాయపరిధులను ఒకరి నుంచి మరొకరు నేర్చుకోవడానికి వీలు కల్పించినందుకు ఆయన సిజెఇఐ ని అభినందించారు.

## అవగాహన లేని వ్యక్తి రాహుల్
### కేంద్ర మంత్రి గోయల్

**న్యూఢిల్లీ, పిబ్రవరి 14 (వుదయం):**
జాతీయ ఆర్థిక విధానాలపై రాహుల్ గాంధీ అవగాహనను ప్రశ్నిస్తూ, ఆయన వ్యాఖ్యలు తప్పుదారి పట్టించేవని ప్రతిపక్ష నాయకుడిపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ శనివారం విమర్శలు గుప్పించారు, ఒక సభలో ప్రసంగిస్తూ, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పంద ప్రస్తుత వాణిజ్య చట్రాన్ని సమర్థించారు. భారత్ పత్తి సామర్థ్యం, డిమాండ్ గణనీయమైన వృద్ధికి దారితీస్తుందని నొక్కి చెప్పారు.
రాహుల్ గాంధీ లాంటి మూర్ఖుడిని ప్రతిపక్ష నాయకుడిగా ఎలా నియమించారో నాకు ఇప్పటికీ అర్థం కాలేదని కేంద్ర మంత్రి తీవ్ర విమర్శలు చేశారు.
ఆర్థిక శాస్త్రంపై అవగాహన లేని, అబద్ధాలు, మోసం, ప్రకటనలు ట్వీట్ చేయడం తప్ప మరేమీ లేని వ్యక్తి సత్యానికి వేల మైళ్ల దూరంలో ఉంటాడని కాంగ్రెస్ పార్టీ గ్రహించలేకపోతోందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.
భారత్‌అమెరికా మధ్యంతర వాణిజ్య ఒప్పందంలోని సుంకాల నిబంధనలపై ప్రధాని మోడీ, ఆయన ప్రభుత్వం దేశాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయని రాహుల్ గాంధీ ఆరోపించిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఒప్పందం భారతదేశ పత్తి రైతులు, వస్త్ర ఎగుమతిదారులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని ఆయన ఆరోపించారు.
అమెరికాలో భారతీయ వస్త్రాలపై 18 శాతం సుంకం విధిస్తుండగా, బంగ్లాదేశ్ అమెరికన్ పత్తిని దిగుమతి చేసుకుంటే ఆ షరతుపై, దుస్తుల ఎగుమతులపై సున్నా శాతం సుంకం ప్రయోజనం కల్పిస్తున్నారని గాంధీ అన్నారు.
విధాన చట్రాన్ని ప్రశ్నిస్తూ, అమెరికన్ పత్తిని దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ రైతులకు హాని కలుగుతుందని, దిగుమతి చేసుకోకపోవడం వల్ల వస్త్ర పరిశ్రమకు హాని కలుగుతుందని ఆయన ఆరోపించారు. భారతదేశం నుండి పత్తి దిగుమతులను తగ్గించడం లేదా నిలిపివేయడం గురించి బంగ్లాదేశ్ సంకేతాలు ఇస్తున్నదని, ఇది భారతీయ ఉత్పత్తిదారుల పరిస్థితిని మరింత దిగజార్చవచ్చని ఆయన అన్నారు.
"18% సుంకం వర్సెస్ 0% నిపుణుడైన అబద్ధాలకోరు ప్రధానమంత్రి, అతని మంత్రివర్గం ఈ విషయంపై గందరగోళాన్ని ఎలా వ్యాప్తి చేస్తున్నారో నేను వివరిస్తాను. భారతదేశంయుఎస్ వాణిజ్య ఒప్పందం ద్వారా వారు భారతదేశ పత్తి రైతులను , వస్త్ర ఎగుమతిదారులను ఎలా మోసం చేస్తున్నారో తెలుసుకోండి. బంగ్లాదేశ్‌కు అమెరికాకు వస్త్ర ఎగుమతులపై 0% సుంకం ప్రయోజనం ఇవ్వనున్నారు, ఒకే ఒక షరతు ఏమిటంటే వారు అమెరికన్ పత్తిని దిగుమతి చేసుకోవాలి. భారతీయ వస్త్రాలపై 18% సుంకం ప్రకటించిన తర్వాత, బంగ్లాదేశ్‌కు ప్రత్యేక రాయితీ ఇవ్వడం గురించి నేను పార్లమెంటులో ప్రశ్న లేవనెత్తినప్పుడు, మోడీ ప్రభుత్వంలోని ఒక మంత్రి, మనం కూడా అదే ప్రయోజనం కోరుకుంటే, మనం అమెరికా నుండి పత్తిని దిగుమతి చేసుకోవాలి అన్నారు. ఈ వాస్తవాన్ని ఇప్పటివరకు దేశం నుండి ఎందుకు దాచారు? "ఈ ఒప్పందం లక్షలాది మందిని నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందుల వైపు నెట్టివేస్తుందని ఆయన అన్నారు.



> **ఆర్థిక శాస్త్రంపై అవగాహన లేని, అబద్ధాలు, మోసం, ప్రకటనలు, ట్వీట్ చేయడం తప్ప మరేమీ లేని వ్యక్తి సత్యానికి వేల మైళ్ల దూరంలో ఉంటాడని కాంగ్రెస్ పార్టీ గ్రహించలేకపోతోంది**

## రెహమాన్ ప్రమాణ స్వీకారానికి ప్రధానికి పిలుపు?

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (వుదయం):**
బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన తర్వాత ఆ పార్టీ నాయకుడు తారిక్ రెహమాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించాలని యోచిస్తున్నట్లు సమాచారం. మోడీ ఇటీవల రెహమాన్‌తో మాట్లాడినట్లు ధృవీకరించారు. ఈ చర్య భారత్ బంగ్లాదేశ్ సంబంధాలకు సానుకూల సంకేతంగా భావిస్తున్నారు.
బంగ్లాదేశ్ ఎన్నికల్లో పార్టీ అఖండ విజయం సాధించిన నేపథ్యంలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) అధినేత తారిఖ్ రెహమాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఆహ్వానించాలని ఆ పార్టీ యోచిస్తున్నట్లు సమాచారం.
గత పాలనలో సంవత్సరాల తరబడి ఉద్రిక్తతలు నెలకొని, దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాల నేపథ్యంలో ఈ పరిణామం సానుకూల సంకేతంగా భావిస్తున్నారు.
గౌరవ నరేంద్ర మోడీ, మీకు ధన్యవాదాలు. జాతీయ ఎన్నికల్లో బిఎన్‌పి నిర్ణయాత్మక విజయాన్ని సాధించడంలో తారిక్ రెహమాన్ పాత్రను, నాయకత్వాన్ని మీరు అంగీకరించినందుకు మేం ఎంతో అభినందిస్తున్నాం. బంగ్లాదేశ్ ప్రజలు మా నాయకత్వంపై, ప్రజాస్వామ్య ప్రక్రియపై ఉంచిన నమ్మకం, విశ్వాసాన్ని ఈ ఫలితం ప్రతిబింబిస్తుంది అని పార్టీ శనివారం ప్రధాని మోదీ అభినందన సందేశానికి ప్రతిస్పందిస్తూ పోస్ట్ చేసింది.
బంగ్లాదేశ్ తన పౌరులందరికీ ప్రజాస్వామ్య విలువలు, సమ్మిళితత్వం, ప్రగతిశీల అభివృద్ధిని నిలబెట్టడానికి కట్టుబడి ఉందని పార్టీ పేర్కొంది.
పరస్పర గౌరవం, ఒకరి ఆందోళనల పట్ల మరొకరి సున్నితత్వం, మన ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు పట్ల ఉమ్మడి నిబద్ధతతో బహుముఖ సంబంధాన్ని ముందుకు తీసుకెళ్లడానికి భారతదేశంతో నిర్మాణాత్మకంగా పాల్గొనడానికి మేము ఎదురుచూస్తున్నాం" అని కూడా పేర్కొంది.
తారిక్ రెహమాన్‌కు ఫోన్‌లో మాట్లాడిన విషయాన్ని ప్రధానమంత్రి మోడీ శుక్రవారం ఖరారు చేసిన విషయం తెలిసిందే.
ఒకవేళ బంగ్లాదేశ్ ప్రధాని మోడీని అధికారికంగా ఆహ్వానిస్తే, దానిని ప్రధాని అంగీకరిస్తే, ఆ కార్యక్రమంలో ఆయన ఉనికి భారత్ బంగ్లాదేశ్ సంబంధాలలో ఒక ముఖ్యమైన క్షణాన్ని సూచిస్తుంది.

**ప్రమాణ స్వీకారం ఎప్పుడు?**
ప్రమాణ స్వీకారోత్సవ తేదీకి సంబంధించి లేదా విదేశీ దేశాధినేతల హాజరును నిర్ధారించడం గురించి ఇంకా ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



## అధికార మార్పిడికి సిద్ధమవుతున్న యూనస్

**న్యూఢిల్లీ, పిబ్రవరి 14 (వుదయం):**
బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12న జరిగిన ఎన్నికల అనంతరం అందులో ఘన విజయం సాధించిన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి)కి అధికారాన్ని అప్పగించేందుకు మహమ్మద్ యూనస్ సిద్ధమవుతున్నారు. నిఘా వర్గాల ప్రకారం, నోబెల్ గ్రహీతకు లాంఛనప్రాయమైన అధ్యక్ష పదవిని కానీ, సలహాదారు పాత్రను కానీ ఇస్తారు. కార్యనిర్వాహకేతర సామర్థ్యంతో ఆయన అంతర్జాతీయ హోదాను వినియోగించుకోవచ్చని కొందరు ప్రతిపాదిస్తున్నారు. ఇదిలా ఉండగా, యూనస్ దశ అనంతర కాలంగా అభివర్ణిస్తున్న బంగ్లాదేశ్ లో పరిణామాలను న్యూఢిల్లీ సన్నిహితంగా పరిశీలిస్తోంది. బిఎన్‌పి నేతృత్వంలోని ప్రభుత్వంతో నిర్మాణాత్మక సంబంధాలను కలిగి ఉండేందుకు న్యూఢిల్లీ సిద్ధమవుతున్నట్టు నిఘా వర్గాలు చెప్తున్నాయి. యూనస్ పదవీకాలంలో భద్రతాపరమైన ఆందోళనలు పెరిగాయి. ఉద్దేశ్యపూర్వకంగా భారత వ్యతిరేక వైఖరిని తీసుకోవడం, బంగ్లాదేశ్‌లో ఇస్లామిస్టులు పెరగడం వంటి వాటిని ఇందుకు ఉదాహరణలుగా చూపుతున్నారు. జనవరి 2026లో, దాదాపు 118 సంయుక్త కార్యదర్శుల పదోన్నతి జాబితాలో నుంచి కావాలనే హిందూ అధికారులను తొలగించారు. ఇది బంగ్లాదేశ్ పరిపాలనలో మైనారిటీ ప్రాతినిధ్యంపై దీర్ఘకాలిక ప్రభావాలను చూపుతుందని భారత ఏజెన్సీలు భావిస్తున్నాయి. యూనస్ పదవీకాలంలో ఢాకా, ఇస్లామాబాద్ మధ్య సంబంధాలు మరింతగా మెరుగుపడ్డాయి, 2025లో నాలుగు ఉన్నత స్థాయి సైనిక సందర్శనలు, వీసా నిబంధనలను సడలించడం వంటివి ఇందులో ఉన్నాయి. ఈ ప్రాంతంలో ఆయుధ అక్రమ రవాణా, తీవ్రవాదులు తిరిగి కలవడం సాధ్యమవుతుందనే నివేదికల మధ్య భారత ఏజెన్సీలు ఈ పరిణామాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, యూనస్ సజావుగా, త్వరలో నిష్క్రమించాలని ప్రజలు కోరుకుంటున్నారు. అతని పదవీకాలం హసీనా అనంతర రాజకీయ పరివర్తనను పర్యవేక్షించడానికి ఉద్దేశించినప్పటికీ, అతని చర్యలు చాలా వరకు ప్రజాస్వామ్యమైనవి కావు అని అనేక ప్రజాస్వామ్య పార్టీలు వాదిస్తున్నాయి. జమాత్ అధిపతి సహా అనేక మంది బంగ్లాదేశ్ నాయకులు అతని పాత్ర ఖచ్చితంగా పరివర్తనకు సంబంధించినదని పేర్కొన్నట్లు సమాచారం. యూనస్ నిష్క్రమణ భారత బంగ్లాదేశ్ సంబంధాలను ప్రాథమికంగా మార్చదని అధికారులు నొక్కిచెప్తున్నారు. బిఎన్‌పి నేతృత్వంలోని ప్రభుత్వం, తాత్కాలిక ప్రభుత్వ కాలంలో తీసుకున్న కొన్ని వ్యూహాత్మక నిర్ణయాలను పునఃపరిశీలించి, మైనారిటీ సమస్యలను పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటుందని న్యూఢిల్లీ ఆశాభావం వ్యక్తం చేస్తోంది.



## మరొక హైవేకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14 (వుదయం) :**
మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు మరొక కానుక ఇచ్చింది. దీనితో తెలంగాణలో మరో కొత్త హైవే అందుబాటులోకి రానుంది. మహబూబ్‌నగర్ నుంచి కర్ణాటక సరిహద్దు గుడబెల్లూరు వరకు చేపట్టనున్న నాలుగు లైన్ల జాతీయ రహదారి ( ఎన్ హెచ్167 ) ప్రాజెక్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిధుల విడుదలకు పచ్చ జెండా ఊపింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన శనివారం కేంద్ర కేబినెట్ భేటీ ముగిసింది. ఈ భేటీలో మహబూబ్‌నగర్ గుడబెల్లూరు నాలుగు లైన్ల హైవే నిర్మాణానికి రూ.3,175 కోట్ల నిదులు విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మొత్తంగా రూ. 1.60 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు కేబినెట్ భేటీలో ఆమోదం తెలిపారు.ఇక మహబూబ్‌నగర్ గుడబెల్లూరు ప్రాజెక్టు హైదరాబాద్ గోవా ఎకనామిక్ కారిడార్‌లో భాగంగా ఉంది. దీనివల్ల హైదరాబాద్ నుంచి రాయచూర్, మంత్రాలయం, గోవా వెళ్లే ప్రయాణికులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. రూ.3,175 కోట్ల వ్యయంతో 80.01 కిలోమీటర్లు హ్యామ్ విధానంలో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఈ ప్రాజెక్టు చేపట్టనుంది. ఈ రహదారి మహబూబ్‌నగర్ నుంచి మొదలై.. దేవరకద్ర, మరికల్, మక్తల్, మాగనూరు మీదుగా గూడెబల్లూరు ( రాయచూర్ సరిహద్దు) వరకు సాగుతుంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఉండటానికి మహబూబ్‌నగర్, దేవరకద్ర, మరికల్, మక్తల్, మాగనూరు పట్టణాల వద్ద ప్రత్యేకంగా బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 2 లైన్ల రోడ్డును 4 లైన్లుగా మార్చడం వల్ల ప్రయాణ సమయం దాదాపు 1.5 గంటలు తగ్గుతుంది.




## డీడీఏ గ్రీన్ ఎక్స్‌పో ప్రారంభం

**హైదరాబాద్, ఫిబ్రవరి14 (వుదయం) :**
స్థిరమైన పట్టణ అభివృద్ధి తదుపరి దశను రూపుదిద్దుతూ, గ్రీన్ ఢిల్లీ పట్ల తన కట్టుబాటును వ్యక్తపరుస్తూ ఢిల్లీ గౌరవ లెఫ్టినెంట్ గవర్నర్ వీ.కే. సక్సేనా శనివారం జాతీయ రాజధానిలోని బాన్సేరా వద్ద తొలి డీడీఏ గ్రీన్ ఎక్స్‌పోను ప్రారంభించారు. 'బియాండ్ గ్రోత్: రీఇమాజినింగ్ అర్బన్ ఫ్యూచర్స్' అనే థీమ్‌తో రెండు రోజుల పాటు జరుగనున్న ఈ ఎక్స్‌పోలో సీనియర్ ప్రభుత్వ నాయకులు, పట్టణ ప్రణాళిక నిపుణులు, వాతావరణ శాస్త్రవేత్తలు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొంటున్నారు. అదనంగా, దేశంలోని ప్రముఖ జాతీయ సంస్థలతో పలు అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఇవి ఢిల్లీలోని ప్రజా ప్రదేశాల భవిష్యత్తులో ఒక మార్పు దిశగా కీలక ఘట్టంగా కానున్నాయి. జాతీయ రాజధానిలో పచ్చదనాన్ని ప్రోత్సహించాలనే సంకల్పంతో లెఫ్టినెంట్ గవర్నర్ డీడీఏ గ్రీన్స్ లోగో డీడీఏ గ్రీన్స్ ఇయర్ బుక్ 2026ను కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఈ ఎక్స్‌పో ఢిల్లీకి మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, ఆశాజనకంగా ఉండే భవిష్యత్తు పట్ల పునరుద్ఘాటిస్తుంది” అన్నారు. ఈ ఎక్స్‌పో కేవలం సమావేశాలు, ప్రదర్శనలకే పరిమితం కాదని, ప్రజల సంబంధించినదిఅని ఆయన అన్నారు . “తమ ఇళ్ల బయట చిన్న పచ్చటి ప్రదేశాలను పెంచే, తమ పిల్లలకు స్థానిక పక్షుల గురించి బోధించే, మొక్కలు నాటి వాటిని సంరక్షించే వేలాది ఢిల్లీ వాసులే పర్యావరణ నిజమైన హీరోలు” అని అన్నారు.
మూడేళ్ల క్రితం వరకు పాడైపోయిన, కాలుష్యంతో నిండిన ప్రదేశం 'గ్రీన్ ఎక్స్‌పో'కి వేదికవుతుందని ఎవరూ ఊహించలేరని ఆయన పేర్కొన్నారు. “ఇది పాడైపోయిన భూమిని పచ్చగా మార్చి తిరిగి సాధించిన అద్భుత ఉదాహరణ. బాన్సేరా సహనశక్తి కృషికి నిదర్శనం” అని అన్నారు. ఈ ఎక్స్‌పో ఢిల్లీలోని పర్యావరణ సవాళ్లపై చర్చించి, ప్రాయోగిక పరిష్కారాలను అందిస్తుందని తెలిపారు. డీడీఏ ఉపాధ్యక్షుడు ఎన్. సరవణ కుమార్ మాట్లాడుతూ, ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ పాత్రను సాధారణంగా మాస్టర్ ప్లానర్, అభివృద్ధిదారు నియంత్రణ సంస్థగా మాత్రమే చూస్తారని అన్నారు. అయితే, ఈ బాధ్యతలతో పాటు డీడీఏకు ఢిల్లీ పర్యావరణ పరిరక్షకుడిగా కూడా ఒక ముఖ్యమైన బాధ్యత ఉందని తెలిపారు.
ఈ రెండు రోజుల ఎక్స్‌పోలో విధాననిర్మాతలు, ప్రణాళికకర్తలు, వాతావరణ నిపుణులు, పరిశ్రమ నాయకులు స్థిరమైన పట్టణ అభివృద్ధిపై చర్చించనున్నారు. ముఖ్యాంశంగా, డీడీఏ పార్కుల పనితీరును పునర్నిర్వచించే వ్యూహాత్మక భాగస్వామ్యాలపై సంతకాలు జరిగాయి. ఈ భాగస్వామ్యాల ద్వారా డీడీఏ గ్రీన్స్ నేర్చుకోవడం, ఆవిష్కరణ, పర్యావరణం సంస్కృతికి కేంద్రాలుగా అభివృద్ధి చెందనున్నాయి. వినోదాన్ని మించి ఇవి చురుకైన పౌర వేదికలుగా మారనున్నాయి.
నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాతో కుదిరిన భాగస్వామ్యం ద్వారా డీడీఏ పార్కులను సాంస్కృతిక తరగతి గదులుగా మార్చనున్నారు. ఈ సహకారంతో పార్కుల్లో కమ్యూనిటీ థియేటర్ వర్క్‌షాప్‌లు పిల్లల కోసం నాటక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఢిల్లీ విశ్వవిద్యాలయంతో కుదిరిన అవగాహన ఒప్పందం ద్వారా పట్టణ పర్యావరణ పరిశోధనలు, విద్యార్థుల ఫీల్డ్‌వర్క్ అకాడమిక్ కార్యక్రమాలు పార్క్ ప్రదేశాల్లో నిర్వహించబడతాయి.
ఢిల్లీ టెక్నలాజికల్ యూనివర్సిటీ తో భాగస్వామ్యం ద్వారా సాంకేతిక ఆధారిత స్థిరత్వ పరిష్కారాలు యువత ఆవిష్కరణలు పార్కుల ప్రణాళిక, నిర్వహణలో ప్రవేశపెట్టబడతాయి.నేషనల్ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డుతో కుదిరిన ఒప్పందం ద్వారా జాతీయ రాష్ట్ర ప్రాముఖ్యత కలిగిన ఔషధ ఉద్యానవనాలు నర్సరీలు ఎంపిక చేసిన పార్కుల్లో అభివృద్ధి చేయబడతాయి. దీని ద్వారా జీవ వైవిధ్య పరిరక్షణ బలోపేతం అవుతుంది. పౌరులు భారత ఔషధ వృక్ష సంపదతో మళ్లీ అనుసంధానమవుతారు. డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఇండియాతో భాగస్వామ్యం ద్వారా ఆసితా వద్ద 'సిటిజెన్స్ నేచర్ హబ్‌లు' స్థాపించబడతాయి. ఇవి పర్యావరణ అవగాహన, పౌర భాగస్వామ్యం మరియు సమాజ పరిరక్షణను ప్రోత్సహిస్తాయి.
మధురావృందావన్ డెవలప్‌మెంట్ అథారిటీ తో జ్ఞాన భాగస్వామ్యంగా డీడీఏ అవగాహన ఒప్పందం కుదుర్చుకోనుంది. స్థిరమైన పట్టణ ప్రణాళిక, వారసత్వ సంరక్షణ ప్రకృతి ఆధారిత అభివృద్ధి పద్ధతులపై ఈ భాగస్వామ్యం దృష్టిసారిస్తుంది. ఈ ఒప్పందాలు డీడీఏ పచ్చ ప్రదేశాల పరిధిని ప్రాభావాన్ని విస్తరించాలనే కట్టుబాటుకు సంకేతం. డీడీఏ పార్కులు ప్రకృతి పర్యటనలు, పరిశోధన కార్యక్రమాలు, యువత భాగస్వామ్యం, సాంస్కృతిక కార్యక్రమాలు పర్యావరణ విద్యకు కేంద్రాలుగా మారనున్నాయి. ఇవి పర్యావరణం, ఆవిష్కరణ మరియు సమాజ జీవనాన్ని ఢిల్లీ పట్టణ భవిష్యత్తుతో ఏకీకృతం చేస్తాయి. ఈ ఎక్స్‌పోలో అత్యంత కీలకమైన పట్టణ సవాళ్లపై హైఇంపాక్ట్ ప్యానెల్ చర్చలు నిపుణుల సెషన్లు నిర్వహించబడతాయి. వీటిలో అతివేడి, వరద నిరోధకత, ప్రకృతి ఆధారిత మౌలిక సదుపాయాలు, వలయాకార ఆహార వ్యవస్థలు మరియు గ్రీన్ నగరాల కోసం వినూత్న ఆర్థిక నమూనాలు వంటి అంశాలు చర్చించబడతాయి.
“క్లైమేట్‌రెస్పాన్సివ్ సిటీస్ డిజైనింగ్” అనే ప్యానెల్‌లో సీనియర్ విధాననిర్మాతలు మరియు అభివృద్ధి నాయకులు పాల్గొని, శక్తి సామర్థ్య పట్టణ రూపకల్పన, వాతావరణ అనుకూల ప్రజా ప్రదేశాలు మరియు ప్రతిఘటన సామర్థ్య మౌలిక సదుపాయాలపై చర్చించనున్నారు. ఈ ఎక్స్ పో పట్టణ ఆహార వలయాకారత, అభివృద్ధి పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత, అలాగే సీఎస్ ఆర్ మరియు పబ్లిక్‌ప్రైవేట్ భాగస్వామ్యాలు వంటి గ్రీన్ మౌలిక సదుపాయాల కోసం విస్తరించగల ఆర్థిక నమూనాలపై దృష్టి సారిస్తుందని అన్నారు .

**డీడీఏ గ్రీన్స్ లోగో డీడీఏ గ్రీన్స్ ఇయర్ బుక్ 2026 ఆవిష్కరించిన లెఫ్టినెంట్ గవర్నర్**




## యుఎస్‌లో విద్యార్థి అదృశ్యం



**పిబ్రవరి 14 (వుదయం) :**
అమెరికాలో భారతీయ విద్యార్థులకు గడ్డుకాలం వచ్చినట్టు కనిపిస్తోంది. తాజాగా, కర్నాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య అనే బర్క్లే యూనివర్సిటీ, కాలిఫోర్నియా విద్యార్థి ఫిబ్రవరి 10 నుంచి అదృశ్యమయ్యాడు. ఇరవై రెండేళ్ల ఈ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని యూనివర్సిటీలో ఆఖరు సారి చూసినట్టు సహ విద్యార్థులు చెబుతున్నారు.
ఐఐటి మద్రాసులో ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన తర్వాత ఉన్నత విద్య కోసం సాకేత్ అమెరికాకు వెళ్లారు. అతడు బర్క్లే యూనివర్సిటీలో మాస్టర్స్ చేస్తూ, తనకు ఆధునిక సాంకేతికత, మెటీరియల్స్ రీసెర్చ్ అంటే ఆసక్తి ఎక్కువ అని రాసుకున్నాడు. అతని కోసం స్థానిక పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది





“ న్యాయమూర్తులు తాము అసంపూర్ణులమై ఉండి కూడా,కాదని నటించినప్పుడు న్యాయ నాయకత్వం దెబ్బతింటుందే తప్ప, వారు అసంపూర్ణులు అయినందువల్ల కాదు. న్యాయ సారథ్యం అన్న భావనలో సమూలమైన మార్పు రావాలి. న్యాయ సారథ్యం అన్న భావనలో సమూలమైన మార్పు రావాలని, కామన్ వెల్త్ సభ్య దేశాలలో న్యాయ విద్యను, బార్ ను, బెంచ్‌ను ఏకీకృతం చేయడానికి 'కామన్వెల్త్ అపెక్స్ బాడీ'ని ఏర్పాటు చేయాలి. న్యాయమూర్తులు సాధారణంగా న్యాయ సంస్థల మాదిరిగానే వృద్ధి, దిద్దుబాటు, మెరుగుదలకు అవసరమైన సామర్థ్యం కలిగి ఉంటారు. పూర్వనిర్ణయాలపై పట్టు ఉండడమే కాకుండా, ప్రస్తుత కాలంలో న్యాయాన్ని సమర్థంగా అందించే విధంగా చట్టాన్ని అర్థం చేసుకునే చురుకుదనం కూడా అవసరం. ”

**- భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్**

## వేమన పద్యం

**అనగ ననగ రాగ మతిశయిల్లుచునుండు**
**దినగదినగ వేము తియ్యనుండు**
**సాధనమునపనులు సమకూరు ధరలోన**
**విశ్వదాభిరామ! వినురవేమ**



## సంపాదకీయం

# బంగ్లా ప్రజల పరిణత, విజ్ఞత

అనుకున్నట్టుగానే బంగ్లాదేశ్ లో అధికారం బంగ్లా నేషనల్ పార్టీ (బి ఎన్ పి ) కైవసమయ్యింది.పోలింగ్ జరిగిన 300 పార్లమెంట్ స్థానాల్లో 200 పైగా స్థానాలను ఆ పార్టీ గెలుచుకుంటుందన్న అంచనాలూ రుజువయ్యాయి.ఈ పార్టీ అధినేత, కాబోయే ప్రధాని తారిక్ రెహమాన్ ను భారత ప్రధాని నరేంద్ర మోడీ వెంటనే అభినందించడం మంచి పరిణామం. నిలువెల్లా మతధోరణి నిండిన జమాత్-ఎ-ఇస్లాం ఈ ఎన్నికల్లో దెబ్బ తినడం హర్షించవలసిన అంశం. బి ఎన్ పి 212 స్థానాల్లో గెలుపొందగా జమాత్ 77 సీట్లు మాత్రమే కైవసం చేసుకోగలిగింది. బంగ్లాదేశ్ ప్రజలు మతతత్వ శక్తులను తిరస్కరించారని స్పష్టపడుతున్నది.2001 ఎన్నికల తర్వాత బి ఎన్ పి ప్రభుత్వంలో చేరిన చరిత్ర జమాతే పార్టీకి ఉన్నప్పటికీ ఈ సారి అది ప్రతిపక్ష పాత్రకే పరిమితమవుతున్నది. బి ఎన్ పికి తిరుగులేని ఎదురులేని ఆధిక్యత ఇచ్చిన బంగ్లా ప్రజలు గత జూలై నాటి జాతీయ పాలనా నియమావళికి కూడా అసాధారణ మద్దత్తు తెలిపారు. ఆ విధంగా తాము ప్రజాస్వామ్యా న్నే కోరుకుంటన్నామని ప్రపంచానికి తెలియజేశారు.ఇది పాక్ కి కూడా ఒక బలమైన హెచ్చరిక.ఈ ఎన్నికలు ప్రజలను రెండు అంశాలపై ఓటువేయాలని అడిగాయి. అందులో మీ ఓటు ఏ పార్టీకి అనేది ఒకటి కాగా జూలై నాటి నేషనల్ చార్టర్ ను కోరుకుంటున్నారా లేదా అన్నది మరొకటి. మెజారిటీ ప్రజలు, బి ఎన్ పి కి నేషనల్ చార్టర్ కు స్పష్టమైన మొగ్గును ప్రకటించారు.స్వతంత్ర న్యాయ వ్యవస్థ, ప్రధాని రెండు పదవీకాలాలకే పరిమితం కావాలి, రెండు సభల శాసన నిర్మాణ వ్యవస్థ,మహిళలకు, యువతకు బలమైన ప్రాతినిధ్యం కల్పించడం ఈ చార్టర్ ఉద్దేశాలు. ఇవి పూర్తి ప్రజాస్వామికమైనవి.తారీక్ రెహ్మాన్ తన ఘన విజయానికి స్పందిస్తూ వెలిబుచ్చిన అభిప్రాయాలు కూడా ఇందుకు అనుగుణంగా ఉన్నాయి.తన ఘన విజయాన్ని ప్రజాస్వామ్య పరిరక్షణకు త్యాగాలు చేసినవారికి అంకితం చేస్తున్నాని ప్రకటించిన రెహ్మాన్ మన దారులు, అభిప్రాయాలు భిన్నమైనవి కావొచ్చు,దేశ ప్రయోజనాల కోసం మనం కలిసి పని చేయాలన్నారు. కలుపుకొని కలిసి పనిచేయాలన్న ఆయన ఆశయం బంగ్లాదేశ్ లో ని అన్ని వర్గాలకు సమానంగా శాంతిని, సుస్థిరతను సమకూరుస్తుందని ఎదురు చూద్దాం. భారత బంగ్లా బంధం పరిపూర్ణ ప్రజాస్వామ్య, ఇరుగు పొరుగు అనుబంధంగా వెల్లి విరియాలని కోరుకుందాము. బంగ్లాదేశ్ తాత్కాలిక పాలకుడు మొహమ్మద్ యూనస్ కూడా ఫలితాలను స్వాగతించడం మంచి సందేశాన్నిచ్చింది. ఆయన పాలనలో హిందూ మైనారిటీలపై రెచ్చిపోయిన శక్తులకు ఈ ఎన్నికలు గట్టి హెచ్చరికలు.

## రచనలు పంపండి

వుదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయం పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాటలను పంపించవలసిందిగా కోరుతున్నాం. వాటిని ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.

voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# ఇరాన్‌కు పాక్ కపట మద్దతు

ఆకాశాన్ని అంటుతున్న ద్రవ్యోల్బణం, కరెన్సీ విలువ భారీ పతనం కారణంగా గత డిసెంబర్ చివర్లో ఇరాన్ బలమైన నిరసనలను చవి చూసింది. ఈ నిరసనలు ఆర్థిక సమస్యల నుండి ఘోరమైన ప్రభుత్వ వ్యతిరేక అల్లర్లుగా , రాజకీయ సంక్షోభంగా పరిణమించాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నిరసనకారులకు బహిరంగంగా మద్దతు ఇస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నుండి పదునైన హెచ్చరికలు వెలువడ్డాయి. నిరసనకారులపై తీవ్రమైన హింసకు పాల్పడటానికి వ్యతిరేకంగా టెహ్రాన్ ప్రభుత్వానికి ట్రంప్ హెచ్చరికలు చేశారు. అప్పటి నుంచే టెహ్రాన్‌కు వ్యతిరేకంగా సైనిక ప్రత్యామ్నాయాలను యోచించడం ప్రారంభించారు. ఇరాన్ పొరుగుదేశాలైన టర్కి, కతార్, దాని ప్రాంతీయ పోటీదారు సౌదీ అరేబియా సంయమనం పాటించమని, చర్చలు మేలని ఈ సందర్భంలో అమెరికాకు విజ్ఞప్తి చేశాయి. కానీ, ఇస్లామాబాద్ ప్రతిస్పందన మాత్రం దశాబ్దాలుగా దాని ప్రాంతీయ వైఖరిని నిర్వచించే అస్పష్టతకు చిహ్నంగా ఉంది. విదేశాంగ విధానం సిద్ధాంతంపై కాక అవకాశవాదం, మారుతున్న ప్రయోజనాలు మలచే దౌత్యం, పొత్తులలో లావాదేవీలు, స్వంత అధికార నిర్మాణాలను ఆసరాగా చేసుకోవడానికి ప్రాంతీయ అస్థిరతపై తీవ్రంగా ఆధారపడటమనే లక్షణాలను మరొకసారి పాకిస్తాన్ ప్రదర్శించింది. తమ అంతర్గత వ్యవహారాలలో ఎటువంటి విదేవీ జోక్యాన్నైనా వ్యతిరేక స్తున్న ఇరాన్ ప్రభుత్వానికి మద్దతునిస్తూ, ముందుకు వెళ్లేందుకు అణు ఒప్పందం పునరుద్ధరణ సహా దౌత్యం, చర్చకు పాకిస్తాన్ పిలుపిచ్చింది. జనవరి 28న, పాక్ విదేశాంగ మంత్రి మొహమ్మద్ ఇషాక్ దార్ తన ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చితో చర్చలు, దౌత్యం మాత్రమే ముందుకు సాగడానికి ఆచరణీయమైన మార్గం అని నొక్కిచెప్పారు. అయితే ఈ దౌత్యపరమైన ముసుగు వెనుక గల చాలా సంక్లిష్టమైన,విరుద్ధమైన వ్యూహం పట్ల టెహ్రాన్ అప్రమత్తంగా ఉండవలసిన ఉంది. ఇరాన్‌కు వ్యతిరేకంగా తన భూభాగాన్ని ఉపయోగించుకోవడానికి అనుమతి లేదని పాక్ చెప్పడం చాలా మందికి భరోసాగా అనిపించవచ్చు. కానీ చరిత్ర వేరే కథ చెబుతుంది. 2001 నుండి, ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా యుద్ధానికి తోడ్పడటంలో పాకిస్తాన్ ముందు వరుసలో నిలిచింది, ఒసామా బిన్ లాడెన్, తని నెట్‌వర్క్ తమ భూభాగంలో ఆశ్రయం పొందుతున్నప్పటికీ, అమెరికా దళాలకు వైమానిక, స్థావరాల సహా లాజిస్టికల్ మద్దతును అందించింది. 2021లో అమెరికన్ దళాలు ఉపసంహరించుకున్న తర్వాత, ఆఫ్ఘన్ తాలిబాన్‌ను అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత కూడా ఆఫ్ఘనిస్తాన్‌లోని లక్ష్యాలపై దాడి చేయడానికి వాషింగ్టన్ తన లాజిస్టిక్స్‌ను ఉపయోగించుకోవడానికి ఇస్లామాబాద్ అనుమతిస్తూనే ఉంది. అందువల్ల, పాకిస్తాన్ నిబద్ధతలు ఎప్పుడూ భారీ వ్యూహాత్మక ప్రోత్సాహకాలపై ఆధారపడి ఉన్నాయని అందరూ గుర్తు పెట్టుకోవాలి. విశ్లేషకులు దీనిని ఒక "డబుల్ గేమ్" అని పిలుస్తారు, ఇక్కడ పాకిస్తాన్ ముస్లిం సమాజానికి విధేయుడిగా తనను తాను ప్రదర్శించుకుంటూనే, ఇస్లామాబాద్ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్నప్పుడు వాషింగ్టన్ వ్యూహాత్మక ఆవశ్యకతలకు నిశ్శబ్దంగా అంగీకరిస్తుంటుంది. ఇప్పుడు ఈ వైఖరినే ఇరాన్‌కు ప్రదర్శిస్తోంది. వర్తమాన అసందిగ్ధతకు రూపంగా దేశ డీఫాక్టో పాలకుడు, పాకిసోథన్ ఫీల్డ్ మార్షల్ అసీం మునీర్. ఈ దేశంలో సైన్యాధికారులు రాజకీయ నాయకులను వెనక్కి తోసే దేశం ఇది. ముఖ్యంగా, అధ్యక్షుడు ట్రంప్‌తో మునీర్‌కు గల వ్యక్తిగత సంబంధం కారణంగా ఆయన మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నారు. ట్రంప్ కూడా అతడిని తనకెంతో ఇష్టమైన ఫీల్డ్ మార్షల్ అంటూ పలుసార్లు బహిరంగంగా అభివర్ణించారు కూడా. అంతేకాదు,



మునీర్‌కు దేశాధిపతులకు ఇచ్చిన తరహాలో లంచ్ కూడా ఇవ్వడం ద్వారా ఇస్లామాబాద్ సైన్య వ్యవస్థకు వాషింగ్టన్ ఆపాదించే వ్యూహాత్మక ప్రాముఖ్యతకు ఇది అద్దం పడుతోంది. ఈ వ్యక్తిగత అనుబంధానికి దౌత్యపరమైన ప్రాముఖ్యత ఉంటుంది. సంఘర్షణ, పోటీతత్వ శక్తుల ప్రయోజనాలతో నిండి ఉన్న ప్రాంతంలో స్థిరత్వం, సహకారానికి ఒక మార్గంగా ఇస్లామాబాద్‌ను గమనిస్తోందని లేదా దాని సైనిక న్యాయకత్వాన్ని వాషింగ్టన్ చూస్తుందనే సంకేతాలను ఈ బంధం ఇస్తుంది. కానీ, టెహ్రాన్‌కు ఇది అంత సౌకర్యవంతమై అంశం కాదు. ఇది ఒక హెచ్చరిక. వాషింగ్టన్‌లో ప్రశంసలు అందుకునే అదే సైన్యాధ్యక్షుడు, ఇరాన్ సున్నితత్వాలతో సంబంధం లేకుండా, తమ విధానాలను అమెరికా ప్రాధాన్యతలకు అనుగుణంగా సూక్ష్మంగా ముడిపెట్టే అవకాశం ఉంది.

పాకిస్తాన్‌లో ఇటువంటి పరిస్థితులు, అధికార గతిశీలత కారణంగా, పొరుగువారు దాన్ని నమ్మదగ్గ పొరుగుదేశంగా భావించి, ఇస్లామాబాద్‌పై ఆధారపడటం పట్ల కాస్త అప్రమత్తంగాఉంటారు. అందువల్ల, ప్రస్తుత పరిస్థితులలో పాకిస్తాన్ మద్దతుపై ఆధారపడటం పట్ల టెహ్రాన్‌కు సందేహాలు ఉండటం సహజమే. బలూచిస్తాన్‌లో జాతిపరమైన-జాతీయవాద తిరుగుబాటు, ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలో ఇస్లామిస్ట్ తీవ్రవాదంతో కూడిన పాకిస్తాన్ అంతర్గత సంక్షోభం పాకిస్తాన్ సరిహద్దు వెంట ఎటువంటి కొత్త పరిణామాలను భరించలేదని సూచిస్తున్నప్పటికీ, దాని వ్యూహాత్మక చరిత్ర టెహ్రాన్‌తో సహా దాని పొరుగువారిని ముప్పుకు బహిర్గతం చేసింది. ఆఫ్ఘనిస్తాన్‌లో, ఇరాక్‌లో అమెరికా ఆపరేషన్లకు గతంలో పాకిస్తాన్ ఇచ్చిన సహకారం, తమ ప్రయోజనాలను నెరవేరిస్తే ఎప్పుడైనా వాషింగ్టన్‌తో సంబంధాలకే సైనిక నేతృత్వం ప్రాధాన్యతనిస్తుందనే విషయం రుజువైంది. ప్రస్తుత సంక్షోభంలో కూడా, ఇరాన్‌లో హింసను ఇస్లామాబాద్ బహిరంగంగా ఖండించినప్పటికీ, అమెరికా అధ్యక్షుడు టెహ్రాన్‌కు వ్యతిరేకంగా సైనిక ప్రత్యామ్నాయలను పరిగణిస్తున్న అమెరికాతో సైనిక సంబంధాలను పెంచుకోవడం చూసేందుకు కూడా సౌకర్యవంతంగా కనిపించదు. కనుక, పాకిస్తాన్ హామీలను ఇరాన్ నాయకత్వం జాగ్రత్తతో పరిగణించాలి. వ్యూహాత్మక లెక్కల రహితంగా ఇస్లామాబాద్ దౌత్యం సాధారణంగా ఉండదు. ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు గురించి ప్రకటనలలో కొంత నిజాయితీ ఉండవచ్చు, కానీ ఒత్తిడి పెరిగినప్పుడు పాకిస్తాన్ విధానాలు తమ జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకం కూడా అవుతాయి. మధ్య ప్రాచ్యాన్ని, దక్షిణాసియాను ఇప్పుడు చేతనం చేసే విస్తృత భౌగోళిక రాజకీయ పోటీ, అమెరికాతో ఉన్న పొత్తు కారణంగా వారి కళ్లతో చూసి విధానాలు రూపొందించుకోవడం పాక్‌కు సర్వసాధారణం.

పాకిస్తాన్ విదేశాంగ విధాన వైఖరులను అర్థం చేసుకోవడానికి, దాని రాజకీయ ఆర్థిక వ్యవస్థను, ముఖ్యంగా సైనిక వ్యవస్థ పాత్రను పరిశీలించాలి. పాక్ సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా పొరుగు యుద్ధ ఆర్థిక వ్యవస్థ అంటూ నిపుణులు పిలిచిన వ్యవస్థ ద్వారానే మనుగడ సాగించింది. అంటే, బహిర్గత ఘర్షణలు, ప్రాంతీయ అస్థిరతను రక్షణ సవాళ్లగా కాక తన ఆర్థిక, రాజకీయ పలుకుబడిని బలోపేతం చేసేందుకు ముఖ్యమైనదిగా భావిస్తుంది. ఈ యుద్ధ ఆర్థిక వ్యవస్థ బహుళ స్థాయిల్లో పని చేస్తుంది. మొదట, పాకిస్తాన్ సైన్యం విదేశీ సహాయం, భద్రతా సహకారం, యుద్ధ సమయ వైఖరుల ద్వారా గణనీయమైన ఆర్థిక ప్రయోజనాలను పొందింది. దీనితో రక్షణ బడ్జెట్ల పెంపు పట్ల వ్యతిరేకత కనిపించదు. ఉదాహరణకు, 9/11 తర్వాత ఇస్లామాబాద్ బిలియన్ల డాలర్లను పొందింది. ట్రంప్ 2018 వాటిని 33 బిలియన్ డాలర్లని పేర్కొన్నారు. ఈ డాలర్లన్నీ కూడా ఆఫ్ఘనిస్తాన్‌లో అమెరికా అపరేషన్లకు తోడ్పడేందుకు ఇచ్చిన సంకీర్ణ మద్దతు నిధులు. విస్తృతంగా జాతీయ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందిపడ్డా, సైన్యం సమాంతర ఆర్థిక వ్యవస్థను కొనసాగించేందుకు ఈ నిధులు తోడ్పడ్డాయి.

రెండవది, సరిహద్దు ఉద్రిక్తతలు- అది కశ్మీర్ పై భారత్ కావచ్చు లేదా ఆఫ్ఘనిస్తాన్ పై కావచ్చు, పాకిస్తాన్ కేంద్రంగా పని చేస్తున్న ఉగ్రవాద గ్రూపులకు కాబూల్ మద్దతు ఇవ్వడం వంటి కారణాలు పాక్ సైన్యం అధికారాన్ని కేంద్రకృతం చేసి, పౌర పాలనను ప్రభావితం చేయడానికే కాదు, విదేశాంగ విధానం నుంచి ఆర్థిక నిర్ణయాల వరకు ప్రతిదానిలోనూ దాని విస్తృత పాత్రను సమర్ధించుకునేందుకు అనుమతిస్తుంది. సైనిక ఆధిపత్యాన్ని పలచ చేసే లేదా యుద్ధంపై ఆధారపడిన వ్యవస్థాగత నిర్మితికి ఆధారమైన ఆర్థిక పునాదులకు ముప్పు కలిగించే ఎటువంటి రాజకీయ సంస్కరణలనైనా తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఇందుకు అదనంగా, పాకిస్తాన్‌కు అంతర్గత భద్రతా ముప్పు పేరుతో తీవ్రవాద గ్రూపుల నుంచి జాతిపరమైన తిరుగబాట్ల వరకూ అన్నింటినీ ఉపయోగించుకొని, విస్తృత నిఘా, సైనిక బడ్జెట్లను హేతుబద్ధం చేస్తూ వచ్చారు. విదేశీ శక్తులను నిందించినప్పటికీ, పౌర పాలనపై ఛాయలు కమ్మే సైనిక వ్యవస్థలోకి వనరుల సరఫరా అయ్యి, విదేశాంగ విధానాన్ని నిర్దేశిస్తుంది. బాహ్య శత్రువుల అనే భావనను, నిరంతర ప్రాంతీయ అభద్రత ద్వారా స్థిరపడిన ఈ యుద్ధ ఆర్థిక వ్యవస్థ పాకిస్తాన్‌ను సమగ్ర ప్రాంతీయ సహకారానికి క్లిష్టమైన భాగస్వామిని చేస్తుంది. స్థిరత్వం సైన్యపు సంస్థాగత ప్రత్యేకాధికారాలను దెబ్బ తీస్తుంటే, దానిని కొనసాగించడానికి ఇస్లామాబాద్‌కు పెద్దగా ప్రోత్సాహకం లేదు. పాకిస్తాన్ సైనిక వ్యవస్థ దాని ప్రయోజనాలకు అనుగుణంగా వ్యవహరిస్తుంది కనుక, ఇరాన్‌కు పాకిస్తాన్ ఇచ్చిన హామీలునీటి మీద రాతలే. ఇటీవలి నెలల్లో అమెరికా-పాకిస్తాన్ సంబంధాలను మరింత సన్నిహితం కావడం, వ్యూహాత్మక ప్రయోజనాలు వాషింగ్టన్‌తో కలిసి ఉన్నందున, ట్రంప్ ఈ ప్రాంతంలో మరో యుద్ధాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకుంటే ఇస్లామాబాద్ దౌత్యపరంగా టెహ్రాన్‌కు ఎటువంటి తోడ్పాటునూ ఇవ్వదు. కనుక, పొరుగు దేశంపై ఆధారపడకపోవడమే టెహ్రాన్‌కు మేలు. ఎందుకంటే, దాని డబుల్ గేమ్ అన్నది బహిర్గత శత్రువు సృష్టించే అస్థిరతకన్నా తక్కువగా ఏం ఉండదు.



# అస్సాంలో మోడీ అత్యవసర ల్యాండింగ్ సంకేతాలు

భారత్- చైనా సరిహద్దులకు సమీపంలో అత్యంత వ్యూహాత్మకంగా నిర్మించిన అత్యవసర ల్యాండింగ్ సౌకర్యాన్ని ప్రధాని మోడీ శనివారం ప్రారంభించారు. అస్సాంలోని దిబ్రూగర్‌లోని ఈశాన్య తొలి అత్యవసర ల్యాండింగ్ సౌకర్యం పై సి- 130జె విమానం పై లాండింగ్ చేసి దీనిని ప్రారంభించారు. వ్యూహాత్మక కొత్త రోడ్డు-కమ్-రన్‌వే ప్రారంభోత్సవం సందర్భంగా మోరాన్ వద్ద ప్రత్యేకంగా బలోపేతం చేసిన 4.2 కిలోమీటర్ల జాతీయ రహదారి-37పై ల్యాండింగ్ చేశారు.దీనిని సైనిక ,పౌర విమానాలు అత్యవసర పరిస్థితుల్లో ల్యాండ్ అవ్వడానికి, టేకాఫ్ చేయడానికి వీలుగా నిర్మించారు. దాదాపు రూ. 100 కోట్ల వ్యయంతో నిర్మించిన హైవే ఎయిర్‌స్ట్రిప్ ఈశాన్య ప్రాంతంలో తొలిది. ఇది లాజిస్టిక్స్‌ను, భద్రతా మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నారు. అధికారుల ప్రకారం, ఈ ప్రాజెక్టు రక్షణ సంసిద్ధతను బలోపేతం చేయడమే కాక., అత్యవసరం పరిస్థితుల్లో వేగంగా మోహరించడానికి సౌకర్యాన్ని కల్పిస్తుంది. ఈ ప్రాంతంలో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు రక్షణ సంసిద్ధతను పెంచుకునేందుకు భారత్ చేస్తున్న కృషికి ఇది అద్దం పడుతుంది. సరిహద్దుకు ఆవల చైనా చురుకుగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేస్తోంది. దీనితో దళాలను వేగంగా అది మోహరించగలదు. ఇది భారత ప్రభుత్వానికి సవాలుగా మారడంతో ఈశాన్య ప్రాంతంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం ప్రారంభించింది. వివిధ ప్రాంతాల నుంచి భారతీయ వైమానిక దళం పని చేసేందుకు ఈ హైవే ఎయిర్ స్ట్రిప్‌లు తోడ్పడడతాయి.

# నన్నారి సాగులో నారీ రైతులు

## అంతరిస్తున్న ఔషధ మొక్కలకు ఆధునిక సాగు







ముందే అడవిలోకి వెళ్తారు..రాళ్లు ,పొదలు మధ్య అన్వేషిస్తారు. భూమిని తవ్వి తమకు అవసరం మేరకు మూలికలను సేకరించి సూర్యాస్తమయం లోపే తమ గూడేలకు చేరుకుంటారు. వారు తెచ్చిన అటవీ సంపద కోసం పభుత్వ, కార్పొరేట్ సంస్థలు క్యూ కడతాయి. వారికి అమ్మి ఇంటి అవసరాలు తీర్చుకుంటారు. బయట కూలీ దొరకనపుడు, డబ్బు అవసరం ఉన్నపుడు మళ్లీ అడవిలోకి వెళ్తారు.వారికి పక తే బ్యాంక్, భూమికింద పెరిగే అరుదైన వేర్లు ఏటిఎం లు... అదెలాగో తెలుసుకోవాలంటే, రాయలసీమలో చెంచు గూడేళ్ల వైపు వెళ్లాలి.

### రాయల సీమ కోలా!!

గాజుగ్లాసులో రెండు ముంతల నన్నారిని పోసి, నిమ్మకాయ పిండి.. సోడాను గ్లాసులోకి పోస్తుంటే.. నురగలు కక్కుతున్న ఆ పానీయం తాగి తీరాల్సిందే... కొంచెం తీపి, కొంచెం వగరు.. మరికొంచెం పులువు కలగలిసిన ఆ రుచిని ఒక్క సారి చవి చూస్తే వదలరు. ఇది రాయల సీమలో మా తమే దొరికే టేస్టీ డింక్. అడవిలో దొరికే అరుదైన నన్నారి వేర్లతో తయారుచేసే ఈ లోకల్ షర్బత్ వెనుక, అడవిబిడ్డల అంతులేని శమ ఉంది. అడవుల్లో ఎలా గుర్తిస్తారు?..... దట్టమైన అడవుల్లో రాళ్ల మధ్య పెరిగే అరుదైన ఔషధగుణాలున్న మొక్క నన్నారి. నల్ల మల, శేషాచలం, భ దాచలం అడవుల్లో, స్వల్ప వర్షపాతం ఉన్న పాంతాల్లో మా తమే కనిపిస్తుంది. నీటి వసతి అవసరం లేదు. వాన చుక్కలు పడితే చాలు ,ఏపుగా ఎదుగుతుంది. దాని వేర్లు నేలలో రెండు మీటర్ల వరకు విస్తరిస్తాయి. వాటిని సేకరించి, ఎండబెట్టి అమ్ముకుంటారు. అటవీ ఫలసాయం మీద ఆధార పడిన గిరిజనులకు నన్నారి బతుకు తెరువుగా మారింది. గత 40 ఏళ్ల నుండి వీటిని సేకరిస్తున్నారు. అడవిలోంచి తీసుకుంటున్నారు కానీ పునరుత్పత్తి లేకపోవడం వల్ల గత పదేళ్లలో ఈ మొక్కలు కమంగా తగ్గిపోతూ, అంతరించిపోయే దశకు చేరుకొన్నాయి. ఈ వేర్లకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్నప్పటికీ , అడవుల్లో కమంగా కనుమరుగవ్వసాగాయి. అలా వారి ఆదాయం కూడా తగ్గిపోసాగింది. ఇవి లేక పోతే గిరిజనులకు వలసలు తప్ప మరో దారి లేదు. ఈ పమాదం గుర్తించిన విశాఖ లోని 'కోవెల' ఫౌండేషన్ ఆ మొక్కలను శా స్త్రీయంగా సేకరించి ,సాగుచేసే పద్ధతులను రైతులకు నేర్పింది. అడవిలోని ఫలసాయాన్ని వ్యవసాయంలోకి మార్చి , రైతుల సొంతభూముల్లో వాటిని సాగు చేసేలా, ఒక పైలట్ పాజెక్టుని కర్నూల్ జిల్లాలో మొదలు పెట్టింది. నలుగురు రైతులను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చి నన్నారి సాగులో నిమగ్నం చేశారు. వారు సక్సెస్ అవ్వడంతో మరో 30 మంది ముందుకు వచ్చారు. వారికి విత్తనాలు ఇచ్చి, నర్సరీలు ఏర్పాటు చేశారు. వేర్లను సేకరించే, పనిముట్లను కూడా సమకూర్చారు.

### అడవిని కాపాడే దిశగా

“ ఆదివాసీల చరి త, భవిష్యత్ అడవి మీద ఆధారపడి ఉంది. అటవీ పంరక్షణ పర్యావరణ సమతుల్యత ఆదివాసీల మీద ఆధారపడి ఉంది. వీటిని సమన్వయం చేయడానికి, కోవెల్ సంస్థ పనిచేస్తోంది. గిరిజనుల జీవనాధారమైన అడవిలో ఫలసాయం తగ్గిపోయినపుడు వారి మనుగడ పమాదంలో పడుతుంది. నన్నారి అంతరించి పోకుండా కాపాడి, ఫారెస్ట్ ఫామ్ గా అభివ ద్ధి చేశాం. అడవి మీద ఒత్తిడి తగ్గించి, గిరిజనుల సొంతభూముల్లో వాటిని సాగు చేసేలా వారిని ప్రో త్సహిస్తున్నాం. నన్నారితో సహా 25 రకాల అటవీ ఉత్పత్తులు సేకరించి, వాటిని మార్కెట్‌కి అనుగుణంగా తయారు చేయడానికి శిక్షణ ఇస్తున్నాం. ఇలా తెలంగాణ, ఆంధ్రా లో 15 జిల్లాల్లో పనిచేస్తున్నాం.” అని వివరించారు, కోవెల్ ఫౌండేషన్ సిఇఓ క ష్ణారావు. 2014 లో కర్నూల్ జిల్లా, ఆళ్లగడ్డ మండలం, డి.వాని పెంట పంచాయితీలోని చెంచు గూడెంలో, పైలట్ పాజెక్టుగా నన్నారి విత్తనాల సేకరణ, నర్సరీల ఏర్పాటు, పత్యేక పనిముట్లు అందచేసి శిక్షణ ఇవ్వడంతో ప్రస్తుతం 32 మంది మహిళా రైతులు సాగు చేస్తున్నారు. గిరిజనుల జీవనోపాధికి కోవెల్ చేస్తున్న క షిని చూసిన జాతీయ ఔషధ మొక్కల బోర్డ్ నన్నారిని ఔషధ మొక్కగా గుర్తించి, హెక్టార్‌కి రూ. 75వేలు సబ్సిడీని కూడా ఇస్తున్నారు.

ఎకరాకు లక్షల్లో ఆదాయంఎకరాకు 11వేల మొక్కలు పెరుగుతాయి. పంటకాలం రెండేళ్లు. మొక్కకు 250 గాముల వేర్లు వస్తాయి. పదేళ్ల వరకు పంట ఉంటుంది. వేర్లు రెండు మీటర్ల వరకు విస్తరిస్తాయి. నన్నారిని ఏక పంటగా కాకుండా పండ్ల తోటల మధ్య అంతర పంటగా వేసుకుంటే అదనపు ఆదాయం పొందవచ్చు.“ మొక్కలు నాటిన రెండేళ్ల తరువాత వేర్లు తయారవుతాయి. ఎకరాకు రూ. 9,60,000 ఆదాయం వస్తుంది. డాబర్ ఆయుర్వేద కంపెనీ, ఏ.పి.గిరిజన కార్పొరేషన్ సంస్థలు కిలో రూ.350 నుండి 500 వరకు కొంటున్నారు. చెంచులక్ష్మి రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా అమ్మకాలు చేస్తున్నాం.” అంటారు నన్నారి నర్సరీ నిర్వహిస్తున్న శీలం చెంచమ్మ, నల్లు రవణమ్మ. భూమి అడుగున బ్యాంక్‌లు ....ఈ చెట్లు పైకి ఏపుగా పెరగవు. భూమిపై తీగలా పాకుతాయి. తీగ నుంచే భూమిలోకి వేర్లు వెళతాయి. ఈ వేర్లను అనుభవమున్న వారు చాకచక్యంగా కట్ చేస్తారు. పచ్చిగా వున్నప్పుడే కాదు ఎండినా కూడా సువాసన తగ్గదు. వాసనను బట్టి ఈ చెట్లను గుర్తిస్తారు. వేర్లు కట్ చేస్తే కొన్ని రోజులకే మళ్లీ పుట్టి భూమిలోపలికి చొచ్చుకెళతాయి. మిగతా పంటలతో పోలిస్తే ఈ పంటలో ఓ వైవిధ్యం ఉంది. ఈ పంట దిగుబడిని దాచుకోవడానికి కోల్డ్‌స్టోరేజీలు అవసరం లేదు. ఒకేసారి వేర్లు తీసి కొనుగోలుదారుల కోసం ఎదురు చూడక్కర్లేదు. రైతులకు డబ్బులు అవసరం ఉన్నపుడు మా తమే కొంత మేర తవ్వి తీసి అమ్ముకుంటారు, మిగతా వేర్లు భూమిలోనే పెరుగుతుంటాయి. ఈ పద్ధతికి 'రూట్స్ బ్యాంక'అనే పేరుని కోవెల్ ఫౌండేషన్ పెట్టింది. ఈ రైతులు కూడా అలాగే పిలుస్తారు.అడవుల్లో తిరిగే శమ తగ్గింది!! ..... “ రెండు ఎకరాల మామిడి తోటలో అంతరపంటగా 8 వేల నన్నారి మొక్కలు నాటాను. నీమా స్తం పారించి,జీవామ తం పిచికారీ చేశాను. వేర్లు బాగా పెరిగి, 8వందల కిలోలు వచ్చాయి, కిలో రూ.400కు అమ్మగా రూ. 3,20,000 ఆదాయం పొందాను. ఆగిపోయిన చిన్న కొడుకు చదువు మొదలైంది. ఇద్దరు కూతుర్ల వివాహాలు చేశాను.” అంటాడు, తను పెంచిన నన్నారి వేర్లను చూపిస్తూ , డి.వాని పెంటకు చెందిన పులి శంకరయ్య.గతంలో ఈ రైతు వేరు శనగ,జొన్న వంటి ఆరుతడి పంటలు వేశాడు. కానీ తగిన ఆదాయం వచ్చేది కాదు.దాంతో అడవుల్లో వేర్ల కోసం తిరిగే వాడు. అవి కూడా అంతరించిపోయే పరిస్థితి రావడంతో 'కోవెల్ ' సాయంతో నేడు తన భూమిలోనే నన్నారి సాగుచేస్తు ఆర్థికంగా స్థిరపడ్డాడు. ఈ రైతును స్ఫూర్తిగా తీసుకొని మిగతా రైతులు ముందుకు వచ్చారు.

### ఆరోగ్యానికి సంజీవని

నన్నారి షర్బత్‌ని శా స్త్రీయంగా తయారు చేస్తున్న ఏకైక ప్లాంట్‌ని చిత్తూరులో ఏపీ గిరిజన కార్పొరేసన్ నిర్వహిస్తోంది. ఇక్కడ ఏడాదికి 1,20,000 బాటిల్స్(750 ఎం.ఎల్ ) తయారవుతున్నాయి. 800మంది గిరిజనుల ద్వారా అడవుల్లో సేకరించిన నన్నారిని ఇక్కడ పాసెస్ చేసి , ల్యాబ్‌లో పరీక్షలు చేసిన తరువాత మార్కెట్ చేస్తున్నారు. ఈ వేర్లుకు అనేక ఔషధ గుణాలతో పాటు, నిలువ ధాన్యంలోని పురుగుపుట్రను దరిచేరనివ్వని క్రిమిసంహారక గుణాలూ ఉన్నాయి.“ నన్నారిని ఆయుర్వేద ఔషధాలలో విరివిగా వాడుతున్నారు. దీనిలో కిడ్నీలో రాళ్లను కరిగించే శక్తి ఉంది. రక్తాన్ని శుద్ధి పరుస్తుంది. మూ తనాళవ్యాధులను నయం చేస్తుంది.మలబద్ధకాన్ని నివారిస్తుంది. జీర్ణ శక్తిని పెంచుతుంది.” అని గిరిజన కార్పొరేషన్ పతినిధులు అంటున్నారు. దీనిలో రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలు అధికం. బీపీని తగ్గిస్తుంది. మొలలు వ్యాధుల నుంచి ఉపశమనం కలుగజేస్తుంది. అని ఆయుర్వేద నిపుణులంటున్నారు. అడవిలో పెరిగే మొక్క ఎందరికో జీవనోపాధిగా మారింది.

శ్యాంమోహన్

# కాంట్రాక్టర్లకు దోచి పెట్టడమే బీజేపీ విధానం

## పీసీపీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి



**కడప ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** ఎంజిఎన్ఆర్ఈజిఏ పరిరక్షణ పోరాటంలో భాగంగా కడప నగరం అల్మాస్ పేట యానాది కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కడప నగర అధ్యక్షులు గౌస్ పీర్ ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షురాలు డిఎన్ విజయ్ జ్యోతి అధ్యక్షతన జరిగే సభకు ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి పాల్గొని మాట్లాడుతూ పేదల కడుపు కొట్టి కాంట్రాక్టర్లకు ప్రజాధనాన్ని దోచిపెట్టడమే బిజెపి విధానమని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు సయ్యద్ గౌస్ పీర్, పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి ని దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి కూతురు వైయస్ షర్మిల రెడ్డి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా వర్గాలు చేపట్టిన నుంచి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో ఆమె కృషి ఎంతో ఉందని అభినందించారు. అనంతరం పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ కడప నగరంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పరిరక్షణ పోరాట యాత్రలో భాగంగా ఆమె కడప నగరంలోని యానాది కాలనీలో ప్రజల మధ్య ముఖాముఖిగా మాట్లాడి గ్రామీణ ఉపాధి హామీ పథకం యొక్క అవసరతలు ఆవశ్యకతలు తెలియ చెప్పడం జరిగింది ఈ పథకాన్ని పేరు మార్చి కాంట్రాక్టర్ దోతి పెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం చేసిందన్నారు ఈ పథకానికి చెందితిలో 60శాతం కేంద్రము 40శాతం రాష్ట్రము ఖర్చు పెట్టాలని చట్టంలో ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో 2025 ఒక్క సంవత్సరమే 18 లక్షల మంది కూలీల జాబు కార్డులు తొలగించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగస్తులకే సరైన సమయానికి జీతాలు ఇవ్వలేదు. ఆరోగ్యశ్రీ అటక ఎక్కించింది, పథకాలు ఎక్కడ అమలు కాలేదు. అలాంటి పరిస్థితుల్లో పేదవారికి కనీస కూడు పెట్టె ఉపాధి పథకానికి నిధులు ఎలా కేటాయించదన్నారు. నాడు గాంధీని గాడ్సే చంపితే, నేడు మోడీ గాంధీ పేరుతో ఉన్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని చంపేస్తున్నారన్నారు. అప్పట్లో గ్రామ పంచాయతీలో ప్రజల అవసరాలు దృష్టి పెట్టుకొని ఎక్కడైనా వంద రోజుల పని చేసుకోవచ్చు కానీ నేడు ఒక కాంట్రాక్టర్కు పనులు అప్పగించి అతడు చెప్పిన రోజుల్లోనే పనిచేసుకోవాల్సి ఉంటుంది డబ్బులు మాత్రమే కేంద్ర డబ్బులు రాష్ట్ర డబ్బులు వస్తేనే వదులుతారు ఇది సాధ్యమయ్యే పనేనా పేదలకు న్యాయం జరుగుతుందా అన్నారు అన్ని రాష్ట్రాలకు రాజధాని ఉంది ఆంధ్రప్రదేశ్కు రాజధాని ఉందా పోలవరం ప్రాజెక్టు ఇంకా ఎన్నేళ్లు కొనసాగిస్తారు తెలుసా రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని, ఎనిమిది గంటలే ప్రస్తుత కాలంలో పనిచేయలేక ఒత్తిడికి గురవుతుంటే ప్రతి కార్మికుడు 12 గంటలు పని విధానాన్ని తప్పు అని ఒక ఎంపీ కూడా సభలో అడగలేక పోతున్నారు.

ఈ పథకానికి అప్పట్లో 500 కోట్లు ఖర్చు అయితే ఇప్పుడు 5000 కోట్లు ఖర్చు అవుతుంది, అంత డబ్బు ఎవరి జోబుల్లోకి వెళ్ళిపోతుంది. ఏ ఒక్క పార్టీ కూడా బిజెపిని అడగదు బిజెపిపై పోరాడుతున్న ఒకే ఒక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. చంద్రబాబు నాయుడు అన్ని పథకాలు కొనసాగిస్తున్నామంటాడు వారం వారం అప్పులు చేస్తాడు కేంద్రం దగ్గరకు పోయి మాకు డబ్బులు ఇవ్వండి అని అడుక్కుంటాడు, కానీ బీజేపీ విధానాలను ఒక్కసారి కూడా ఎత్తిచూపరు. జగన్మోహన్ రెడ్డి మోడీ ఏం పాడితే అలాగే తల ఊపుతారన్నారు.రాష్ట్రంలో బిజెపి అంటే బాబు ,జగను, పవను అన్నారు.బీజేపీ ప్రభుత్వంలో ప్రజలకు సరైన పరిపాలన లేదన్నారు. అనంతరం రాష్ట్ర అధికార ప్రతినిధి తులసిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం సోనియా గాంధీ మన్మోహన్ సింగ్ వైయస్ రాజశేఖర్ రెడ్డిలు ప్రారంభించారన్నారు. అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రాజశేఖర్రెడ్డి పేదల కోసం ఎన్నో ఎకరాలను ప్రభుత్వ భూమి పంచిపెట్టాడు బ్యాంకు రుణాలు మాఫీ చేశాడు రైతులకు గిట్టుబాటు ధర కల్పించాడు. ఆరోగ్యశ్రీని కల్పించాడు. ఫీజు రియంబర్స్మెంట్ అందించాడు. ఉచిత విద్యుత్ అందించాడు. ముస్లిం కు ఫోర్ పర్సెంట్ రిజర్వేషన్ అందించాడు. అలాంటి రామరాజ్యం రావాలంటే మళ్ళా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి రావాలని ప్రజలందరూ మద్దతు పలకాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే పార్లమెంట్ సాక్షి తెచ్చిన హామీలన్నిటినీ అమలు చేస్తామని పది సంవత్సరాలు ప్రత్యేక హోదా రాష్ట్రానికి అందిస్తామని ఆమె పేర్కొన్నారు. ఏ ప్రభుత్వానికైనా చిత్తశుద్ధి ఉంటే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తులసి రెడ్డి, కడప జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్ డి విజయ జ్యోతి, డివిజన్ ఇన్చార్జ్లు అంజన్ కుమార్, సౌదకర్ సాదిక్, సర్దార్ బాషా, మహమ్మద్ ఖాసిం, జాబీర్అలి , షమీర్ హుస్సేన్, సిద్ధిక్, షేక్ అన్వర్, మొహబాషా, పఠాన్ నాసిర్ బాషా, మహమ్మద్ షోయబ్, ఫజుల్లా, ముబారక్, నీలం ,షేక్ ఖాజా పీర్, సుబ్రహ్మణ్యం, శివగౌడ్, యూనుస్, ఫర్హాద్, కరీముల్లా బాషా, కరీం జిల్లా లోని అన్ని నియోజక వర్గాల ఇంచార్జీలతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు ప్రజలు విరివిగా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆకర్షణతో భవిష్యత్ ను నాశనం చేసుకోవద్దు

**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 14వ తేదీ** డాక్టర్ వేనాటి విజయలక్ష్మి , ప్రముఖ స్త్రీ, గర్భకోశ వ్యాధి నిపుణురాలు. వాలెంటెన్స్ డే సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థిని, విద్యార్థులు, యువత ఆకర్షణకులోనై అంధకారం లోకివెళ్లి భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వేనాటి విజయలక్ష్మి అన్నారు. వాలెంటెన్స్ డే (ప్రేమికుల దినోత్సవం)ను పురస్కరించుకొని వెంకటేశ్వరపురంలోని శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, బ్లాక్ బోర్డ్ మిత్రమండలి, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం, అపరిపక్వ వయసులో ప్రేమ–పెళ్లిళ్లను నివారించాలనే అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. పెళ్లికి ముందు ఆరోగ్య పరీక్షలు (హెచ్ఐవి, హెపటైటిస్.బి) చేయించుకోవడం కూడా చాలా ముఖ్యమని తెలిపారు. అనంతరం నిర్వాహకులు డాక్టర్ విజయలక్ష్మి ని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, స్కూల్ కరస్పాండెంట్ తుటారా విజయ్, టీచర్ సురేష్, బ్లాక్ బోర్డ్ మిత్ర మండలి అధ్యక్షులు నరసాపురం ప్రసాద్, జిల్లా పీ.హెచ్.పీ నాయకులు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, ఉప్పలపాటి రామదాసు, పిఆర్వో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి బడ్జెట్లో కౌలు రైతులకు మొండిచేయి

### ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై. వీ సుదర్శన్ రెడ్డి



**కడప, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మూడవ బడ్జెట్లో కూడా సాగు రంగానికి వెన్నెముకగా ఉన్న కౌలురైతులను విస్మరించడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం కడప జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వి. సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, కౌలురైతులను కూటమి సర్కార్ దగా చేసిందని అయన మండిపడ్డారు. ఈ మేరకు బడ్జెట్ కేటాయింపులపై పేర్కొన్నారు. శనివారం ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కౌలు రైతుల సంక్షేమం గురించి ఎటువంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం ఆక్షేపణీ ఆ యమన్నారు. 'అన్నదాత సుఖీభవ' పథకం కింద 46.86 లక్షల మంది రైతులకు రూ. 6,650 కోట్లు ప్రతిపాదించిన ప్రభుత్వం, అందులో భూమిలేని కౌలురైతులకు ఒక్క పైసా కూడా కేటాయించకపోవడం వారి పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోందన్నారు. రాష్ట్రంలో సాగు అవుతున్న భూమిలో 80 శాతం పంటలు పండిస్తున్నది కౌలురైతులే. 35 లక్షల మంది కౌలురైతుల్లో సుమారు 10 లక్షల మందికి పైగా భూమిలేని నిరుపేదలు ఉన్నారని, వారికి పెట్టుబడి సాయం అందించకపోవడం అన్యాయమని వారు పేర్కొన్నారు. ఎన్నికల హామీ మేరకు కౌలురైతుల సంక్షేమం కోసం తీసుకువస్తామన్న 'నూతన కౌలు రైతుల చట్టం' గురించి బడ్జెట్ ప్రసంగంలో కనీసం ప్రస్తావించకపోవడాన్ని అయన తప్పుబట్టారు.ఆర్బీఐ నిబంధనల ప్రకారం షూరిటీ లేని పంట రుణాలు ఇస్తామని చెబుతున్న ప్రభుత్వం, ఆచరణలో కౌలురైతులకు ఆ ఫలాలను అందకుండా చేస్తోందని విమర్శించారు. గత 20 నెలల కాలంలో ఆత్మహత్యలు చేసుకున్న కౌలురైతుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా చెల్లించడానికి బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు.




# బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన నైతిక బాధ్యత ఎమ్మెల్యేదే..

### వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ రెడ్డి

**కడప, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** కడప నగరంలోని కందిపాలెం ప్రాంతంలో అర్ధరాత్రి జరిగిన దళిత కుటుంబ ఇంటి కూల్చివేత తమకు ఎలాంటి సంబంధం లేదన్న కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి బాధిత కుటుంబానికి అండగా నిలవాల్సిన నైతిక బాధ్యత ఎమ్మెల్యేదే అని వెనకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు బి. నారాయణ రెడ్డి, ఎస్సీ ఎస్టీ మానవ హక్కుల నేత జేవి రమణ తీవ్రంగా విమర్శించారు. రాజ్యాంగ హక్కుల పరిరక్షణ, న్యాయ పోరాట దీక్ష శిబిరం వద్ద బాధిత కుటుంబ సభ్యులు చేపట్టిన 8వ రోజు రిలే దీక్షలను శనివారం నారాయణరెడ్డి, జేవి రమణలు ప్రారంభించారు. దీక్షా శిబిరం వద్ద లేచి నిలబడి చేతులు పైకి ఎత్తి బి.నారాయణ భారత రాజ్యాంగ పీఠిక పఠనంతో ప్రతిజ్ఞ చేస్తూ రాజ్యాంగ విలువల తమ అంకితభావాన్ని ప్రకటించారు. వారు మాట్లాడుతూ ఘటనతో ప్రత్యక్ష సంబంధం లేదని చెప్పడం సరిపోదని, రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న ప్రజాప్రతినిధిగా బాధిత కుటుంబానికి అండగా నిలవడం ఎమ్మెల్యే గారి నైతిక, ప్రజాస్వామ్య బాధ్యత అని వారు స్పష్టం చేశారు. దళిత కుటుంబంపై జరిగిన దాడి కేవలం ఒక ప్రైవేట్ వివాదం కాదని, ఇది రాజ్యాంగ విలువలపై జరిగిన దాడి అని వ్యాఖ్యానించారు. అర్ధరాత్రి సమయంలో జెసిబిలతో ఇల్లు కూల్చివేయడం, మహిళలు, వృద్ధులు ఉన్న కుటుంబాన్ని వీధిన పడేయడం అత్యంత దారుణమని అన్నారు. ఇటువంటి ఘటనల్లో ప్రజాప్రతినిధులు మౌనం పాటిస్తే, అది దాడులను ప్రోత్సహించినట్టే అవుతుందని హెచ్చరించారు. ఈ ఘటనపై వెంటనే ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్ )ఏర్పాటు చేసి నిష్పక్షపాత విచారణ జరపాలని, ఎస్సీ ఎస్టీ చట్టం కింద కఠిన సెక్షన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి తక్షణ రక్షణ, ప్రభుత్వ పరిహారం, ఇల్లు పునర్నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికైనా కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి బాధిత కుటుంబాన్ని ప్రత్యక్షంగా కలిసి పరామర్శించి, న్యాయం జరిగేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని వారు కోరారు. అలా చేయకపోతే కలసి వచ్చే పార్టీలు,ప్రజాసంఘాలతో అఖిలపక్షంగా కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదని వారు స్పష్టం చేశారు.బాధిత కుటుంబ సభ్యులు సట్టి విద్యారణ్య స్వామి,సట్టి అనూష,మాలమహానాడు జిల్లా అధ్యక్షులు జేష్టాది భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు బెరీ అహరోన్, రాజశేఖర్, రాజ, ఎలీషా,ఓబులేసు, శ్రీధర్ లు దీక్షల్లో కూర్చున్నారు. సిపిఐ నగర కార్యదర్శి యన్ వెంకట శివ అధ్యక్షతన జరిగిన ఈ దీక్షల ప్రారంభ కార్యక్రమంలో అఖిల పక్ష పార్టీల, ప్రజా సంఘాల నాయకులు సంగటి మనోహర్, ఆంజనేయులు, అంకన్న, సుబ్బరాయుడు, జయవర్ధన్, ఇల్లూరి సురేష్, సుధాకర్ శ్యాంసన్,భాగ్యలక్ష్మి , ఐ యన్ సుబ్బమ్మ, జమీల ,చింతకుంట శివా రెడ్డి, డిటైర్డ్ ఎస్టిఓ రమణ, న్యాయవాదులు కృష్ణ కుమార్, బాలసుబ్బయ్య, ఆమీన్పీరా , బాధిత కుటుంబ సభ్యులు భారవి భాస్కర్ వనజ మాధవితదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



**ఆత్మకు రూరల్ అనంతసాగరం (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 14వ తేదీ** అనంతసాగరం మండలం పీ. కమ్మంపాడు దళిత వాడాలో బీఆర్. అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ అలియాస్ గబ్బర్ సింగ్ సీనియర్ నాయవాది నందా. ఓబులేష్ టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దావ. పెంచలరావు బీఎస్పీ జిల్లా అడ్వైసర్ మరియు ఆత్మకూరు నియోజక వర్గ ఇంచార్జ్ టీ. కృష్ణ, టీచర్ బాలయ్య సార్ మరియు రిటైర్డ్ టీచర్ పాణం. పెంచలయ్య గారు మరియు నరసింహారావు అలియాస్ రజిని టీచర్ జూగుంట. కొండయ్య సార్, పట్టేడు. మురళి టీచర్ పై కనపరిచిన నాయకులు అందరు పాల్గొని అంబేద్కర్ సేవలు కొనియాడారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలు మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి




**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 14వ తేదీ** ఆదివారం మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మకూర్ నియోజకవర్గ ప్రజలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి లోక కళ్యాణం కోసం హాలాహలాన్ని కంఠంలో దాచిన నీలకంఠుడు అడిగిన వెంటనే వరాలు అందించే భోళా శంకరుడు ఎల్లప్పుడు మీకు అండగా ఉండాలని కోరుకుంటూ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మున్సిపల్ కమిషనర్ పని తీరుపై ప్రశంసలు

**కావలి, ఫిబ్రవరి 14, వుదయం న్యూస్:** కావలిలో మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ పనితీరుపై ప్రాంతీయ సంచాలకులు యస్. హరికృష్ణ ప్రశంసలు కురిపించారు. శనివారం స్వచ్ఛ సర్వేక్షణ్ – 2026 కార్యక్రమములో భాగముగా కావలి పురపాలక సంఘము లోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. కావలి లోని శానిటేషన్ సెక్రటరీలతో సమావేశమును నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షణ్ –2026 కార్యక్రమము పైన కొన్ని విలువైన సూచనలు సలహాలు తెలియజేశారు. పై కార్యక్రమములో మంచి పనితీరు కనబరుస్తున్నారు అని మరియు అధేనిబద్ధతతో పనిచేసినచో రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో గుర్తింపు పొందగలరు అని తెలియజేశారు. అదేవిధముగా కావలి పురపాలక సంఘము వారు నిరహిస్తున్న "విండ్రో కంపోస్టు" తయారీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ జరుగుచున్న పనులకు కమీషనరు తీసుకుంటున్న చొరవకు కమిషనరు కి ప్రత్యేక ప్రశంసలు తెలియజేశారు.

## రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి శైవ క్షేత్రాల సందర్శన పర్యటనలు

**ఆత్మకూరు (వుదయం ప్రతినిధి) ఫిబ్రవరి 14వ తేదీ** ఆదివారం పవిత్ర మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూర్ నియోజకవర్గంలో శివాలయాల దర్శన పర్యటన వివరాలు.. ఉదయం 9.00 గంటలకు, సంగం మండల కేంద్రంలోని శ్రీ కామాక్షి దేవి సమేత శ్రీ సంగమేశ్వర స్వామి వారి దేవస్థానాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఉదయం 11 గంటలకు, ఆత్మకూరు శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానంలో, ఉదయం 12 గంటలకు ఆత్మకూరు శ్రీ కాశీనాయన ఆశ్రమంలో, మధ్యాహ్నం 3.00 గంటలకు చేజర్ల మండలంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ కోటేశ్వర స్వామి వారి దేవస్థానంలో, సాయంత్రం 4.30 గంటలకు అనంతసాగరం మండలం సోమశిల లోని శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర స్వామి వారి దేవస్థానంలో, సాయంత్రం 5.30 గంటలకు అనంతసాగరం మండలం చిలకలమర్రి లోని శ్రీ మల్లెం కొండే శ్వర స్వామి వారి దేవస్థానంలో, రాత్రి 7.00 గంటలకు AS పేట మండలం చిరమన లోని శ్రీ కామాక్షి సమేత చంద్రమౌళీశ్వర స్వామి వారి దేవస్థానంలో, అనంతరం రాత్రి 9.00 గంటలకు నెల్లూరు నగరంలో మూలపేటలో వెలసి ఉన్న శ్రీ భువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి వారి దేవస్థానంలోప్రత్యేక పూజాది కార్యక్రమంలో మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి పాల్గొంటారు.




# దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను గుర్తుంచుకోవాలి

### లోక సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను గుర్తుంచుకోవలసిన అవసరం వుందని లోక సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జే. శ్రీనివాసులు, రాష్ట్ర మహిళా వింగ్ స్టేట్ లీగల్ అడ్వైజర్ సి.వి. జయలక్ష్మి , రాష్ట్ర మహిళా విభాగం జనరల్ సెక్రేటరీ రెడ్డి ప్రసన్న, కడప జిల్లా మహిళా విభాగం వైస్ ఛైర్మన్ టి. శిల్ప తెలిపారు. శనివారం లోక సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ అండ్ ఫౌండర్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు రాయలసీమ ఛైర్మన్ సి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక పుట్టపర్తి సర్కిల్ లో పుల్వామా దాడిలో మృతి చెందిన వీర సైనికులకు నివాళిగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులను గుర్తుంచుకోవలసిన అవసరం దేశ ప్రజలందరికీ ఉందన్నారు. కార్యక్రమంలో లోకా సమస్త హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా జిల్లా జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, జిల్లా మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ జ్యోతికా రెడ్డి, జిల్లా అడ్వైజర్ ఆకుమల్ల ప్రణయ్ కుమార్, ప్రొద్దుటూరు వైస్ ఛైర్మన్ కిరణ్ అరుణ్ కుమార్, సభ్యులు పాల్గొన్నారు.




# ఉద్యోగులు, ఉపాధ్యాయుల ఆర్థిక నష్టాన్ని నివారించాలి

### యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా

**కడప, ఫిబ్రవరి 14, (వుదయం జిల్లా బ్యూరో)** ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు చేరవేయడంలో రాష్ట్రంలో ఉన్న ఉద్యోగులు, ఉపాధ్యాయులు అందరూ ఎంతగానో కృషి చేస్తున్నారని, కాని ఉద్యోగులకు కావలసిన ఆర్థిక ప్రయోజనాలు ఎప్పటికప్పుడు అందే పరిస్థితి కనబడడం లేదని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరాజా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్ పాలెం మహేష్ బాబు తెలిపారు. శుక్రవారం సాయంత్రం ప్రొద్దుటూరు లోని పెన్నా నగర్ ఉర్దూ ఉన్నత పాఠశాల నందు జరిగిన యుటియఫ్ రణభేరి కార్యక్రమం ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలోనే 12వ పిఆర్సి కమీషనర్ ను నియమించడం జరిగిందని అయితే కొత్త ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో వారు తన పదవికి రాజీనామా చేశారని తెలిపారు.ఆనాటి నుండి కొత్త కమీషనరును ఇప్పటివరకు నియమించలేదని తెలిపారు.దీనివల్ల ఇప్పుడు కూడా ఉద్యోగులు 3 సం॥ల పాటు పిఆర్సి ప్రయోజనాలు కోల్పోతున్నారని, రోజు రోజుకూ పెరుగుతున్న ధరల నేపథ్యంలో కొత్త పిఆర్సి అమలు చేసేవరకు రోజువారీ జీవనం సజావుగా నడిచేందుకు కనీసం 29% ఇంటిరీయం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు రవికుమార్ జిల్లా ట్రెజరర్ నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఫయాజుద్దీన్, కంబగిరి, సివి రమణ, ఏజాస్ అహ్మద్, ఏడి దేవదత్తం, సుబ్బారావు జిల్లా కార్యవర్గ సభ్యులు శశికుమార్, రమణారెడ్డి,లోకేశ్వర్ రెడ్డి, కృష్ణుడు, శేఖర్, అనిల్ కుమార్, సూర్యకుమార్, నరేష్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి ఉపాధ్యాయులు శివకృష్ణ, మాధవరెడ్డి, రామయ్య, ఆరిపుల్లా, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ఆలయకారుడి కరుణా కటాక్ష ప్రజలందరిపై ఉండాలి

- వన్ టౌన్ పాత శివాలయం నగరోత్సవ వేడుకల్లో ఎంపీ కేశినేని శివనాథ్
- ప్రజలకు ఎంపీ కేశినేని శివనాథ్ మహాశివరాత్రి శుభాకాంక్షలు





**విజయవాడ ఫిబ్రవరి 14 వుదయం న్యూస్ బ్యూరో :** పశ్చిమ నియోజకవర్గం వన్ టౌన్ లోని పాత శివాలయం లో విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి, శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి శ్రీ గంగా పార్వతి సమేత వసంత మల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నగరోత్సవ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఆ లయకారుడి కరుణా కటాక్ష వీక్షణాలు ప్రజలందరిపై వుండటంతోపాటు, రాష్ట్రం సుభిక్షంగా వుండే విధంగా శివపార్వతుల అనుగ్రహం వుండాలని ప్రార్థించటంతోపాటు పవిత్రమైన మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ ఎంపీ కేశినేని శివనాథ్ శుభాకాంక్షలు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల వద్ద ప్రభుత్వం తరుపున అన్ని శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

**స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి, శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి శ్రీ గంగా పార్వతీ సమేత వసంత మల్లేశ్వర స్వామి వార్ల నగరోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. విజయవాడ పార్లమెంట్ సభ్యులు ఎంపీ కేసినేని శివనాత్ చిన్ని సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు నగర ఉత్సవంలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని శివాలయాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అనంతరం విజయవాడ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గొర్తి శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ విజయవాడ నగరంలో ప్రసిద్ధిగాంచిన భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ప్రారంభం నాటి నుంచి విశ్వబ్రాహ్మణులు మహాశివరాత్రి పర్వదినం ముందు రోజు స్వామివార్లకు నగరోత్సవం నిర్వహిస్తూ ఉండడం ఆనవాయితీగా వస్తోందన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన నగరోత్సవ కార్యక్రమానికి విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు జవ్వాది కుర్మాచారి, అధ్యక్షులు గొర్తి శ్రీనివాసచక్రవర్తి, ప్రధాన కార్యదర్శి కడారు వెంకటేశ్వరరావు, కోశాధికారి తరిణి శంకరాంజనేయులు, నగరోత్సవ నిర్వహణ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాలతీర్థపు శ్రీనివాస చారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దప్రోలు బ్రహ్మం, ఉపకోశాధికారి కడారు హేమ సుందరం, గొల్లపూడి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాల మాధవ, దుర్గ గుడి డైరెక్టర్ సుఖాసి సరిత, ,గొల్లపూడి మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మైలంపల్లి రాజు పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, ప్రధాన కార్యదర్శి కుప్పిలి నాగబాబు, పశ్చిమ నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు ఎమ్.చైతన్య, ప్రధాన కార్యదర్శి భోగవల్లి రమేష్, పశ్చిమ నియోజకవర్గ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తమ్మిన శేఖర్, క్లస్టర్ ఇన్ఛార్జులు డి.ప్రభు, కొప్పుల గంగాధర్ రెడ్డి, 49వ డివిజన్ ప్రెసిడెంట్ బడుగు వెంకన్న, 52వ డివిజన్ ప్రెసిడెంట్ ఈగల సాంబ, ప్రధాన కార్యదర్శి గోలి శ్రీనివాసరావు, 37వ డివిజన్ ప్రెసిడెంట్ అమరా గోపాలకృష్ణ, 51వ డివిజన్ ప్రెసిడెంట్ కుంచం దుర్గారావు, 50వ డివిజన్ ప్రెసిడెంట్ కుప్పుల అరుణశ్రీ, 53వ డివిజన్ ప్రెసిడెంట్ నందే విజయలక్ష్మీ, టిడిపి నాయకులు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, పీతా బుజ్జి, గంటా రాజు, బోగవల్లి నాగబాబు, మోడీ వెంకట రాజు, బాలసాయి, టిడిపి మహిళ నాయకులు మల్లేశ్వరి, పట్నాల భార్గవి, రాజేశ్వరి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర దిశగా ప్రభుత్వం ముందడుగు

### యలమంచిలి కిషోర్ బాబు




**విజయవాడ ఫిబ్రవరి 14 వుదయం న్యూస్ బ్యూరో:**– గత కాలపు విధ్వంసం నుండి రేపటి వికాసం దిశగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును స్వర్ణాంధ్రప్రదేశ్ – విజన్ 2047 సాధన లక్ష్యంగా నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చరిత్రలోనే అతిపెద్దదైన రూ.3.32 లక్షల కోట్ల బడ్జెట్ను అసెంబ్లీలో ప్రవేశపెట్టిందని కంకిపాడు మండల టిడిపి సీనియర్ నాయకులు యలమంచిలి కిషోర్ బాబు అన్నారు.. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీకి వెన్నెముక అయిన బిసి సంక్షేమం కోసం 51,021 కోట్లు, రేపటి భవితకు మూల కారణమైన చిన్నారుల విద్య కోసం 32,308 కోట్లు, గ్రామీణాభివృద్ధి కోసం రూ.22,942 కోట్లు కేటాయించడమే కాకుండా, రాజధాని అమరావతి అభివృద్ధి నిమిత్తం భారీగా 57,868 కోట్లు కేటాయించడం ద్వారా, కూటమి సర్కారు ప్రాధాన్యాలను స్పష్టం చేసిందన్నారు. ఈ బడ్జెట్ కేవలం సంఖ్యలు కాదు – రైతు కన్నీటి ఆశ, యువత కలలు, మహిళల ఆత్మవిశ్వాసం, వెనుకబడిన వర్గాల ఆకాంక్షలకు ఆకారం ఇచ్చే ఆశాజ్యోతి. గత సవాళ్లను అధిగమించి, స్వర్ణాంధ్ర దిశగా అచంచలమైన నడక సాగిస్తున్నాం!" అని చెప్పడం ద్వార ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ మరింత స్పష్టత నిచ్చినట్లు తెలిపారు.



## ఎన్నికల హామీలన్నీ అమలు చేస్తాం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**లక్ష్మీనరసింహుడికి ప్రత్యేక పూజలు**

**ధర్మపురి, ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి):**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయంతో ధర్మపురిలో రాజకీయ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది.15 వార్డులకు గాను 15 వార్డుల్లో కాంగ్రెస్ మద్దతుదారులు విజయం సాధించడంతో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయోత్సాహంతో ఆలయానికి వచ్చిన మంత్రి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా అమలు చేస్తామని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గత రెండేళ్లుగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన ఓటర్లు, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లోనూ 100 శాతం విజయం అందించారని మంత్రి పేర్కొన్నారు. ఇది ప్రజల విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పుతో బాధ్యత మరింత పెరిగిందని, ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం వేగంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హామీల అమలులో రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

**కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు**

**ప్రభుత్వాలు శాశ్వతం కాదు, ప్రజలే శాశ్వతం**

**ఆర్టీసీ పురుషులపై డబుల్ చార్జీలు వేయడం సరైంది కాదు**

**తలసాని శ్రీనివాస్ యాదవ్**

**సిద్దిపేటలో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు**



**సిద్దిపేట, ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి) :**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబ్బులు, మద్యం ఏరులై పారించిన గుడ్డిలో మెల్ల లాగా గెలిచిందని, అబద్ధాల పునాదులు మీద పుట్టిన కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం చలాయిస్తుందని.. కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని తలసాని శ్రీనివాస్ యాదవ్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర హెచ్చరించారు. శనివారం సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) పాలనలో ఎన్నో అద్భుతాలు చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఒక అద్భుతమైన చారిత్రక ఘట్టమని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలనే లక్ష్యంతో అనేక ప్రాజెక్టులను నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక నష్టపోయిన రైతులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. తాను టీడీపీలో ఉన్న సమయంలో రోజుకు ఐదు గంటలకంటే ఎక్కువ విద్యుత్



అందుబాటులో ఉండేదని కాదని, రైతులు తీవ్ర కష్టాలు పడ్డారని గుర్తు చేశారు. అందరి పోరాట ఫలితంగా వచ్చిన తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ అద్భుతంగా తీర్చిదిద్దారని అన్నారు. సిద్దిపేటను మంత్రి తన్నీరు హరీశ్‌రావు విశేషంగా అభివృద్ధి చేశారని కొనియాడారు. రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కుదేలైందని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటాయని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల ధరలు పడిపోయాయని వ్యాఖ్యానించారు. రైతుబంధు పథకాన్ని ఐక్యరాజ్య సమితి కూడా అభినందించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టి, దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో డబ్బు, మద్యం ఏరులై పారిందని, అయినప్పటికీ తమ కార్యకర్తలు ధైర్యంగా పోరాడి గెలుపొందారని చెప్పారు. కాంగ్రెస్ గుడ్డిలో మెల్లలా గెలిచిందని వ్యాఖ్యానించారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు శాశ్వతం కావని, ప్రజలే శాశ్వతమని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని విశ్వాసం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్ట్ కూడా నిర్మించలేదని ఆరోపించారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తూ, పురుషులపై డబుల్ చార్జీలు వేయడం సరైంది కాదని విమర్శించారు.

## ఈనెల 16న ప్రజావాణి కార్యక్రమం రద్దు



**◆ కలెక్టర్ హనుమంత రావు**

**యాదాద్రి భువనగిరి ఫిబ్రవరి వుదయం జిల్లా ప్రతినిధి :**

మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా అధికారులు ఎన్నికల విధుల్లో నిమగ్నమై ఉన్నందున, ఈ నెల 16వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.



## జమలాపురం స్వామి వారికి మొక్కులు చెల్లించిన టిడిపి కౌన్సిలర్లు,నాయకులు

**మధిర, ఫిబ్రవరి 14, వుదయం ప్రతినిధి.**

ఖమ్మం పార్లమెంటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆధ్వర్యంలో, కాంగ్రెస్ మద్దతుతో టిడిపి కౌన్సిలర్లు గా గెలుపొందిన వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు (16వ వార్డు), బోడేపూడి రేవతి(10) కుటుంబ సభ్యులు, టిడిపి నాయకులు,కార్యకర్తలు శనివారం జమలాపురం వెంకటేశ్వర స్వామివారిని దర్శించి,ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, డాక్టర్ రామనాథం ఆశీస్సులతో తమకు పోటీచేసే భాగ్యం దక్కిందని,స్వామి వారి కరుణా కటాక్షాలతో గెలుపొందామని, వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు ,బోడేపూడి రేవతి వినమ్రంగా తెలిపారు. డాక్టర్ రామనాథం సూచనలు, సలహాలతో వార్డులో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం దిశగా కృషి చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ టిడిపి కి కేటాయించిన మూడు స్థానాల్లో గెలుపుకు సహకరించిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తోటి కౌన్సిలర్లతో సమన్వయం చేసుకుంటూ, మధిరను అభివృద్ధి పథంలో ముందుకు నడపాలన్న భట్టి గారి ఆలోచనమేరకు అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో నిస్వార్థంగా కృషిచేయాలని నూతన కౌన్సిలర్లకు సూచించారు. డాక్టర్ రామనాథంకు, ఎన్నికైన కౌన్సిలర్లకు, యితర నాయకులకు దేవస్థానం అధికారులు స్వామివారి కండువాలు కప్పి ప్రసాదాలు అందించారు. అంతకుముందు బోడేపూడి రేవతి దంపతులు మధిరనుండి పాదయాత్రగా జమలాపురం చేరుకున్నారు.కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్,తెలుగుయువత రాష్ట్ర బాధ్యులు యలమంచిలి శివ,మేడా వెంకటేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు,గద్దం రమేష్,ఎర్రుపాలెం మండల టిడిపి మాజీ అధ్యక్షుడు గూడూరు వెంకటేశ్వరరెడ్డి,కర్నాటి వెంకటేశ్వరరావు,కర్నాటి శ్రీను, జట్ల సత్యనారాయణ,బెల్లంకొండ రామకోటయ్య,బొల్లా రమణ, కోరమల రమ,కర్నాటి కిరణ్, చావా అప్పారావు, చలసాని వెంకటలక్ష్మి,సట్టు పార్వతి, వేముల వెంకటేశ్వరరావు, కొర్లపాటి బాబూరావు,రాజా తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారం కోసం మాదిగలు సంఘటితం కావాలి

**మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు**

**కరీంనగర్‌లో మాదిగ మహాశక్తి ఆత్మీయ సదస్సు**



**కరీంనగర్, ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి) :**

రాజ్యాధికారం కోసం మాదిగలు చైతన్యవంతులై సంఘటిత శక్తిగా ఎదగాలని మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లో మాదిగ మేధావుల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెపల్లి రాజేందర్ అధ్యక్షతన జరిగిన మాదిగ మహాశక్తి ఆత్మీయ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోత్కుపల్లి నర్సింహులు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయాల పార్టీలను ఎంఐఎం పార్టీ నేత అసదుద్దీన్ ఒవైసీ శాసిస్తుండా, 12 శాతం జనాభా కలిగిన మాదిగలు వారి తరహాలోనే ప్రభుత్వాలను,రాజకీయ పార్టీలను శాసించాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగలల్లో ఐక్యతను సాధించినప్పుడు ఇది సాకారమవుతుందన్నారు. అందుకే మాదిగల్లో ఐక్యతను పెంపొందించాలనే మహత్తర ఉద్దేశంతోనే మాదిగల మహాశక్తి ఆత్మయ సభలు నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో సుమారు 50వేల వరకు ఉన్న ఎస్సీలంతా గంపగుత్తగా మనకే ఓట్లేసే స్థితికి రావాలన్నారు. మాదిగ దండోరా ఉద్యమంలో ఎంతో మంది మాదిగలు అమరులయ్యారని వివరించారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో వారి పాత్ర మరువలేనిదని కొనియాడారు. అమరుల స్తూపం, కోటి రూపాయలు, ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారని తెలిపారు. రాష్ట్రంలో అరకోటికి పైగా జనాభా ఉన్న మాదిగలు ఓట్లకే పరిమితమవుతూ అనాధలుగా బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం లేకపోవడమే మన జాతి వెనుకబాటు తనానికి కారణమని పేర్కొన్నారు.

**అసైన్డ్ భూములకు పట్టాలివ్వాలి : డాక్టర్ కవ్వంపల్లి**

టీపీసీసీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములపై పూర్తిస్థాయిలో హక్కులు కల్పిస్తూ వారికే పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మూతపడ్డ లెదర్ పార్కులను తెరిపించడమే కాకుండా ఇంకా ఏర్పాటు చేయలేని లెదర్ పార్క్ ను ప్రారంభించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కొన్నిచోట్ల లెదర్ పార్క్ స్థలాలను లీజుకు ఇచ్చారని, వాటి లీజులు రద్దు చేసి పార్కులను ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

**మాదిగలు ఏకం కావాలి : మాజీ ఎంపీ పసునూరి**

వరంగల్ మాజీ ఎంపీ పసునూరి దయాకర్ మాట్లాడుతూ.. మాదిగలను ఏకతాటి పైకి తీసుకురావడమే కాకుండా మన ఓట్ల మన జాతి బిడ్డలకే ఓట్ల వేయడం ద్వారా రాజ్యాధికారాన్ని పొందాలన్నదే మాదిగ మహాశక్తి ఆత్మీయ సదస్సుల ఉద్దేశమన్నారు. దీనిని ఒక రాజకీయ శక్తిగా రూపకల్పన చేయడం జరిగిందని అనేక సంవత్సరాలుగా విడిపోయిన మాదిగల అందరిని ఒక తాటిపైకి తీసుకువచ్చి ఈ ఉద్యమాన్ని బలోపేతం చేస్తామన్నారు.ఈ సదస్సులో ప్రొఫెసర్ కనుకయ్య, ఎం విజయ్ కుమార్, గజ్జెల స్వామి, పల్లెల వీరస్వామి, డాక్టర్ కె.శ్రీనివాస, బొంకూరు శంకర్, ఎం.దేవేందర్, బండా శ్రీనివాస్ తోపాటు మేధావులు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, మాదిగల సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



## జిపి నిధుల ద్వారా గ్రామంలోని సైడ్ కాలువల శుభ్రం

**◆ సర్పంచ్ గొంది సుజాత, ఉప సర్పంచ్ రాజు**

**ఖానాపురం, ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి):**

మండలంలోని మంగళవారిపేట గ్రామ పరిధిలోని సైడ్ కాలువలను గ్రామపంచాయతీ నిధుల ద్వారా పుడుకపోయిన సైడ్ కాలువలకు మరమ్మతులు చేయిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ గొంది సుజాత, ఉపసర్పంచ్ భూషబోయిన రాజుయాదవులు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సైడ్ కాలువలు పూడకపోయి ఉండడంతో వర్షం పడితే నీరు ఇళ్లలో రావడం ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించి గ్రామంలోని అన్ని సైడ్ కాలవలకు మరమ్మతులు చేపడుతున్నట్లు తెలుపుతూ శనివారం బొడ్రాయి వద్ద ఉన్న సైడ్ కాలవల పనులను లాంచనంగా ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గొంది నరసయ్య, చేన్నబోయిన భాగ్యవీరన్న, తాల్లపెల్లి కవితచిన్నకమలాకర్, హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ తొట్ల వెంకన్న, మాజీ సర్పంచ్ లావుడియా రమేష్, మాజీ ఉపసర్పంచ్ దొబ్బెట ఉపేందర్, నాయకులు బొల్లు దూడయ్య, మక్కా వెంకన్న, మాలోత్ లింగయ్యనాయక్, బొల్లు మురళి, పేరునాకి రామ్మూర్తి, తోట్ల హరిప్రసాద్, పెద్దబోయిన ఐలయ్య, బత్తుల శ్రీనివాస్, రేకుల రాజు, కలకోటి సహదేవ్, ఎస్.కె హైమద్, భూషబోయిన శ్రీను, లావుడియా నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## అసిస్టెంట్ ప్రొఫెసర్ నుంచి కౌన్సిలర్‌గా డా.జిల్లపల్లి నాగేశ్వరరావు విజయం

**కోదాడ ఫిబ్రవరి14 (వుదయం)**

ఇటీవల జరిగిన స్థానిక మున్సిపల్ ఎన్నికల్లో కోదాడ పట్టణంలోని 20వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి జిల్లపల్లి నాగేశ్వరరావు 204 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీలో పార్ట్ టైమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయన ఎన్నికల బరిలోకి దిగి ప్రజాభిమానాన్ని సొంతం చేసుకున్నారు. నాగేశ్వరరావు విజయం నేపథ్యంలో 20వ వార్డు ప్రజలుఆనందోత్సాహాలతో బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ప్రతి ఓటరుకు కృతజ్ఞతలు తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డా. బీఆర్ అంబేద్కర్ ఆశయాల దిశగా సేవే మార్గంగా తీసుకుని ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.



## సీఎం కప్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ఎంపికైనా విద్యార్థి

**ఊర్కొండ న్యూస్ 14వుదయం ప్రతినిధి**

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ఈ నేల 12వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో జరిగినటువంటి చీఫ్ మినిస్టర్ కప్ లో ఊర్కొండ పేట గ్రామనికి చెందిన md సద్దాం రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటిలకు ఎంపిక కావడం జరిగింది. md సద్దాం ఉర్కొండ శ్రీ వెంకట బాల రామయ్య స్కూల్ 9వ తరగతి చదువుతున్నాడు. ఇటు చదువుతో పాటు వాలీబాల్ లో కూడా రాణిస్తున్నా md సద్దాం కి స్కూల్ డైరెక్టర్ బాలరాజు. స్కూల్ ప్రిన్సిపాల్ వాలీబాల్ కోచ్ జహీర్ పలువురు అభినందించారు



## ప్రజావాణి రద్దు

**◆ జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**జగిత్యాల ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా కలెక్టరేట్లో సోమవారం అనగా 16 2 2026 రోజున నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు కోడ్ ముగిసే వరకు ప్రజల నుంచి వినతుల స్వీకరణ ఉండదని ఆ తర్వాతే యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని స్పష్టం చేశారు ఈ మార్పును జిల్లా ప్రజలు గమనించాలని కోరారు

## ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటాం

**పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం...**

**కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు...**

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి) :**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటామని పురపాలక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఈనెల 11న జరిగిన పురపాలక సంఘం ఎన్నికల్లో కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారం అప్పగించిన కోరుట్ల పట్టణ ప్రజలకు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు పొందడానికి కృషిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ పార్లమెంటు మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జ్ రాష్ట్ర పౌర సరఫరాల భారీ మధ్యతరహ నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు కోరుట్ల పురపాలక సంఘానికి జరిగిన ఎన్నికల్లో మంచి మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి పట్టణ పాలన బాధ్యత అప్పగించిన పట్టణ ప్రజలకు తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామన్నారు ఎన్నికల సందర్భంగా పట్టణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు గతంలో శాసనసభ్యులుగా మంత్రిగా జువ్వాడి రత్నాకర్ రావు అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో పాటు కోరుట్ల పట్టణంలో జరిగిన అభివృద్ధిని చూసి పట్టణ ప్రజలు ఇటీవల జరిగిన మునిసిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని గత బిఆర్ఎస్ పాలనా కాలంలో ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమం చేపట్టలేదని కేవలం కల్లబొల్లి మాటలు చెప్పి నాయకులు అధికారాన్ని అనుభవించారని జువ్వాడి కృష్ణారావు అన్నారు ఇట్టి ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కోరుట్ల పట్టణ ప్రజలు తగిన



గుణపాఠం చెబుతారని జువ్వాడి కృష్ణారావు తెలిపారు మున్సిపల్ ఎన్నికల్లో కోరుట్ల మెట్పల్లి పట్టణాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు నియోజకవర్గంలో ఇతర గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మున్సిపల్ ఎన్నికల్లో బాధ్యత తీసుకొని అభ్యర్థుల గెలుపుకు అహర్నిశలు శ్రమించారని వారందరికీ ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ సమావేశంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజీ సదానంద చారి కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి మాజీ కౌన్సిలర్ సంఘ లింగం ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూస రాజేశ్వర్ పైడిమడుగు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరిపెల్లి జనార్ధన్ చేట్ పల్లి రంజిత్ గుప్తా అబ్దుల్ ఖయ్యుం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర అభివృద్ధికి ప్రజల తీర్పు



**డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై ప్రజల నమ్మకం**

**మధిర ఫిబ్రవరి 14, (వుదయం):**

మధిర మున్సిపాలిటీ ప్రజలు అభివృద్ధికే ఓటు వేశారు. మల్లు భట్టి విక్రమార్క నాయకత్వానికే మద్దతు తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దూరదృష్టి, పట్టణ అభివృద్ధిపై ఉన్న కట్టుబాటు, ప్రజల సమస్యలపై స్పందించే తీరు మధిర ప్రజల్లో అపార నమ్మకాన్ని కలిగించింది. పట్టణంలో రోడ్ల విస్తరణ, తాగునీటి సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, స్ట్రీట్ లైట్లు, పార్కులు, పారిశుధ్య పనులు, ప్రతి అంశంలో సమగ్ర అభివృద్ధి తీసుకువస్తారని ప్రజలు విశ్వసిస్తున్నారు. మధిర మారాలి మధిర ముందుకు సాగాలి అనే సంకల్పంతో బట్టి విక్రమార్క నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తమ అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. భట్టి విక్రమార్క ఉంటే అభివృద్ధి ఖాయం.మధిరకు మంచి రోజులు వస్తాయి. ప్రజల విశ్వాసానికి నిలబడి మధిరను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కట్టుబడి ఉన్నారని నమ్మకంతో మధిర మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారు.

## కామారెడ్డి మున్సిపాలిటీలో పెరిగిన కాంగ్రెస్ బలం

**◆ షబ్బీర్ అలీ సమక్షంలో పార్టీలోకి భారీ చేరికలు**

**కామారెడ్డి, ఫిబ్రవరి 14 (వుదయం) :**

ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో పలువురు స్వతంత్ర కౌన్సిలర్లు శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ పట్టు మరింత బిగుసుకుంది. పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో 40వ వార్డు ఎస్.నాగమణి భాస్కర్‌గౌడ్, 38వ వార్డు ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, 3వ వార్డు షేక్ బబ్లులు ఉన్నారు.వీరికి మహ్మద్ అలీ షబ్బీర్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**మెజారిటీ దిశగా కాంగ్రెస్..**

ఈ ముగ్గురు కౌన్సిలర్ల చేరికతో కామారెడ్డి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలం 22కు చేరుకుంది. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పాలనపై నమ్మకంతో ఉన్నారని, పట్టణ అభివృద్ధికి తమ పార్టీ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.



# మెట్పల్లి ప్రజలకు రుణపడి ఉంటాం

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు
- రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు




**మెట్ పల్లి ఫిబ్రవరి 14 (వుదయం విలేఖరి) :**

మున్సిపల్ ఎన్నికల్లో మెట్ పల్లిలో నమ్మకంతో అధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని పట్టణ సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా పని చేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు పేర్కొన్నారు గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు మెట్ పల్లి పట్టణంలో తమ అంచనా ప్రకారం 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని కానీ 10 స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందని పేర్కొన్నారు కాగా మెట్ పల్లిలో తమతో కలిసి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి సహకరించే మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని తెలిపారు ఇప్పటి వరకు ఇతర ఏ పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదని తెలిపారు స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు ధర్మపురి అరవింద్ నేతృత్వంలో తమకు సహకరించే మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్ పోలీస్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు

- కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఫిబ్రవరి 14 (వుదయం) :**

క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సిఎం. కప్ 2025 పోటీలకు జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంతరెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి నుంచి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సిఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో ఏదైనా సాధించవచ్చు తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సామాన్యమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తామని, ఈ పోటీలలో గెలుపొందిన



క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుంచి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఒలంపిక్స్‌లో తెలంగాణ రాష్ట్రం నుంచి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# అవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చిదిద్దండి

**సూర్యాపేట, ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి)**

సూర్యాపేట పురపాలక సంఘాన్ని అవినీతి రహిత పురపాలక సంఘంగా తీర్చి దిద్దాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి హితవుపలికారు.గతంలో సూర్యాపేట పురపాలక సంఘంలో చోటు చేసుకున్న అవినీతి అక్రమాలు పునరావృతం కాకుండా నూతన పాలక మండలి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన ఉద్బోధించారు. నూతనంగా ఎన్నికయిన సూర్యాపేట పురపాలక సంఘం ప్రతినిధులు శనివారం నాడు సాయంత్రం హైదరాబాద్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. 48 వార్డులకు గాను 31 స్థానాలలో విజయం సాధించిన కౌన్సిలర్లను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ రహదారి మీద ఉన్న సూర్యాపేట పట్టణం ఇప్పటివరకు ఊహించిన మేరకు అభివృద్ధి సాధించలేక పోయిందన్నారు. పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీ మీద చూపిన ఆదరణ అనన్య సామాన్యమైనదని,ప్రజలు మన మీద అపారమైన నమ్మకంతో గురుతర

**సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి -మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

బాధ్యత మోపారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లు అందరూ శక్తివంచన లేకుండా పని చేయాలని ఆయన ఉపదేశించారు. జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగా సూర్యాపేట పట్టణాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. ఎప్పటికప్పుడు పట్టణాభివృద్ధిపై సమీక్షించుకుని ప్రత్యేక ప్రణాళికలురూపొందించేందుకు కార్యాచరణ పథకాన్ని రూపొందించుకుందమన్నారు. అందుకు సరిపడా నిధులు తెచ్చి సూర్యాపేట పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,ఏ.ఐ.సి.సి సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వర్ రావు లతో పాటు నూతనంగా ఎన్నికయిన కౌన్సిలర్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

## దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో

# మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా





**వుదయం, సిద్దిపేట ప్రతినిధి, ఫిబ్రవరి, 14:**

సిద్దిపేట, ప్రశాంత్ నగర్: శ్రీ ఉమా పార్థివ కోటిలింగేశ్వర స్వామి క్షేత్రంలో మహాశివరాత్రి మహోత్సవాలు 15.02.2026, ఆదివారం నాడు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు మరియు దేవస్థాన సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో, పుష్పాలతో అద్భుతంగా అలంకరించి భక్తులకు ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన తెల్లవారుజామునే ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకం, మహానైవేద్యం, లింగార్చన, రాత్రి జాగరణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈశ్వరుని అనుగ్రహం పొందాలని ఆలయ అధికారులు కోరారు. "ఈశ్వరుని అనుగ్రహం ఉంటే అన్నీ ఉన్నట్లే" అనే నమ్మకంతో ప్రతి సంవత్సరం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటారని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాదం, క్యూలైన్లు, పార్కింగ్ వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రశాంత్ నగర్ పరిసర ప్రాంతాల నుంచే కాకుండా సిద్దిపేట పట్టణం మరియు సమీప గ్రామాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.మహాశివరాత్రి వేడుకలను విజయవంతం చేయడానికి భక్తులు సహకరించాలని ఆలయ సిబ్బంది విజ్ఞప్తి చేశారు.

# కమిషనర్ కు బీఆర్ఎస్ విప్ కాపిఅందజేత



**జిన్నారం ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి)**

మున్సిపల్ లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లకు పార్టీ ఆదేశాల మేరకు మాజీ మంత్రి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు తరపున పటాన్చెరు నియోజకవర్గం కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి శనివారం జిన్నారం కమిషనర్ తిరుపతిని ఆయన కార్యాలయంలో కలిసి విప్ కాపీని అందజేశారు.

# ఆరోగ్య హక్కులు ప్రజలవి.. బాధ్యతలు వైద్య సిబ్బందివి

**వరంగల్ టౌన్, ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి) :**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు గారి ఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రంగసాయిపేట పరిధిలోని అంగన్వాడి సెంటర్లు జక్కులోద్ది , పెరిక వాడలలో నిర్వహిస్తున్న వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమను పర్యవేక్షించి అవగాహన కల్పించినారు. ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో,కామెర్లు,కంటసర్పి,కోరింతదగ్గు,ధనుర్వాతము, మెదడువాపు,న్యుమోనియా ,మీజిల్స్,రూబెల్లా ,జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని వివరించడం జరిగినది.అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చువరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరినారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కొరకు వైద్య ఆరోగ్య శాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలని తెలిపినారు . ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో సాధారణంగా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు , వామిటింగ్స్ జ్వరము , నిమోనియా వ్యాప్తి చెందుతాయి వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపినారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందినీ సంప్రదించి వారి సలహా ప్రకారం తగిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోవాలని కోరినారు. స్త్రీలకు ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ క్లినిక్ రంగసాయిపేటలో నిర్వహిస్తున్నారు కాబట్టి ప్రతి స్త్రీ తన ఆరోగ్య స్థితి పైన అవగాహన కలిగి ఉండాలంటే ఆరోగ్యం మహిళ క్లినిక్ లో ఉచితంగా పరీక్షలు చికిత్సలు తగు పౌష్టిక ఆహారము తీసుకొని రక్తహీనత లేకుండా వ్యాధులు రాకుండా ఉండాలని కోరినారు. సంక్రమిత వ్యాధులకు అసంక్రమిత వ్యాధులకు ప్రత్యేకంగా పరీక్షలు చికిత్సలు చేయించుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని తెలిపినారు. వైద్య ఆరోగ్యశాఖ నిరంతరము ప్రజలకు బాధ్యతగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నది ప్రజలు వారి ఆరోగ్య హక్కులను సద్వినియోగం చేసుకోవాలని కోరినారుఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జయమని, విజయ అంగన్వాడి కార్యకర్త స్వరూప ,ఆశ కార్యకర్తలు జయ, లక్ష్మి అంగన్వాడి ఆయా రమాదేవి మొదలగువారు పాల్గొన్నారు.



# పురపోరులో 'పొంగులేటి' మ్యాజిక్

- 10 రోజుల్లో.. 249 వార్డుల్లో ప్రచారం
- 70 శాతం సక్సెస్ రేటుతో 174 వార్డుల్లో గెలుపు
- శీనన్న వ్యూహంతో ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి వరంగల్ పురపాలికల్లో హస్తం ప్రభంజనం!*

**ఖమ్మంవుదయం బ్యూరో ఫిబ్రవరి 14 :**

మున్సిపల్ ఎన్నికల కురుక్షేత్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి (శీనన్న) ఒక అజేయ శక్తిగా నిలిచారు. ముఖ్యమంత్రి రేవంతన్న అప్పగించిన బాధ్యతను సవాలుగా తీసుకున్న ఆయన, తన వ్యూహ చతురతతో ఫలితాలను తలకిందులు చేశారు. కేవలం అంకెలే కాదు.. ఆ అంకెల వెనుక ఉన్న ఆయన కష్టం, ప్రచారం ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం 10 రోజుల్లోనే అసాధ్యమనుకున్న సమీకరణాలను సుసాధ్యం చేసి చూపారు.

**ఉమ్మడి ఖమ్మం జిల్లా : శీనన్న అడ్డాలో తిరుగులేని హవా!**

తన సొంత గడ్డపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గాలివాటం కాదు.. సునామీ సృష్టించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఆయన అడుగు పెట్టిన ప్రతిచోటా కాంగ్రెస్ జెండా రెపరెపలాడింది.ఏదులాపురం : 32 వార్డుల్లో ఏకంగా 24 చోట్ల జయకేతనం ఎగురవేసి సత్తా చాటారు.కొత్తగూడెం కార్పొరేషన్ : సింగరేణి హృదయంలో 22 స్థానాలను కైవసం చేసుకున్నారు. కల్లూరు & సత్తుపల్లి: కల్లూరులో 12, సత్తుపల్లిలో 17 వార్డులను హస్తం ఖాతాలో వేశారు. ఇల్లందు&అశ్వారావుపేట : ఇక్కడ



కూడా ఇల్లందులో 19, అశ్వారావుపేటలో 17 స్థానాల్లో గెలిచి తన పట్టును నిరూపించుకున్నారు.

**ఓరుగల్లు కోటపై హస్తం జైత్రయాత్ర!**

రేవంతన్న ఆశీస్సులతో ఉమ్మడి వరంగల్ జిల్లా బాధ్యతలను స్వీకరించిన శీనన్న, అక్కడ కూడా ప్రత్యర్థుల కోటలను బద్ధలు కొట్టారు. భూపాలపల్లి : అత్యంత కీలకమైన ఈ మున్సిపాలిటీలో 16 వార్డులను గెలుచుకుని పట్టు సాధించారు. పరకాల & స్టేషన్ ఘన్‌పూర్ : పరకాలలో 13, స్టేషన్ ఘన్‌పూర్‌లో 13 స్థానాలను గెలిపించి జిల్లాలో కాంగ్రెస్ ప్రాభవాన్ని చాటారు. గణాంకాలే సాక్ష్యం : 249 వార్డుల ప్రచారం.. 174 స్థానాల్లో విజయం! మొత్తంగా మంత్రి పొంగులేటి ప్రచారం నిర్వహించిన 249 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 174 స్థానాలను గెలుచుకుంది. అంటే సుమారు 70 శాతం గెలుపు రేటుతో ఆయన 'మోస్ట్ సక్సెస్‌ఫుల్' లీడర్‌గా నిలిచారు. పగలు రేయి ఏకంచేసి ఆయన సాగించిన సుడిగాలి పర్యటనలు, రేవంతన్న సంక్షేమ పథకాలపై ప్రజలకు కల్పించిన భరోసా ఓట్ల వర్షంగా కురిసింది. మాట ఇస్తే తప్పని నైజంతో, అభివృద్ధిపై ఉన్న నిబద్ధతతో శీనన్న ప్రజాప్రభుత్వంలో తన మార్క్ రాజకీయాలను మరోసారి చాటిచెప్పారు.

# మంథని నియోజకవర్గపు 'ఏకైక' కార్పొరేటర్ స్థానం బీఆర్ఎస్ కైవసం!

- వెంకట్రావుపల్లిలో 'హస్తం' వ్యూహం బోల్తా..
- గులాబీ జెండా ఎగురవేసిన శశికళ ముత్యాలు గౌడ్

**మంథని, ఫిబ్రవరి 14 వుదయం ప్రతినిధి :**

మంథని నియోజకవర్గ రాజకీయాల్లో మరో సంచలనం నమోదైంది. నియోజకవర్గ పరిధిలో ఉన్న ఒకేఒక్క మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ (రామగుండం కార్పొరేషన్ 15వ డివిజన్)ను బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఈ చారిత్రాత్మక విజయాన్ని సాధించిన బుర్ర శశికళ ముత్యాలు గౌడ్ దంపతులను శనివారం 'రాజాగృహ'లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఘనంగా సత్కరించారు.

**విలీనం తర్వాత తొలి పోరు.. ప్రజల తీర్పు ఇదే!**

గతంలో రామగిరి మండలంలో గ్రామ పంచాయతీగా ఉన్న వెంకట్రావుపల్లిని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేశారు. కార్పొరేషన్ పరిధిలోకి వెళ్ళిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లోనే వెంకట్రావుపల్లి ప్రజలు తమ నిరసనను ఓటు రూపంలో చూపారు. విలీన నిర్ణయంపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూనే, బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి మంత్రి శ్రీధర్ బాబుకు షాక్ ఇచ్చారు.

**పుట్ట మధుకర్ అభినందనలు:**

పార్టీ పటిష్టతకు కృషి చేసి, అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ కార్పొరేటర్ స్థానాన్ని



గెలిపించిన నాయకులను, కార్యకర్తలను పుట్ట మధుకర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. "మంథని నియోజకవర్గంలో ఉన్న ఏకైక కార్పొరేషన్ డివిజన్‌లో బీఆర్ఎస్ జెండా ఎగరడం కార్యకర్తల కష్టానికి, ప్రజల నమ్మకానికి నిదర్శనం" అని పేర్కొన్నారు.

**పాల్గొన్న ప్రముఖులు:**

ఈ సన్మాన కార్యక్రమంలో మంథని మున్సిపాలిటీలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఏకైక కౌన్సిలర్ మాచీడి రాజు గౌడ్ (3వ వార్డు), మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, నాయకులు కాపురవేన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బెస్తపల్లి గ్రామస్తులు

- బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మంథని, ఫిబ్రవరి 14:**

కష్టాల్లో ఉన్న వారికి తోడుగా నిలవడమే నిజమైన మానవత్వమని మంథని మండలం బెస్తపల్లి గ్రామస్తులు నిరూపించారు. గత నెల 25న శ్వాసకోశ ఇబ్బందులతో మృతి చెందిన గ్రామానికి చెందిన బోరె చిన్న లింగయ్య (45) పేద కుటుంబాన్ని ఆదుకునేందుకు గ్రామస్తులు, దాతలు ముందుకొచ్చారు.

అండగా నిలిచిన గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ:

చిన్న లింగయ్య అకాల మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని తెలుసుకున్న శ్రీ గంగాదేవి నిత్య దీపారాధన కమిటీ సభ్యులు, ముంబైలో స్థిరపడిన బెస్తపల్లి వాసులు మరియు స్థానిక గ్రామస్తులు ఏకమయ్యారు. తమ వంతు సహాయంగా 12,400 రూపాయల నగదుతో పాటు, అత్యవసరంగా 25 కేజీల బియ్యం బస్తా మరియు నిత్యావసర సరుకులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

**పాల్గొన్న ప్రముఖులు**

ఈ సేవా కార్యక్రమంలో బెస్తపల్లి గ్రామ సర్పంచ్ అరిపెల్లి పెద్ద శ్రీనివాస్, మత్స్యకార కుల పెద్దలు ధర్మాజీ నగేష్, కూనరాపు వెంకటేశం, గుమ్మల



చిన్న రాజేశం, ధర్మాజీ ఓదేష్, మేడి వేంకటేష్ మరియు కట్టకాడి బోరె రాజేశం తదితరులు పాల్గొన్నారు.

**గ్రామస్తుల అభినందనలు**

ఒక నిరుపేద కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు కులమతాలకు అతీతంగా స్పందించి, ఆర్థికంగా అండగా నిలిచిన దాతలను బెస్తపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా అభినందించారు. ఇటువంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు.

# క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్

- శలాక ఎల్లో మిరప రకం క్షేత్ర ప్రదర్శన..

**పరకాల ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, గోరుకోతపల్లి మండలం, నిజాంపల్లనే గ్రామంలో క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కంపెనీకి చెందిన నూతన హైబ్రిడ్ వంగడం "శలాక" ఎల్లో మిరప రకం రైతు క్షేత్ర ప్రదర్శనను నిర్వహించడం జరిగింది. ఈ క్షేత్ర ప్రదర్శనను వీక్షించుటకు గాను పరకాల రేగొండ మండలాల నుండి జగ్గాయపేట తిరుమలగిరి, వెంకటేశ్వరపల్లి, సుల్తాపూర్ మరియు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో రైతులు హాజరై పంటను ఆసక్తిగా పరిశీలించారు. ప్రస్తుత మార్కెట్ ధరలను దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ రకంపై మంచి ఆకర్షణ చూపించారు. ఈ సందర్భంగా కంపెనీ ఏరియా మేనేజర్



శివకృష్ణ మాట్లాడుతూ, సరైన సాగు పద్ధతులు పాటిస్తే ఎకరానికి సుమారు 25-30 క్వింటాళ్ల దిగుబడి సాధ్యమని తెలిపారు. అలాగే ప్రస్తుత పరిస్థితుల్లో చీడపీడలు మరియు నల్లిని తట్టుకునే సామర్థ్యం ఉన్న రకం కావడంతో రైతులకు మంచి లాభదాయకంగా aఉంటుందని వివరించారు. కార్యక్రమంలో అరుంధతి సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ అధినేత పరమేశ్వర మరియు స్థానిక రైతులు పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. రైతుల నుండి మంచి స్పందన లభించిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# జాతీయ యోగా న్యాయనిర్ణేతల శిక్షణ శిబిరంలో తోట సతీష్ కీలక పాత్ర

**వుదయం, సిద్దిపేట ప్రతినిధి, ఫిబ్రవరి, 14:**

జాతీయ యోగా న్యాయనిర్ణేతలకు శిక్షణ శిబిరంలో తెలంగాణకు చెందిన యోగ శిక్షకుడు తోట సతీష్ విశిష్ట పాత్ర పోషించారు. ఉత్తర భారతదేశంలోని లో గీతా జ్ఞాన్ సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ యోగా న్యాయమూర్తుల శిక్షణ శిబిరంలో దేశం నలుమూలల నుంచి సుమారు 160 మంది యోగా జడ్జీలు పాల్గొన్నారు. ఈ శిబిరానికి సిద్దిపేటకు చెందిన యోగ గురువు, తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ తోట సతీష్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి శిక్షణ అందించారు. అంతర్జాతీయ స్థాయిలో యోగా విస్తరిస్తున్న నేపథ్యంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, యోగా పోటీల నిర్వహణలో పాటించాల్సిన నియమ నిబంధనలు, న్యాయ నిర్ణయంలో పారదర్శకత, సమగ్ర మూల్యాంకన విధానాలు వంటి అంశాలపై సతీష్ సమగ్ర అవగాహన కల్పించారు. ఆధునిక డిజిటల్ పద్ధతులను ఉపయోగించి యోగా శిక్షణ, పోటీల నిర్వహణను సులభతరం చేసే మార్గాలను వివరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రపంచ యోగాసన అధ్యక్షుడు, ప్రముఖ యోగా గురువు Ramdev తోట సతీష్‌ను అభినందించి ఆశీర్వదించారు. భారతీయ యోగాను ప్రపంచవ్యాప్తంగా విస్తరించి ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో జాతీయ యోగాసన సెక్రటరీ



జనరల్ డాక్టర్ జయదీప్ ఆర్యతో పాటు యోగాసన భారత్ ప్రతినిధులు రామ్ చావుల, రచిత్ కౌశిక్, రోహిత్ కౌశిక్, శ్రేయస్ తదితరులు పాల్గొన్నారు.గత రెండు దశాబ్దాలుగా యోగ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేస్తూ విశేష సేవలందిస్తున్న తోట సతీష్‌కు తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీధర్ రావు, కృపాకర్ మరియు సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్, కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

వుదయం



# ధర్మపురి గడ్డ అడ్లూరి అడ్డా

**ధర్మపురి, ఫిబ్రవరి 14 (వుదయం):**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ఓవైపు ధర్మపురి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసి యావత్ తెలంగాణ చూపు ధర్మపురి వైపు చూసేలా చేసింది. వరుస ఓటములు ఎదురైన తలవంచక కాంగ్రెస్ పార్టీ జెండా మోసి గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నమ్మిన బంటుగా, కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,ఐటీ పురపాలక శాఖ మంత్రి శ్రీధర్ బాబు శిష్యునిగా రాణిస్తూ ప్రభుత్వ విప్ గా మంత్రిగా అంచలంచలుగా ఎదిగి నేడు ధర్మపురి గడ్డ అడ్లూరి అడ్డా గా నిలిచి సరికొత్త అధ్యయనానికి నాంది పలికారు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, గత మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ నిలిచిన 15 వార్డులకు గాను 7 వార్డులు కైవసం చేసుకుని చైర్మన్ పీఠం అంచుల దాకా వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ముచ్చమటలు పట్టించారు మంత్రి అడ్లూరి అదే చదరంగంలోమంత్రి వ్యూహంతో నేడు"చేతి"కి చిక్కిన విజయం గా ధర్మపురి చరిత్ర లో కనీవినీ ఎరుగని విజయం సాధించారు.ప్రతి ఇంటికి నేనున్నానన్న భరోసా ఇచ్చిన మంత్రి ప్రజా ప్రభుత్వ పథకాలతో 100 శాతం పాస్.15కి 15 సీట్లు మంత్రి అడ్లూరి చారిత్రాత్మక క్లీన్ స్వీప్.నమ్మకం ఓటుగా మారితే ఫలితం ఇలానే ఉంటుంది. ప్రజల మధ్యే రాజకీయాలు ఫలితాల్లో శత శాతం మద్దత్తు.ధర్మపురి మున్సిపల్ రాజకీయా ల్లో కొత్త చరిత్ర నమోదైంది. మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్ నాయక త్వంలో అధికార పక్షం 15 వార్డు లకు గానూ 15 సీట్లను కైవసం చేసుకుని అప్రతిహత విజయం సాధించింది. ప్రత్యర్థులకు ఒక్క అవకాశం కూడా ఇవ్వకుండా శతశాతం ఫలితాలు సాధించడం విశేషం. ఈ ఫలితాలతో నియోజ కవర్గంలో తన తిరుగులేని ఆధిప త్యాన్ని మంత్రి మరోసారి నిరూపించారు.

**మంత్రి వ్యూహం తో "చేతి"కి చిక్కిన విజయం**
**ధర్మపురి చరిత్ర లో కనీవినీ ఎరుగని విజయం**
**ప్రతి ఇంటికి నేనున్నానన్న భరోసా ఇచ్చిన మంత్రి**
**ప్రజా ప్రభుత్వ పథకాలతో 100 శాతం పాస్...**
**15కి 15 సీట్లు మంత్రి అడ్లూరి చారిత్రాత్మక క్లీన్ స్వీప్**
**నమ్మకం ఓటుగా మారితే ఫలితం ఇలానే ఉంటుంది**
**ప్రజల మధ్యే రాజకీయాలు ఫలితాల్లో శత శాతం మద్దత్తు**

**ప్రజల మధ్యే రాజకీయాలు..**

సాధారణ రోజుల్లోనూ ప్రజల మధ్యే ఉండటం లక్ష్మణ్ శైలి. ధర్మపురిలోని ఆయన క్యాంప్ కార్యాలయం 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉంటుంది. సమస్య ఏదైనా నేరుగా మంత్రిని కలిసే అవకాశం కల్పించడంతో ప్రజల్లో నమ్మకం పెరిగింది.కార్యకర్తలను పేరుపేరు నా పలకరించడం, వారి కష్టాలను తన కష్టాలుగా భావించడం ఆయన ప్రత్యేకతగా మారింది. గతంలో రాజకీయ ఒడిదుడుకు లు వచ్చినప్పటికీ నియోజకవ ర్గాన్ని వీడకుండా ప్రజల మధ్యే ఉండటం ఈ విజయానికి బల మైందని స్థానికులు చెబుతు న్నారు.

**భక్తి , సేవా భావం కలయిక..**

ధర్మపురి నరసింహస్వామి పై అచంచల భక్తి, అయ్యప్ప స్వామి దీక్షలతో ఆధ్యాత్మికతను ఆచరిస్తూ లోకా సమస్తా సుఖినో భవంతు అనే సిద్ధాంతాన్ని మంత్రి పాటిస్తుంటారు.అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అనే ఆయన మాటలు ప్రజల్లో సానుభూతిని రేకెత్తించా యి.క్రమ బద్ధమైన వ్యూహం.. ఘన ఫలితంప్రతి ఇంటికీ చేరి ఓటర్లను అభ్యర్థించడం, కార్య కర్తల సమన్వయంతో క్షేత్రస్థాయిలో బలమైన వ్యవస్థను నిర్మించడం విజయానికి కారణమైంది. ఫలితంగా 15 వార్డుల్లోనూ ప్రత్యర్థులు చిత్తయ్యారు. మున్సిపల్ రాజకీయాల్లో ఇది అరుదైన ఘట్టమని విశ్లేషకుల అభిప్రాయం.

**ప్రజల నమ్మకమే నా బలం..**

ధర్మపురి అభివృద్ధే నా ధ్యేయం. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయ ను.ఈ గెలుపు ప్రతి కార్య కర్తది. ప్రతి ఓటరుది అని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

**ధర్మపురిలో 'లక్ష్మణ' విజయం..**

ధర్మపురిలో లక్ష్మణ విజయం కేవలం ఎన్నికల ఫలితం కాదు, ప్రజల విశ్వాసానికి లభించిన గౌరవమని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.



## గల్ఫ్ కార్మికుల సమస్యలపై సమావేశం




**ఖానాపూర్, ఫిబ్రవరి 14 (వుదయం విలేకరి)**

ఖానాపూర్ నియోజక వర్గం, ఓమాన్ శాఖ మస్కట్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో మస్కట్‌లో గల్ఫ్ కార్మికులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాలాజీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈసమావేశంలో కార్మికుల వీసా సమస్యలు, అత్యవసర పరిస్థితుల్లో సహాయం, మరణించిన కార్మికుల పార్థివ దేహాలను స్వదేశానికి పంపించే ప్రక్రియలో ఎదురయ్యే ఇబ్బందులు, చనిపోయిన కార్మికుల కుటుంబాలకు అందించే ఇన్సూరెన్స్ డబ్బులు కాలయాపన వంటి అంశాలపై చర్చించామని మస్కట్ కోఆర్డినేటర్లు తెలిపారు.అలాగే భారతీయ ఎంబసీ, ఒమాన్ పోలీస్ శాఖ మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ కార్మికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాలాజీ శ్రీనివాస్ కోఆర్డినేటర్లకు ఒమాన్ లేబర్ లా వివిధ సమస్యల అవగాహన కల్పించి ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.గల్ఫ్ కార్మికులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో ఓమన్ శాఖ అధ్యక్షులు జవుడల సత్తన్న, మస్కట్ శాఖ కోఆర్డినేటర్లు గోగు దేవరాజు, నగునూరు రాజు, పొన్నం శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

## నేడే లోకకల్యాణం

### వైభవంగా వీరబ్రహ్మేంద్ర స్వామి – గోవిందమాంబల కల్యాణ మహోత్సవం!"





**వెల్దండ ఫిబ్రవరి 14 (వు దయం ప్రతినిధి)**

హైదరాబాద్ శ్రీశైలం ప్రధాన రహదారిపై వెల్దండ మండల కేంద్రంలో గత 34 సంవత్సరాల క్రితం వెలసిన మదుపూరి కమలమ్మ నారాయణ, దంపతుల గ్రామస్తుల సహకారంతో వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ ,సీతా రామాంజనేయ స్వామి, శివాలయం నిర్మాణం చేపట్టారు అప్పటి నుండి దినదిన అభివృద్ధి చెందుతూ ప్రతినిత్యం సుదూర ప్రాంతాల నుండి దేవాలయంకి విచ్చేసి స్వామివారిని దర్శించుకొని తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు నేడు 34వ వార్షికోత్సవ సందర్భంగా స్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈ మేరకు ఉదయం పతాకవిష్కరణ, ప్రత్యేక అభిషేకాలు పూజలు, స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు అనంతరం ఉదయం 11 గంటలకు వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కళ్యాణోత్సవం గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడును అనంతరం అన్న ప్రసాద వితరణ గావింపబడును ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొననున్నారు బ్రహ్మోత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు

## నీలాద్రీశ్వరాలయ దేవస్థానంలో శివరాత్రి ఏర్పాట్లు

**సత్తుపల్లి ,ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి )**





ఖమ్మం జిల్లా పెనుబల్లి మండల పరిధిలోని నీలాద్రిశ్వర ఆలయ దేవస్థానంలో శివరాత్రి సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని ఆలయ చైర్మన్ చీకటి నరసింహారావు, ఈఓ మంత్రి ప్రగడ రజనీకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్, ఈవో మాట్లాడుతూ ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా పార్కింగ్, స్నానాల ఘట్టం క్యూ లైన్లు, మహా అన్నదాన కార్యక్రమం తదితర ఏర్పాట్లు చేశామన్నారు.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరారు. అదేవిధంగా ఆదివారం ఉదయం 10.00.గంటల నుండి మూలమంత్ర హోమములు, ఉదయం 11. 00.గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం, రాత్రి 9 గంటలకు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ మెంబర్లు భీమిరెడ్డి పావని శ్రీనివాస్ రెడ్డి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొందించడానికి దోహదపడతాయి



క్రియేషన్ క్లబ్ అధ్యక్షులు యన్నం శ్రీనివాస్ రెడ్డి

**వెల్దండ ఫిబ్రవరి 14 (వు దయం)**

క్రీడలు మానసిక ఉల్లాసం పెంపొందించడానికి దోహదపడతాయని వెల్దండ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు వై శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు శనివారం కల్వకుర్తి పట్టణంలో నిర్వహించిన ఉపాధ్యాయ క్రికెట్ పోటీల వెల్దండ స్కూల్ టీమ్ కి రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షుడు టీ షర్ట్స్ పంపిణీ చేశారుకార్య క్రమములో క్లబ్బు సెక్రటరీ పూరి శివ కుమార్ ,ఉప అధ్యక్షుడు పూరి రమేష్ ,వావిళ్ళ సంజీవ్ కుమార్ యెన్నం విజేందర్ రెడ్డి టీచర్స్ శ్రీనివాస్. రెడ్డి. వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ యువ నాయకుడికేనా?

### పట్టణ రాజకీయాల్లో ఉత్కంఠ... బుషిపాక వాసు పేరు పై జోరుగా చర్చలు

**చండూరు, ఫిబ్రవరి 14 ( వుదయం విలేఖరి):**






చండూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించి పుర పీఠాన్ని కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ విజయంతో పట్టణ రాజకీయాల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఇప్పటికే మున్సిపల్ చైర్‌పర్సన్‌గా కోడి శ్రీనివాసులు పేరు ఖరారైన నేపథ్యంలో, ఇప్పుడు అందరి దృష్టి వైస్ చైర్‌పర్సన్ పదవిపై నిలిచింది. ఈ పదవి యువ నాయకుడికే దక్కుతుందా అనే అంశంపై పట్టణ ప్రజల్లో విస్తృత చర్చ సాగుతోంది.ఈ నేపథ్యంలో గెలిచిన కౌన్సిలర్లలో రెండో వార్డుకు చెందిన యువ అభ్యర్థి బుషిపాక వాసు పేరు బలంగా వినిపిస్తోంది. అతి చిన్న వయసులోనే కౌన్సిలర్‌గా గెలుపొందిన వాసు, సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన యువ నాయకుడు కావడం విశేషం. అతని తల్లి గ్రామ పంచాయతీ స్లిపర్‌గా చేసి కుటుంబాన్ని పోషించిందని, ఎంతో కష్టపడి తనను చదివించిందని వాసు భావోద్వేగంగా పేర్కొన్నారు. పేదరికాన్ని జయించి ప్రజా సేవా రంగంలోకి అడుగుపెట్టిన వాసు, యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.రాజకీయ ప్రస్థానం విషయానికి వస్తే, బుషిపాక వాసు మొదట ఎమ్మార్పీఎస్ టౌన్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు నిర్వహించారు. సామాజిక అంశాలపై చురుకుగా స్పందిస్తూ ప్రజల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియ పట్టణ అధ్యక్షుడుగా పనిచేసి పార్టీ కార్యకలాపాల్లో చురుకైన పాత్ర పోషించారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన ప్రత్యేకంగా కృషి చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.తన విజయంలో కోడిగిరి బాబు, కోడి బ్రదర్స్ స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశీస్సులు కీలక పాత్ర పోషించాయని వాసు తెలిపారు. వారి మార్గదర్శకత్వం, అండదండలు ఉండటం వల్లే తాను వార్డ్ కౌన్సిలర్‌గా గెలుపొందానని కృతజ్ఞతలు తెలిపారు. అతి చిన్న వయసులో ప్రజలు తనపై నమ్మకం ఉంచి గెలిపించడంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని పేర్కొన్నారు.వైస్ చైర్‌పర్సన్ పదవి యువ నాయకుడికి ఇవ్వాలనే అభిప్రాయం పట్టణ ప్రజల్లో వ్యక్తమవుతోంది. యువతకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా పాలనలో కొత్త దృక్పథం వస్తుందని, పట్టణ అభివృద్ధికి కొత్త ఆలోచనలు, చురుకుదనం దోహదం చేస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. బుషిపాకా వాసు వంటి సామాన్య కుటుంబం నుంచి ఎదిగిన నాయకుడికి అవకాశం ఇస్తే సామాజిక సమతుల్యతకు కూడా దోహదం అవుతుందని కొందరు విశ్లేషిస్తున్నారు.ఈ విషయంపై వాసు స్పందిస్తూ, "నాకు ఏ పదవి వచ్చినా అది ప్రజల ఆశీస్సుల ఫలితం. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు, కోడిగిరి బాబు గారి అండదండలు ఉంటే ఏ బాధ్యతనైనా సమర్థంగా నిర్వహించగలను. నాకు పదవి కంటే ప్రజా సేవే ముఖ్యం" అని తెలిపారు. తన వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ అంతర్గత చర్చల అనంతరం వైస్ చైర్‌పర్సన్ పదవిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. యువ నాయకుడికి అవకాశం కల్పిస్తే చండూర్ మున్సిపాలిటీలో కొత్త రాజకీయ సంస్కృతి ఆవిర్భవించవచ్చని విశ్లేషకులు అంటున్నారు.మొత్తం మీద, చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ పదవిపై ఉత్కంఠ నెలకొన్న వేళ, యువ నాయకుడు బుషిపాక వాసు పేరు ప్రధానంగా వినిపించడం పట్టణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామంగా మారింది. పార్టీ నిర్ణయం ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

## సేవ్‌లాల్ మహారాజ్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

*మండల గిరిజన భవన్ అధ్యక్షుడు అజిత్ నాయక్*

**వెల్దండ , ఫిబ్రవరి 14 (వుదయం) :**

మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో నేడు వైభవంగా నిర్వహించే సంత సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని మండల గిరిజన భవన్ అధ్యక్షులు అజిత్ నాయక్ పిలుపునిచ్చారు నియోజక వర్గంలోని గిరిజన సోదరులందరూ కుటుంబ సమేతంగా పాల్గొనాలని పేర్కొన్నారు

## ఐదవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొండ్రెడ్డి మధు ఘన విజయం

**చండూరు, ఫిబ్రవరి 14 (వుదయం)**



చండూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐదవ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి కొండ్రెడ్డి మధు అద్భుత విజయాన్ని నమోదు చేశారు. మొత్తం 358 ఓట్ల అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ద్వారా ఆయన రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారారు. అతి చిన్న వయసులోనే పోటీకి దిగిన మధు, ఎటువంటి రాజకీయ అనుభవం లేకుండానే ప్రతిపక్ష పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి ఘనవిజయం సాధించడం విశేషంగా నిలిచింది.ఎన్నికల ఫలితాలు వెలువడగానే వార్డు వ్యాప్తంగా సంబరాలు వెల్లువెత్తాయి. బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో చేరుకుని మధుకు శుభాకాంక్షలు తెలిపారు. యువ నాయకుడిగా తనపై ప్రజలు ఉంచిన విశ్వాసానికి తాను కృతజ్ఞుడినని మధు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నాకు ఎటువంటి రాజకీయ అనుభవం లేకపోయినా ప్రజలు నన్ను నమ్మి ఇంతటి మెజారిటీతో గెలిపించడం చాలా ఆనందంగా ఉంది. నా ప్రత్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుంచి ఒక వ్యాపారవేత్త అధిక డబ్బులతో ప్రచారం చేసినా, ప్రజలు మాత్రం డబ్బుకు లొంగకుండా అభివృద్ధిని కోరుతూ నన్ను ఆశీర్వదించారు" అని తెలిపారు. తన గెలుపు ప్రజల విజయం అని, వార్డు ప్రజల ఆశీస్సులు, మద్దతే తన బలం అని ఆయన స్పష్టం చేశారు. తనను గెలిపించేందుకు సహకరించిన ప్రతి ఓటరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటానని, వార్డు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.యువ నాయకత్వానికి ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారనే దానికి ఈ ఫలితం నిదర్శనమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఐదవ వార్డు అభివృద్ధికి కొత్త దిశలో అడుగులు వేస్తానని,

పారదర్శక పాలన అందిస్తానని కొండ్రెడ్డి మధు పేర్కొన్నారు.





## తాగునీటి సమస్యకు చెక్..

### సర్పంచ్, ఉప సర్పంచ్ చొరవపై ప్రశంసలు

**మలహర్రావు (తాడిచెర్ల), ఫిబ్రవరి 14 ( వుదయం విలేఖరి):**

తాడిచెర్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 1వ వార్డులో గత కొన్నేళ్లుగా పీడిస్తున్న తాగునీటి సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందించిన సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు శనివారం ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి వార్డు ప్రజల కష్టాలను తీర్చారు.గత పాలకుల నిర్లక్ష్యం.. ప్రస్తుత పాలకుల చొరవ:1వ వార్డులో తాగునీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయంపై గతంలో పలుమార్లు అప్పటి పాలకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ప్రస్తుత సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజుల దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లగా, వారు యుద్ధ ప్రాతిపదికన స్పందించారు.*యుద్ధ ప్రాతిపదికన పరిష్కారం:*

శనివారం ఉదయాన్నే జీపీ (GP) సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన సర్పంచ్, ఉప సర్పంచ్.. నీటి సరఫరాకు ఆటంకంగా మారిన సాంకేతిక సమస్యను గుర్తించారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ సమస్యను గంటల వ్యవధిలోనే పరిష్కరించి, నీటి సరఫరాను పునరుద్ధరించారు.

*ప్రజల హర్షం:*

తమ గోడును ఆలకించి, ఏళ్ల నాటి సమస్యను చిటికెలో పరిష్కరించిన సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజులకు 1వ వార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాలకులు అంటే ఇలా ఉండాలని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బీజేపీలో గూటికి.. ఇండిపెండెంట్ కార్పొరేటర్లు



**కరీంనగర్, ఫిబ్రవరి 14 (వుదయం ప్రతినిధి):**

కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేసి గెలుపొందిన ఇద్దరు కార్పొరేటర్లు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. 17వ డివిజన్ కార్పొరేటర్ వేముల కవిత చంద్రశేఖర్, 39వ డివిజన్ కార్పొరేటర్ మాసం గణేశ్ శనివారం బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటించారు. వారిద్దరికీ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కాషాయ కండువా కప్పి బీజేపీ లోకి ఆహ్వానించారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే 1 ఇండిపెండెంట్, మరోక ఏ.ఐ.ఎఫ్.బీ కార్పొరేటర్ కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో బండి సంజయ్ సమక్షంలో పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. తాజాగా మరో ఇద్దరి చేరికతో బీజేపీ బలం 34కు చేరింది. ఎక్స్ అఫిషియో హోదాలో స్థానిక ఎంపీ బండి సంజయ్ కు కూడా ఒక ఓటు ఉంటున్నందున మొత్తం బీజేపీ బలం 35కు చేరింది. వీరు గాకుండా మరో ఆరుగురు కార్పొరేటర్లు బీజేపీ నేతలతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీకి మేయర్ పదవి దక్కడం ఖాయమైంది. దీనిని దృష్టిలో ఉంచుకున్న బీఆర్ఎస్, కాంగ్రెస్‌కు చెందిన కార్పొరేటర్లు, ఇండిపెండెంట్ కార్పొరేటర్లు బీజేపీలో చేరే అంశంపై తర్జన భర్జన పడుతున్నారు. కరీంనగర్ లో అభివృద్ధి పనుల కోసం కేంద్రం నుండి అధిక నిధులు వస్తుండటం, బీజేపీలో చేరితేనే తమ తమ డివిజన్ లో ఎక్కువ అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు మరింత దగ్గర కావొచ్చనే భావనతో బీజేపీ ముఖ్య నేతలతో మంతనాలు జరుపుతున్నారు. కాంగ్రెస్ గత రెండేళ్ల పాలనలో కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించక పోవడం,రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేక పోవడంbవంటి అంశాలను దృష్టిలో ఉంచుకున్న ఆయా కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరితే పెద్దగా ఒరిగేదేమీ ఉండదనే అభిప్రాయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో బీజేపీలో చేరే కార్పొరేటర్ల సంఖ్య అనూహ్యంగా పెరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి.

## నాయకుడిని కాదు మీ సేవకుడిని

*నాలుగో వార్డు కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి*




**నర్సంపేట , ఫిబ్రవరి 14 (వుదయం)**

నర్సంపేట మున్సిపాలిటీలో నాలుగో వార్డ్ నుండి ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ విజయాన్ని అందించిన నాలుగవ వార్డు ప్రజలందరికీ రుణపడి ఉంటానని నేను మీకు నాయకుడిని కాదు సేవకుడిని అంటూ భావోద్వేగంతో తన ఆనందాన్ని వెలిగించారు. నా విజయానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు శిరసువంచి నమస్కారం అంటూ తెలిపారు. వార్డు అభివృద్ధి కోసం నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడుతానని అధిక నిధులను తీసుకొచ్చి వార్డు అభివృద్ధికి తోడ్పడతానని తెలిపారు. రాజకీయాలకతీతంగా అందరం కలిసికట్టుగా వార్డు అభివృద్ధికి తోడ్పాడలని పిలుపునిచ్చారు.

## రేపటి ప్రజావాణి రద్దు

*కలెక్టర్ బి.యం.సంతోష్*

**గద్వాల ,ఫిబ్రవరి 14 (వుదయం)**



జోగులాంబ గద్వాల జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ఈనెల 16వ తేదీన (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఛైర్పర్సన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ప్రజావాణి కార్యక్రమాన్ని యథావిధిగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు, ఫిర్యాదుదారులు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## బైకు అదుపుతప్పి యువకుడు దుర్మరణం

**చెన్నారావుపేట , ఫిబ్రవరి 14 (వుదయం) :**

చెన్నారావుపేట మండల కేంద్రంలోని ఖాదర్ పేట్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదం నికి గురి అయిన యువకుడు మృతి ద్విచక్ర వాహనం అదుపుతప్పి రహదారి పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లింది ఈ ఘటన లో తీవ్రంగా గాయాలు పాలైన బాధితుడు అక్కడికక్కడే మృతి చెందాడు బాధితుడి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేస్తామన్న చెన్నారావుపేట పోలీస్ తెలిపారు

# వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి

## ప్రజలకు అందుబాటులో సెంట్రల్ బ్యాంక్ సేవలు

### సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ

**సెంట్రల్ బ్యాంక్ నూతన భవనంలో విధుల నిర్వహణ ప్రారంభం**

**నర్సంపేట, వుదయం**

సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ ఖాతాదారుల సేవలతో పాటు రైతుల పట్ల వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ స్పష్టం చేశారు. నర్సంపేట పట్టణంలో గల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ ను నూతన హంగులతో పట్టణంలోని అంగడి రోడ్డులో పూర్తిస్థాయిలో బ్రాంచ్ కార్యాలయాన్ని బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ అధ్యక్షతన సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ హైదరాబాద్ జోనల్ ముఖ్య అధికారి ధరమ్ సింగ్ నాయక్, వరంగల్ రీజినల్ ముఖ్య అధికారి కృష్ణ మోహన్, వరంగల్ జిల్లా నాబార్డు డిడిఎం టి.రవి, ఎంఎస్ఎం ఈ క్లస్టర్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ఏఎస్ కె శర్మలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం వ్యవసాయ రుణ వితరణ కార్యక్రమం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. అలాగే సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న సెంట్ అగ్రిగోల్డ్ లోన్, సెంట్ ఫుడ్ ప్రొడక్షన్ ప్లస్ రైస్ మిల్లు, సెంట్ జిఎస్టి,



సెంట్ తనాఖ వ్యాపారం రుణంతో పాటు వివిధ పథకాలపై రైతులకు, మహిళా సంఘాల ప్రతినిధులకు, వివిధ రకాల వ్యాపారస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ఉంటూ సేవలు అందించడమే మా లక్ష్యం అని అన్నారు. రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. రైతులు సామూహికంగా సెంటు కోల్డ్ స్టోరేజ్, సెంటు ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ వంటి పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. వ్యవసాయం కోసం విద్యుత్తును ఉపయోగించుకోకుండా ప్రైమ్ మినిస్టర్ కుసుమ యోజన సౌర శక్తి పథకం వలన రైతు అన్ని విధాల ఆర్థికంగా ఎదగచ్చని సూచించారు. సెంటు రైస్ మిల్లు ద్వారా అభివృద్ధి కోసం ఐదు కోట్ల నుండి 100 కోట్ల వరకు తక్కువ వడ్డీతో ఈ పథకం ప్రారంభించుకోవచ్చని సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ముంబై ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ రైతులకు సూచించి పలు పథకాలపై అవగాహన పెంచారు. ఈ కార్యక్రమంలో వరంగల్ రీజినల్ కార్యాలయం అధికారులు సాంబయ్య, రాజారాం,శ్రీకాంత్, నర్సంపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ తనుశ్రీ,సిబ్బంది ఉజ్మ,మౌనిక,సాదిక్, గోల్డ్ అప్రైజర్ వీరభద్రయ్యచారి తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు స్థానిక 22వ డివిజన్ సంభాని నగర్ ప్రాంతంలో జన శిక్షణ్ సంస్థాన్

**ఖమ్మం వుదయం**

నియోజకవర్గంనేడు స్థానిక 22వ డివిజన్ సంభాని నగర్ ప్రాంతంలో జన శిక్షణ్ సంస్థాన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ (టైలరింగ్, బ్యూటీషన్) నేర్చుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ అందించుటకు ముఖ్య అతిథిగా హాజరై, అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు, పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకన్న గారు, జిల్లా నాయకులు కమర్తపు మురళీ గారు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు గారు,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి గారు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారుఆధ్వ



ర్యంలో కుట్టు మిషన్ (టైలరింగ్, బ్యూటీషన్) నేర్చుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్ అందించుటకు ముఖ్య అతిథిగా హాజరై, అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్ గారు, పాల్గొన్న స్థానిక కార్పొరేటర్ చామకూరి వెంకన్న గారు, జిల్లా నాయకులు కమర్తపు మురళీ గారు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు గారు,నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగండ్ల దీపక్ చౌదరి గారు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సారపాక ప్రాంతం దినదినాభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరి పాత్ర ఉండాలి..

**సారపాక వుదయం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,బూర్గంపాడు మండలం, సారపాక గ్రామానికి చెందిన పగడాల మధుసూదన్ రెడ్డి, శ్రీవాణి దంపతుల సహస్ర రెడ్డి సిల్వర్ మెడల్ సాధించి ద్వితీయ స్థానంలో నిలిచినందున 14వ వార్డు మెంబర్ కొమరం సావిత్రి ఆధ్వర్యంలో సన్మానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ మరియు ఉప సర్పంచ్ కన్నె దారి రమేష్ హాజరైనారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కిషోర్ శివరాం నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రంగాలలో రాణిస్తున్న అన్ని వర్గాల వారిని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుతుందని అందులో భాగంగా సీఎం కప్ క్రీడలు కూడా రాష్ట్రవ్యాప్తంగా వివిధ విభాగాలలో నిర్వహిస్తూ ప్రతిభ ఆధారంగా గుర్తించి తగిన ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు



గత పాలకుల నిర్లక్ష్య కారణంగా సారపాక ప్రాంత క్రీడాకారులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు పాలకవర్గం ఏర్పడ్డ తర్వాత ప్రభుత్వం తరపున అందించాల్సిన సంక్షేమ పథకాలతో పాటు ప్రతి విభాగంలో తమ తోడ్పాటు ఉంటుందని అన్నారు. రాబోయే కాలంలో సారపాక ప్రాంతంలో క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయించి ప్రతి ఒక్కరికీ ఉన్నత శిఖరాలకు చేరే విధంగా ప్రోత్సహించునున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న పాలకవర్గం ప్రజలకు, క్రీడాకారులకు దూరంగా ఉండి వ్యక్తిగత స్వార్థంగా ఎదుగుదలను చూసుకున్నారే తప్ప సారపాక ప్రజల కోసం కానీ, వివిధ రంగాల వర్గాలకు చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సారపాక ప్రాంతం దినదిన అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరి పాత్ర ఉండే విధంగా ప్రయత్నిస్తున్నానని అన్నారు. తక్కువ సమయంలోనే అన్ని వర్గాల లోకి, అన్ని రంగాలలోకి తమ పాలకవర్గం సమన్వయంతో దూసుకు వెళ్తుందని అన్నారు .పగడాల సహస్ర రెడ్డి సారపాక ప్రాంత ప్రజానికానికి స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నందుకు అభినందించారు ఉప సర్పంచ్ కన్నదారి రమేష్ మాట్లాడుతూ చిన్న వయసులోనే తన ప్రతిభను కనబరుస్తూ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని అన్నారు. వారికోసం నా వంతుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మరియు తన పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రోత్సాహ బహుమతులు అందించనున్నట్లు తెలిపారు అనంతరం పగడాల సహస్ర రెడ్డి తల్లి దండ్రులయిన పగడాల మధుసూదన్ రెడ్డి, శ్రీవాణి, నాయనమ్మ దేవేంద్రమ్మ మరియు కరాటి మాస్టర్ కిరణ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సారపాక పట్టణ ప్రముఖులు శశిరెడ్డి , మాజీ ఎంపీటీసీ బాలి శ్రీహరి, 15వ వార్డు నెంబర్ కళ్యాణి, సారపాక ప్రజలు మల్లేష్ రెడ్డి,బొడ్డు నాగరాజు, శేఖర్, సాయి, ఏంపల్లి వెంకటరెడ్డి, సోనా, జరుపల వీరమ్మ, జ్యోతి, శాంత, సునీత ,అరుణ, చందు, సీతా ధనలక్ష్మి , శశిరేఖ, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్‌లో ధర్మపురి జెడ్‌పి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ రాష్ట్ర స్థాయికి ఎంపిక

**ధర్మపురి, వుదయం:**



హేమంత్



ముసుకు విశాల్



పాశ్వాన్ అక్షర



పోచంపల్లి కావ్య



రేండ్ల అక్షిత

ధర్మపురిలో సీఎం కప్ క్రీడల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ధర్మపురి విద్యార్థులు సత్తా చాటారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచి పతకాలు సాధిస్తూ రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత పొందారు.1000 మీటర్ల పరుగు పందెంలో రేండ్ల. అక్షిత ప్రథమ స్థానం దక్కించుకుంది. జావలిన్ త్రోలో ముసుకు విశాల్ మొదటి స్థానం సాధించి ఆకట్టుకున్నాడు. లాంగ్ జంప్‌లో గుడ్ల హేమంత్ ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు.షాట్‌పుట్ విభాగంలో పాశ్వాన్ అక్షర రెండో స్థానం సాధించింది. అండర్-18 జావలిన్ త్రో విభాగంలో పోచంపల్లి కావ్య ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటింది.ఈ ఐదుగురు విద్యార్థులు జిల్లా స్థాయిలో మెరిసి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ అటు కుల స్వప్న, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించి, రాష్ట్రస్థాయిలోనూ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అబ్బురపరిచిన యోగ విన్యాసాలు..సీఎం కప్ యోగ సెలక్షన్స్ విజేతలు

## జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

**వుదయం, సిద్దిపేట:**

యువజన క్రీడా శాఖ, సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని షిర్డీ సాయి బాబా టెంపుల్, హాల్లో నిర్వహించిన సీఎం కప్ యోగ సెలక్షన్స్ అండ్ కాంపిటీషన్స్ ఉత్సాహభరితంగా జరిగాయి. జిల్లా నలుమూలల నుంచి విద్యార్థులు, యువతీ యువకులు పాల్గొని ట్రెడిషనల్, ఆర్టిస్టిక్, రిథమిక్ విభాగాల్లో తమ ప్రతిభను చాటారు. బాలబాలికలు అద్భుత యోగ విన్యాసాలతో ప్రేక్షకులను అబ్బురపరిచారు.ప్రారంభ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట అశోక్ మాట్లాడుతూ యోగ సాధనకు దగ్గరగా ఉన్నవారు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా చదువులు, ఇతర రంగాల్లోనూ రాణిస్తారని పేర్కొన్నారు. యోగ సాధనకు దూరంగా ఉంటే రోగాలకు దగ్గరవుతారని హెచ్చరించారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయి సీఎం కప్ యోగా పోటీల్లో సిద్దిపేట జిల్లా నుంచి పాల్గొన్న మనీషా, సింధూరి బంగారు పతకాలు సాధించి రూ.20,000 చొప్పున నగదు బహుమతులు అందుకున్నారని, పూజిత తృతీయ స్థానం సాధించి రూ.10,000 గెలుచుకున్నారని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన మెలకువలు, నైపుణ్యాలు అందించి రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించేలా ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పుష్కరకాలంగా సిద్దిపేటలో అందిస్తున్న యోగ శిక్షణ ఫలితంగా పలువురు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో



మెరిసారని తెలిపారు. దేవస్థాన అధ్యక్షుడు గంద శ్రీనివాస్ పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించి రాష్ట్రస్థాయిలో గెలుపొందాలని ఆకాంక్షించారు. ప్రముఖ యోగ శిక్షకురాలు తోట సంధ్య మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించి రాష్ట్రస్థాయిలో మెడల్స్ సాధించేలా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ, ప్రముఖ యోగ శిక్షకుడు తోట సతీష్, యోగ న్యాయనిర్ణేతలు రాజకుమార్, గంగాపురం శ్రీనివాస్, బి.సంధ్య, కిషన్, శ్రీ ప్రసన్న, వ్యాయామ ఉపాధ్యాయులు రాధిక, రజిత, రజిని, యోగా అసోసియేషన్ సభ్యులు పల్లె సురేష్, వాసవి, అర్చన తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర సీఎం యోగ కప్ పోటీలకు ఎంపికైన వారు: ట్రెడిషనల్, ఆర్టిస్టిక్, రిథమిక్ విభాగాల్లో ప్రతిభ కనబర్చిన బాలబాలికలు రాష్ట్రస్థాయి సీఎం యోగ కప్ పోటీలకు ఎంపికయ్యారు. (ఎంపికైన వారి పేర్ల జాబితా అధికారికంగా విడుదల చేయబడింది.

# పాండిచ్చేరి యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందిన "నల్లగొండ రమేష్"

**తుంగతుర్తి (శాలిగౌరారం), వుదయం:**



చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య, ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో ప్రజలకు నిస్వార్థంతో సేవ చేసిన గుమ్మడి నరసయ్యతో పాటు నల్లగొండ జిల్లా, శాలిగౌరారం మండల పరిధిలోని అడ్లూరు గ్రామానికి చెందిన విద్యావేత్త, పెర్కకొండారం ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు నల్గొండ రమేష్ కు పాండిచ్చేరిలోని"జి ఎచ్ పి యూనివర్సిటీ" గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేయడం జరిగింది.ఈ ప్రత్యేక కార్యక్రమం వివిధ రంగాలలో ప్రతిభ, సేవ కనబరిచిన ప్రతిభావంతులను గుర్తించి ఒక వేదిక పైకి తీసుకు రావడంలో విశేషంగా నిలిచింది. అడ్లూరు గ్రామ వాసి అయిన నల్లగొండ రమేష్ కు గౌరవ డాక్టరేట్ పొందడం పట్ల గ్రామ ప్రజలు, స్నేహితులు, బంధువులు అభినందనలు తెలిపారు.

# జర్నలిస్టు కుటుంబానికి బియ్యం అందజేస్తున్న డబ్ల్యూ జె ఐ మండల ప్రెస్ క్లబ్ సభ్యులు

**కరీంనగర్, వుదయం:**



మండలంలోని చీమలకుంట పల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు విభూది వీరకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని డబ్ల్యూ జె ఐ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల ప్రెస్ క్లబ్ సభ్యులు శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు పాశం ఎల్లయ్య, ఓరగంటి సంపత్, పులి సంతోష్ గౌడ్, భీమనాది వెంకటేష్, వద్నాల తిరుపతి, జాలి నరేష్ రెడ్డి, నేరెళ్ల నరేష్ గౌడ్ గ్రామ సర్పంచ్ జంగిటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి గోదావరిలో గుర్తుతెలియని మృతదేహం కలకలం

**ధర్మపురి, వుదయం:**



ధర్మపురిలోని గోదావరి నదిలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృత దేహం కనిపించడంతో స్థానికంగా కలకలం రేగింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృత దేహాన్ని బయ టకు తీశారు.పోలీసుల వివరాల ప్రకారం మృతుడు సుమారు 45 నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వ్యక్తిగా గుర్తిం చారు. మృతుడి శరీరంపై నలుపు రంగు బనియన్, బ్రౌన్ రంగు షార్ట్ (ప్యూమా గుర్తులతో) ధరించి ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై ధర్మపురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించా రు.మృతుడి వివరాలు తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

# పదవ వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్ను సన్మానించిన బిసి నాయకులు

**నర్సంపేట, వుదయం**

బెదిరింపులను లెక్క చేయకుండా నర్సంపేట 10వ వార్డు జనరల్ స్థానంలో దళిత సామాజిక వర్గానికి చెందిన సిపిఎం కౌన్సిలర్ గా విజయం సాధించిన హనుమకొండ శ్రీధర్ ను బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జిల్లా ప్రధానకార్యదర్శి చింతకింది కుమారస్వామి శాలువా కప్పి సన్మానించారు. సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు, కోరబోయిన కుమారస్వామిలతో కలిసి నర్సంపేట సిపిఎం కార్యాలయంలో కుమారస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు నిజాయితీగా ఆలోచించి ఓట్లు వేసే వాతావరణం నేడు లేదన్నారు. ప్రజలు ఓట్లను నిజాయితీగా వేసే వీలు లేకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను మురికి కూపంగా మార్చేశారన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రజలతో నిత్యం కలుపుగోలుగా ఉంటూ ప్రజల దైనందిన సమస్యలతో ఉండే నాయకులను ప్రజలు ఖచ్చితంగా గెలిపిస్తారనేదానికి శ్రీధర్ ఎన్నికే నిదర్శనం అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచాకా అధికారంతో విర్రవీగుతూ బూతూలు మాట్లాడటం, బ్లాక్ మెయిల్, సెటిల్మెంట్ లు, భూకబ్జాదారులకు కొమ్ము కాయడం, బెదిరింపులకు పాల్పడటం రాష్ట్రంలో కొందరు ప్రజాప్రతినిధులకు ఫ్యాషన్ అయిపోయింద న్నారు. మున్సిపాలిటిలోకి నూతన ంగా అడుగు పెట్టే పాలకవర్గం హుందాతనంగా వ్యవహరించే లాగా శ్రీధర్ ఆదర్శంగా ఉండాలన్నారు. తన వార్డు మాత్రమే కాకుండా ఎక్కడ సమస్య ఉన్నా స్పందించాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగులతో మర్యాదతో మెలగతూనే ఉద్యోగులతో ప్రజల సమస్యల్ని పరిష్కరింప చేయాలన్నారు. ఈ సమావేశంలో నర్సయ్య, సుమన్, నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.



# నర్సంపేట మునిసిపల్ చైర్మన్ గా గౌడ్ ను నియమించాలి.. మోకుదెబ్బ రమేష్ గౌడ్ డిమాండ్

**నర్సంపేట, వుదయం**

నర్సంపేట నియోజకవర్గంలో బీసీ లో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని మునిసిపల్ చైర్మన్ పదవిగా నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొక్కిదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణ గౌడ సంఘ భవనంలో మోకుదెబ్బ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 వేలకు పైగా గౌడ కులస్తులన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అత్యధికముగా సర్పంచ్ లు గౌడ కులస్తులు ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మెజారిటీ గౌడ కులస్తులు కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా నిలవడం జరిగిందన్నారు.నియోజకవర్గ కేంద్ర మైన నర్సంపేట మునిసిపల్ చైర్మన్ గా గౌడ కులస్తుని నియమించడం వల్ల రాబోయే ఎంపిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గం మద్దతుతో మెజారిటీ స్థానాలు గెలుపుకు గౌడ సంఘం మద్దత్తు తెలుపుతుందన్నారు. ఈ నెల 16 న జరిగే నర్సం పేట మునిసిపల్ చైర్మన్ ఎన్నికలో గౌడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులుసొల్తీ సారయ్య గౌడ్, గండి లింగయ్య గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్, గోపగాని వెంకట్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జనగాం మల్లికార్జున్ గౌడ్, పుల్లూరి కుమార స్వామి గౌడ్, పోశాల రాజు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్యాల లాంటి అక్షరాలకు 'సౌత్ ఇండియా' గుర్తింపు

## కృష్ణవేణి స్కూల్ విద్యార్థులకు 'బెస్ట్ హ్యాండ్ రైటింగ్' అవార్డుల పంట

**మంథని, వుదయం**

అక్షరం అందంగా ఉంటేనే భావం స్పష్టంగా కనిపిస్తుంది. ఆ సూత్రాన్ని నమ్ముతూ రాతను ముత్యాల కోర్వలా తీర్చిదిద్దిన మంథని కృష్ణవేణి హైస్కూల్ విద్యార్థులు ప్రాంతీయ స్థాయిలో సత్తా చాటారు. ప్రతిష్టాత్మక అక్షర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ నిర్వహించిన పోటీల్లో వీరు సౌత్ ఇండియా బెస్ట్ హ్యాండ్ రైటింగ్ అవార్డులను కైవసం చేసుకున్నారు. ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలుహైదరాబాద్‌లో వైభవంగా జరిగిన ఈ అవార్డుల ప్రధానోత్సవంలో తెలంగాణ MLC ప్రొఫెసర్ కోదండరాం, ఎడ్యుకేషనల్ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ (IAS Retd.) ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విద్యార్థుల చేతిరాతను చూసి ముగ్ధులైన వారు.. విజేతలకు స్వయంగా అవార్డులను అందజేసి అభినందించారు.అవార్డులు అందుకున్న ప్రతిభావంతులు: ★ టి. పూజ శ్రీ ★ హాజీర ఫాతిమా ★ జె. కార్తీక ★ టి. ప్రణీత ★ జె. ఆరాధ్య ★ కే. ఆద్యపాఠశాలలో సంబరాలు:దక్షిణ భారత దేశ స్థాయిలో తమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల కృష్ణవేణి విద్యాసంస్థల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. డిజిటల్ యుగంలోనూ చేతిరాతకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను తల్లిదండ్రులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ విజయం మంథని గడ్డకు గర్వకారణమని పట్టణ ప్రజలు కొనియాడారు.



# మల్లారంలో మంచినీటి కష్టాలకు చెక్:

## బోర్ల మరమ్మత్తులు చేయించిన సర్పంచ్

**మథని, వుదయం**

వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా మంథని మండలం మల్లారం గ్రామంలో యుద్ధ ప్రాతిపదికన బోర్ల మరమ్మత్తులు చేపట్టారు. గ్రామ సర్పంచ్ పొట్ల లక్ష్మి ఆదేశాల మేరకు శనివారం గ్రామంలోని పాడైన మంచినీటి బోర్లకు మరమ్మత్తులు నిర్వహించారు.దగ్గరుండి పర్యవేక్షించిన శ్రీకాంత్సర్పంచ్ పొట్ల లక్ష్మి కుమారుడు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పొట్ల శ్రీకాంత్ ఈ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. గ్రామంలోని పలు వీధుల్లో మొరాయిస్తున్న బోర్లను గుర్తించి, వెంటనే టెక్నీషియన్లను పిలిపించి బాగు చేయించారు. తాగునీటి కోసం ప్రజలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులుచాలా రోజులుగా మంచినీటి బోర్ల సమస్యతో ఇబ్బందులు పడుతున్న తమకు, సర్పంచ్ చొరవ చూపి తక్షణమే మరమ్మత్తులు చేయించడం పట్ల మల్లారం గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. వేసవికి ముందే నీటి వనరులను సిద్ధం చేయడం వల్ల తాగునీటి ఇబ్బందులు తప్పుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.



# చెన్నారావుపేటలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల లో ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందజేసిన గ్రామ సర్పంచ్

**చెన్నారావుపేట, వుదయం**

చెన్నారావుపేట లోని జడ్పీ పి హెచ్ ఎస్. పాఠశాలలో తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, హెడ్ మాస్టర్ మరియు విద్యార్థుల విన్నపం మేరకు గ్రామ సర్పంచ్ శ్రీమతి కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి రూ.30,000 విలువైన వాటర్ ప్యూరిఫైయర్‌ను విరాళంగా అందజేశారు. పాఠశాలలో శుద్ధమైన మరియు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ ప్యూరిఫైయర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీని ద్వారా విద్యార్థులు ప్రతిరోజూ పరిశుభ్రమైన నీటిని పొందగలరని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ శ్రీమతి మానుపాటి పాపమ్మ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సర్పంచ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి మరియు విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని సర్పంచ్ తెలిపారు.



# కొర్రలు వర్సెస్ గోధుమ రవ్వ..

## మార్నింగ్ బ్రేక్‌ఫాస్ట్‌లో ఏది బెటర్..!

కొర్రలు అధిక ఫైబర్, కాల్షియం, ఐరన్ కలిగి బరువు తగ్గింపు, మధుమేహ నియంత్రణకు అద్భుతంగా పనిచేస్తాయి. గోధుమ రవ్వతో పోలిస్తే, కొర్రలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి, ఎముకలను బలపరుస్తాయి, రక్తహీనతను నివారిస్తాయి.



శక్తినిచ్చి, చర్మ ఆరోగ్యాన్ని కాపాడే కొర్రలు సంపూర్ణ ఆరోగ్యానికి ఉత్తమమైన ఎంపిక. కొర్రలు ఫైబర్ ఎక్కువగా ఉండి ఎక్కువసేపు ఆకలి రాకుండా చేస్తాయి. కొర్రలు కాల్షియం, ఐరన్, ఫైబర్, ప్రోటీన్, విటమిన్ ః కాంప్లెక్స్ వంటి పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఎముకలు, రక్తం, జీర్ణవ్యవస్థ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి.

కొర్రలలో అధిక మొత్తంలో కాల్షియం ఉంటుంది. ఇది ఎముకలు, దంతాల బలాన్ని పెంచుతుంది. ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. గోధుమ రవ్వ శరీరానికి శక్తినిచ్చే కార్బోహైడ్రేట్లను అందిస్తుంది. డైట్ లక్ష్యాన్ని బట్టి ఈ రెండింటినీ ఎంచుకోవాలి. శ్రమ ఎక్కువగా చేసే వారికి గోధుమ రవ్వ సరిపోతుంది. బరువు తగ్గే డైట్‌లో కొర్రలు ఐదు రెట్లు ఎక్కువగా పనిచేస్తాయి. బరువు తగ్గాలంటే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉన్న కొర్రలు ఎక్కువగా ఉపయోగపడతాయి. కొర్రలు కడుపుకు తేలికగా జీర్ణమవుతాయి. కొర్రలు మధుమేహ వ్యాధిగ్రస్తులకు చాలా ఉపయోగకరం. ఎందుకంటే, ఇందులో తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి., అంటే ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. జీర్ణక్రియ మెరుగుపడి మలబద్ధకం, గ్యాస్ లాంటి సమస్యలు తగ్గుతాయి. రక్తంలో షుగర్ లెవెల్స్ స్థిరంగా ఉండటానికి ఇది సహాయపడుతుంది. శరీరానికి కావాల్సిన శక్తి లభిస్తూ అలసట తగ్గుతుంది. కొన్ని రోజుల్లోనే గోధుమ రవ్వ రుచికి అలవాటు పడిపోతారు. కొర్రలలో ఉండే ఫైబర్ జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. గోధుమ రవ్వలో ఫైబర్ ఎక్కువగా ఉండటం వల్ల కడుపు ఎక్కువ సేపు నిండిన భావన కలుగుతుంది.కొర్రలలో ఐరన్ సమృద్ధిగా ఉంటుంది, ఇది రక్తహీనత (అనీమియా) నివారణకు సహాయపడుతుంది. ఇది రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుతుంది. కొర్రలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మరియు అమినో ఆమ్లాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇవి వృద్ధాప్య లక్షణాలను తగ్గించి, చర్మం ప్రకాశవంతంగా కనిపించేలా చేస్తాయి.

# చక్కని ఆరోగ్యం

## రోజుకో అరటిపండు తింటే..

శరీరంలో జరిగేది తెలిస్తే నోరెళ్లబెడతారు

తక్కువ ధరలో.. సామాన్యుడికి సైతం అందుబాటులో ఉండే అరటిపండు తింటే డాక్టర్‌కు దూరంగా ఉండవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. శరీరానికి అవసరమైన పోషకాలను అందించడంలో, ముఖ్యంగా జీర్ణవ్యవస్థను కాపాడటంలో అరటిపండును మించిన పండు లేదని పరిశోధనల్లో తేలింది. అందుకే దీనిని పొట్టకు అమృతం అని పిలుస్తారు. పోషకాల గని: ఒక అరటిపండును కేవలం చిరుతిండిగా చూడకూడదు. ఇది పోషకాల పవర్‌హౌస్. ఒక సాధారణ పరిమాణంలో ఉండే అరటిపండు సుమారు 105 కేలరీల శక్తిని అందిస్తుంది. ఇందులో 1.29 గ్రాముల ప్రోటీన్, 3.07 గ్రాముల ఫైబర్ ఉండటంతో పాటు విటమిన్ బి6, విటమిన్ సి పుష్కలంగా లభిస్తాయి. ముఖ్యంగా ఇందులో ఉండే 88.4 గ్రాముల నీటి శాతం శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. కొవ్వు శాతం దాదాపు శూన్యం కావడంతో బరువు తగ్గాలనుకునే వారు కూడా దీనిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు. జీర్ణవ్యవస్థకు ప్రాణవాయువు: అరటిపండు జీర్ణక్రియను మెరుగుపరచడంలో అద్భుతంగా పని చేస్తుంది. ఇందులో ఉండే రెసిస్టెన్స్ స్టార్చ్, ప్రీబయోటిక్ ఫైబర్ పేగులలోని మంచి బ్యాక్టీరియాకు ఆహారంగా మారుతాయి. దీనివల్ల జీర్ణవ్యవస్థ చురుగ్గా మారుతుంది. పచ్చి అరటిపండ్లలో ఉండే యాంటీ అల్సర్ గుణాలు కడుపులో గ్యాస్ సమస్యలను తగ్గించడమే కాకుండా కడుపు లోపలి పొరను రక్షిస్తాయి. తద్వారా అల్సర్లు, మలబద్ధకం వంటి సమస్యల నుండి శాశ్వత ఉపశమనం లభిస్తుంది. రక్తపోటు నియంత్రణలో మేటి: ప్రస్తుత ఒత్తిడితో కూడిన జీవితంలో రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. అరటిపండులో ఉండే పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది శరీరంలోని అదనపు సోడియం ప్రభావాన్ని తగ్గించి, రక్తనాళాల ద ఒత్తిడిని తగ్గిస్తుంది. రోజూ ఒక అరటిపండు తింటే గుండె ఆరోగ్యంగా ఉండటమే కాకుండా స్ట్రోక్ వంటి ప్రమాదాలు దరిచేరకుండా ఉంటాయి. తక్షణ శక్తి – ఒత్తిడి నివారణ: పని ఒత్తిడిలో ఉన్నప్పుడు లేదా వ్యాయామం చేసిన తర్వాత నీరసంగా అనిపిస్తే.. అరటి పండు ఒక ఇన్స్టంట్ ఎనర్జీ బూస్టర్‌లా పనిచేస్తుంది. ఇందులో ఉండే సహజ చక్కెరలు తక్షణ శక్తినిస్తాయి. అంతేకాకుండా దీనిలోని యాంటీఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి మెదడును ప్రశాంతంగా ఉంచుతాయి.



## చిన్న వయసులోనే పిల్లల్లో మానసిక సమస్యలు

### కారణం అదేనని అంటున్న నిపుణులు!



చిన్న వయసులోనే పిల్లలకు మొబైల్ ఫోన్లు ఇవ్వడం వల్ల వారి మానసిక, శారీరక అభివృద్ధి కుంటుపడుతుంది. కొంతమంది పిల్లలు ఈ మొబైల్ ఫోన్లకు ఎంతగా బానిసలయ్యారంటే తమ తల్లిదండ్రులతో కూడా సమయం గడపడం లేదు. వారి నుంచి మొబైల్ ఫోన్లను లాక్కుంటే తీవ్ర స్థాయిలో కోపం, అసహనం, మానసిక ఒత్తిడిని ప్రదర్శిస్తుంటారు. మొబైల్ ఫోన్లు, టీవీలు పిల్లల బాల్యాన్ని దోచుకుంటున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. నేటి కాలంలో పిల్లలు బయట ఆడుకునే బదులు టీవీ చూస్తూ, ఫోన్లు వాడుతూ సమయం గడుపుతున్నారు. ఇది వారి మానసిక ఆరోగ్యం, శారీరక అభివృద్ధిని ప్రత్యక్షంగా ప్రభావితం చేస్తోంది.న్యూరో కేర్ సెంటర్‌కు చెందిన డాక్టర్ జాలీ జైన్ గుప్తా మాట్లాడుతూ.. సాధారణంగానే నేటితరం తల్లిదండ్రులు తమ పిల్లలకు తగినంత సమయం ఇవ్వలేకపోతున్నారు. అంతేకాకుండా పిల్లలు అల్లరి చేయకుండా ప్రశాంతంగా ఉంచడానికి మొబైల్ ఫోన్లు, టీవీల ముందు కూర్చోబెడుతున్నారు. ఇది పిల్లల మానసిక సమతుల్యతను మరింత దిగజార్చుతుంది. అంతేకాకుండా వారి సామాజిక, శారీరక అభివృద్ధి కూడా కుంగిపోతుంది. ఆటలు, క్రీడలు వంటి సహజ కార్యకలాపాలు కూడా తగ్గుతున్నాయి. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలతో పాటు తమకు తాముగా కఠినమైన పరిమితులను ఏర్పరచుకోవడం వంటి కొన్ని చిట్కాలను పాటించడం మంచిదని అన్నారు. 2 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న పిల్లలను మొబైల్ ఫోన్లకు పూర్తిగా దూరంగా ఉంచాలి. వారికి వీడియో కాల్స్ చేయడానికి కూడా అనుమతించకూడదు. ఈ వయస్సులో స్క్రీన్ వాడకంవల్ల మెదడు అభివృద్ధిపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. 2 సంవత్సరాల కంటే ఎక్కువ వయసున్న పిల్లలకు స్క్రీన్ సమయం చాలా పరిమితం చేయాలి. చదవడానికి ఉపయోగించినప్పటికీ రోజుకు 15 నిమిషాల కంటే ఎక్కువ సమయం ఇవ్వకూడదు. వారిని ఆన్‌లైన్ గేమ్స్, వీడియోలు, రీల్స్‌కు దూరంగా ఉంచాలి. వీటన్నిటితో పాటు మొబైల్ ఫోన్లు ఉపయోగించే సమయాన్ని పరిమితం చేయాలి.

# అవిసె గింజలతో

## చెడు కొలెస్ట్రాల్‌కు చెక్..

ఆరోగ్యంగా ఉండాలని ఎన్నో రకాల విదేశీ ఆహార పదార్థాల కోసం వెతుకుతూ ఉంటాం. కానీ మన వంటగదిలోనే పోషకాల గని దాగి ఉందని చాలామందికి తెలియదు. అవే 'అవిసె గింజలు'. చూడటానికి చిన్నవిగా కనిపించినా, ఇవి చేసే మేలు మాత్రం అపారం. ముఖ్యంగా గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలోనూ, పెరుగుతున్న బరువును అదుపు చేయడంలోనూ ఇవి మ్యాజిక్‌లా పనిచేస్తాయి. నేటి కాలంలో ఒత్తిడి, సరిగ్గా లేని ఆహారపు అలవాట్ల వల్ల వచ్చే కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి సమస్యలకు అవిసె గింజలు ఒక సహజ సిద్ధమైన మందుగా ఉపయోగపడతాయి. అవిసె గింజల్లో ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇందులో ఉండే ఆల్ఫా లైనోలిక్ యాసిడ్ (ంఒం) గుండె కండరాలను బలపరచడమే కాకుండా, రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. దీనివల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాకుండా, వీటిలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉండటం వల్ల శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. తక్కువ క్యాలరీలు ఉండే ఈ గింజలను ప్రతిరోజూ ఒక చెంచా పొడి రూపంలో లేదా స్మూతీలలో కలుపుకొని తీసుకోవడం వల్ల గుండె పదిలంగా ఉంటుంది. మన శరీరంలో పేరుకుపోయే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో అవిసె గింజలు అద్భుతంగా పనిచేస్తాయని పలు పరిశోధనలు వెల్లడించాయి. ఇందులో ఉండే కరగని ఫైబర్ (పీచు పదార్థం) జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. దీర్ఘకాలిక మలబద్ధక సమస్యతో బాధపడేవారు ఒక గ్లాసు నీటిలో నానబెట్టిన అవిసె గింజలను తీసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఇది మెటబాలిజం రేటును పెంచి, శరీరాన్ని చురుకుగా ఉంచుతుంది. బీపీ లేదా హైపర్ టెన్షన్ తో సతమతమయ్యే వారు ప్రతిరోజూ అవిసె గింజలను తీసుకోవడం శ్రేయస్కరం. ఇది సిస్టోలిక్, డిస్టోలిక్ బ్లడ్ ప్రెషర్ రెండింటినీ అదుపులో ఉంచుతుంది. ఉదయం బ్రేక్ ఫాస్ట్ లో ఒక టేబుల్ స్పూన్ లేదా రాత్రి డిన్నర్ సమయంలో వీటిని ఆహారంతో పాటు తీసుకోవచ్చు. క్రమం తప్పకుండా వాడటం వల్ల రక్తపోటు సహజంగానే అదుపులోకి వస్తుంది. వెయిట్ లాస్ జర్నీలో ఉన్నవారికి అవిసె గింజలు ఒక ఉత్తమ ఆహారం. ఇందులో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల వీటిని తిన్న తర్వాత కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. దీనివల్ల పదే పదే ఆకలి వేయదు, తద్వారా అతిగా తినడం తగ్గుతుంది. బరువు నిర్వహణలో ఉన్నవారు సలాడ్లు, చపాతీలు లేదా యోగార్ట్ లో వీటి పొడిని వేసుకొని తీసుకోవచ్చు.షుగర్ వ్యాధితో బాధపడుతున్న వారికి, ముఖ్యంగా ప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి అవిసె గింజలు ఎంతో మేలు చేస్తాయి. వీటిని పొడి రూపంలో తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు హఠాత్తుగా పెరగకుండా ఉంటాయి. యోగార్ట్ లేదా పన్నీర్ వంటి ప్రోటీన్ ఆహారంతో కలిపి వీటిని తీసుకోవడం వల్ల ఇన్సులిన్ సున్నితత్వం పెరుగుతుంది. ఇందులో ఉండే లిగనన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు శరీర రోగనిరోధక శక్తిని కూడా పెంచుతాయి. అవిసె గింజలు మన ఆరోగ్యానికి ప్రకృతి ప్రసాదించిన వరం. అయితే వీటిని నేరుగా తినడం కంటే వేయించి లేదా పొడి చేసి తీసుకోవడం వల్ల పోషకాలు శరీరానికి మెరుగ్గా అందుతాయి. చపాతీ పిండిలో లేదా కూరల్లో కూడా వీటి పొడిని వాడుకోవచ్చు.



## ఈ మ్యాజిక్ డ్రింక్ తాగితే 30 రోజుల్లో పొట్ట కొవ్వుకు చెక్

బరువు తగ్గాలి అంటే గంటల తరబడి జిమ్‌లో కష్టపడాలి లేదా కడుపు మాడ్చుకుని కఠినమైన డైట్ పాటించాలి అని చాలామంది భయపడుతుంటారు. అయితే కేవలం వ్యాయామం, తక్కువ ఆహారం తీసుకోవడం వల్ల మాత్రమే బరువు తగ్గడం సాధ్యం కాదని నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలో పేరుకుపోయిన వ్యర్థాలను, విషతుల్యాలను ఎప్పటికప్పుడు బయటకు పంపడం కూడా అంతే ముఖ్యం. శరీరాన్ని లోపల నుంచి శుభ్రం చేయకపోతే రు ఎంత కష్టపడినా వెయిట్ లాస్ అనేది చాలా నెమ్మదిగా జరుగుతుంది. ఇక్కడే మనకు 'డిటాక్స్ డ్రింక్' ఎంతో సహాయపడుతుంది. బరువు తగ్గడంలో మెటబాలిజం (జీవక్రియ) పాత్ర చాలా కీలకం. ఈ డిటాక్స్ డ్రింక్ కోసం ఒక గ్లాస్ బాటిల్‌లో రెండు స్పూన్ల స్వచ్ఛమైన తేనె, అర నిమ్మకాయ రసం తీసుకోవాలి. తేనె మన శరీరానికి తక్షణ శక్తిని ఇస్తే, నిమ్మకాయలోని సి విటమిన్ కొవ్వును కరిగించడంలో అద్భుతంగా పనిచేస్తుంది. ఈ రెండింటి కలయిక వల్ల శరీరంలోని మెటబాలిజం రేటు పెరుగుతుంది. అంటే రు విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో కూడా క్యాలరీలు ఖర్చయ్యేలా ఈ పానీయం ప్రోత్సహిస్తుంది. ఈ డ్రింక్‌లో మరో ముఖ్యమైన పదార్థం 'చియా విత్తనాలు'. ముందుగా నానబెట్టిన ఒక స్పూన్ చియా విత్తనాలను ఈ పానీయంలో కలుపుకోవాలి. వీటిలో ఫైబర్ (పీచు పదార్థం) పుష్కలంగా ఉండటం వల్ల వీటిని తీసుకున్న తర్వాత పొట్ట నిండిన భావన కలుగుతుంది. దీనివల్ల అనవసరమైన సమయంలో ఆకలి వేయదు, తద్వారా రు జంక్ ఫుడ్ లేదా అధిక క్యాలరీలు ఉన్న ఆహారం తీసుకోకుండా ఉంటారు. బరువు తగ్గాలనుకునే వారికి అతిగా తినడం తగ్గించడమే అతిపెద్ద సవాలు.. ఆ సవాలును చియా విత్తనాలు సులభంగా అధిగమిస్తాయి.



పైన చెప్పుకున్న పదార్థాలన్నింటినీ ఒక గ్లాస్ బాటిల్‌లో వేసుకుని, అందులో కొద్దిగా పుదీనా ఆకులు లేదా పుదీనా నీళ్లు పోసుకోవాలి. పుదీనా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఈ డ్రింక్‌ను తయారు చేసుకున్న వెంటనే తాగకూడదు. కనీసం ఒక గంట పాటు అలాగే ఉంచాలి. అప్పుడే అందులోని పోషకాలన్నీ నీటిలోకి చేరుతాయి. ప్రతిరోజూ ఉదయాన్నే పరగడుపున ఈ డ్రింక్ తాగడం వల్ల ఫలితాలు ఇంకా వేగంగా ఉంటాయి. క్రమం తప్పకుండా 30 రోజుల పాటు ఈ డిటాక్స్ డ్రింక్ తీసుకుంటే శరీరంలో స్పష్టమైన మార్పులను గమనించవచ్చు. ముఖ్యంగా పొట్ట భాగంలో పేరుకుపోయిన మొండి కొవ్వు కరగడం మొదలవుతుంది. ఆకలి నియంత్రణలోకి వస్తుంది. శరీరం లోపల నుంచి శుభ్రపడటం వల్ల చర్మం కూడా కాంతివంతంగా మారుతుంది. అలసట తగ్గి రోజంతా ఉత్సాహంగా ఉంటారు. బరువు తగ్గడం అనేది ఒక నిరంతర పక్రియ. ఇలాంటి డిటాక్స్ డ్రింక్స్‌ను జీవనశైలిలో భాగం చేసుకోవడం వల్ల ఆరోగ్యకరమైన రీతిలో ఫిట్‌నెస్‌ను సాధించవచ్చు. అయితే దీనితో పాటు తగినంత నీరు తాగడం, నూనె పదార్థాలకు దూరంగా ఉండటం కూడా ముఖ్యమే.

## ఫిట్‌నెస్ అంటే ప్రాణమా..!

### బాడీ డీహైడ్రేట్ కాకుండా చేసే మ్యాజిక్

ఆరోగ్యకరమైన జీవనశైలిలో వ్యాయామం ఎంత ముఖ్యమో, దానికి తగిన పోషకాహారం అందించడం కూడా అంతే ముఖ్యం. చాలా మంది ఉదయాన్నే నిద్రలేవగానే ఏ తినకుండానే జిమ్‌కు లేదా రన్నింగ్‌కు వెళ్తుంటారు. ఖాళీ కడుపుతో వర్కవుట్ చేయడం వల్ల శరీరం త్వరగా అలసిపోవడమే కాకుండా, కండరాల పటుత్వం కూడా దెబ్బతినే అవకాశం ఉంది.కానీ వ్యాయామానికి ఒక 30 నుంచి 45 నిమిషాల ముందు ఏదైనా ఒక పండు తింటే శరీరానికి అందే శక్తి అద్భుతంగా ఉంటుంది. పండ్లలో ఉండే సహజ చక్కెరలు శరీరానికి తక్షణ ఇంధనాన్ని అందిస్తాయి. పండ్లలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి సహజ చక్కెరలు ఉంటాయి. ఇవి రక్తంలోకి త్వరగా చేరి మెదడుకు, కండరాలకు తక్షణ శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా అరటిపండు వంటి పండ్లు కార్బోహైడ్రేట్లకు నిలయాలు. ఇవి వ్యాయామం పూర్తయ్యే వరకు శక్తి స్థాయిలను పడిపోకుండా స్థిరంగా ఉంచుతాయి. దీనివల్ల మధ్యలోనే నీరసం రాకుండా రోజంతా ఉత్సాహంగా ఉండవచ్చు. బరువైన ఆహారం తిని వ్యాయామం చేయడం వల్ల కడుపులో అసౌకర్యం కలుగుతుంది. కానీ పండ్లు చాలా తేలికగా ఉండి, త్వరగా జీర్ణమవుతాయి. వీటిలోని ఫైబర్ నెమ్మదిగా శక్తిని విడుదల చేయడానికి సహాయపడుతుంది. దీనివల్ల వర్కవుట్ మధ్యలో ఆకలి వేయకుండా ఉండటమే కాకుండా, శరీరం చాలా తేలికగా అనిపిస్తుంది. వ్యాయామం చేసేటప్పుడు చెమట ద్వారా పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలను మన శరీరం కోల్పోతుంది. అరటిపండ్లు, నారింజ వంటి పండ్లలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఇది కండరాలు పట్టేయకుండా కాపాడుతుంది. అంతే కాకుండా గుండె స్పందనను క్రమబద్ధీకరించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి.బెర్రీలు, యాపిల్స్, ద్రాక్ష వంటి పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. వ్యాయామం చేసేటప్పుడు శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడి పెరుగుతుంది. పండ్లలోని పోషకాలు కణాల నష్టాన్ని నివారించి, కండరాలు త్వరగా కోలుకోవడానికి తోడ్పడతాయి. వ్యాయామం తర్వాత వచ్చే నొప్పులను తగ్గించడంలో ఇవి ఎంతో సహాయపడతాయి. పుచ్చకాయ, నారింజ, స్ట్రాబెర్రీ వంటి పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఉదయాన్నే వర్కవుట్ చేసేటప్పుడు శరీరం డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఇవి కాపాడతాయి. శరీరానికి అవసరమైన తేమను అందిస్తూనే వర్కవుట్ ఎఫెక్టివ్‌గా జరిగేలా చూస్తాయి. అరటిపండు బెస్ట్ ప్రీ–వర్కవుట్ ఫుడ్. ఇందులోని పొటాషియం కండరాల పని తీరును మెరుగుపరుస్తుంది. యాపిల్ లోని పీచు పదార్థం, సహజ చక్కెరలు రోజంతా స్థిరమైన శక్తిని ఇస్తాయి. నారింజ విటమిన్ సి, నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.



## వ్యాయామం చేయలేకపోతున్నారా?

ఈ రోజుల్లో వ్యాయామం చేయడం ప్రతి ఒక్కరికీ అవసరం. ముఖ్యంగా ఇల్లు, ఆఫీసు బాధ్యతలతో సతమతమయ్యే మహిళలు తప్పనిసరిగా కొంత సమయాన్ని ఇందుకోసం కేటాయించుకోవాలి. అయితే, చాలా గట్టి తీర్మానం చేసుకున్నా ఆచరణలో అమలు చేయలేకపోతారు చాలామంది. అలాంటివారిలో మీరూ ఉన్నారా? అయితే ఇలా చేసి చూడండి. వ్యాయామం చేయాలంటే పొద్దున్నే నిద్రలేవాలి. ఆలస్యంగా నిద్రపోయే అలవాటు ఉన్న చాలామందికి ఇది చాలా కష్టమైన పని. ఇంకొందరికేమో ఉదయాన్నే వంట చేయాలి. పిల్లల్ని స్కూలుకి పంపాలి... ఇలా బోలెడు పనులుంటాయి.



మీదీ అదే పరిస్థితా? అలాగని వర్కవుట్‌లకు దూరమైతే ఎలా? రోజులో కనీసం అరగంటైనా సమయం దొరుకుతుందేమో చూడండి. అప్పుడే కేటాయించుకోండి. ఇవేవీ కాదంటూ ఇంటి పనుల్లో భాగంగానే... ఏ పని చేస్తే ఎంత వ్యాయామ ఫలితం వస్తుందో చూసి దాన్ని ఒత్తిడితో కాకుండా మైండ్ ఫుల్‌గా చేయండి. ఆఫీసుకి వెళ్లేటప్పుడు మెట్లెక్కడం, తిరిగి వచ్చేటప్పుడు నడవడం బాగానే ఉంటుంది కానీ... అందుకు అవసరమైన శక్తి మీకుందో లేదో చూసుకోండి. లేదంటే మీ డైట్‌లో ప్రొటీన్ శాతం పెంచండి. అప్పుడే కేవలం అది ఆలోచనగా మారిపోకుండా ఎనర్జీతో ముందడుగు వేయగలరు. నిజానికి ఉదయం నిద్రలేస్తే చాలా సమస్యలు దూరమవుతాయి. ఇందుకోసం ముందు రోజు షెడ్యూల్‌ని కాస్త ముందుకు జరిపితే.... త్వరగా పడుకోగలరు. అలానే రోజూ మీరు ఆరింటికి నిద్రలేస్తుంటే... 5.30కే లేచి ఓ వారం రోజులు అలా టెర్రస్ మీదో, వీధి అరుగుమీదో కూర్చోండి. క్రమంగా శరీరం ఆ సమయానికి అలవాటు పడుతుంది. నెమ్మదిగా ఆ టైమ్‌ని కసరత్తుల కోసం ఉపయోగించుకోండి. అలానే పొద్దున్నే హడావుడీ, ఒత్తిడీ లేకుండా ఉండాలంటే... కొన్నిపనులు ముందు రోజు చేసి పెట్టుకుంటే చాలు. నిద్రలేచిన వెంటనే నడకకో, జిమ్‌కో నేరుగా వెళ్తున్నారా? దానివల్ల రోజూ వ్యాయామం చేయాలన్న ఆసక్తి తగ్గుతుంది. రాత్రంతా మీరు మంచినీళ్లు తాగకుండా ఉంటారు. దానివల్ల శరీరానికి డీహైడ్రేషన్ ఎదురవుతుంది. నిద్రలేచాక గ్లాసు మంచినీళ్లు తాగండి. చిన్నచిన్న స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయండి. ఇవన్నీ చేయడం మొదలుపెడితే...క్రమంగా వ్యాయామం చేయడానికి అలవాటు పడతారు.

## అతి వద్దు సుమీ!

అమ్మాయిలకు అందంపైనా, ఆరోగ్యంపైనా స్పృహ రోజు రోజుకీ పెరుగుతోంది. దీంతో తక్కువ సమయంలోనే బరువు తగ్గాలని కొందరు... దృఢంగా మారిపోవాలని మరికొందరు అతిగా వ్యాయామాలు చేస్తున్నారు. ఇలా చేస్తే ప్రయోజనాల సంగతి దేవుడెరుగు... దుష్ప్రభావాలు తప్పవంటున్నారు నిపుణులు. అది ఎలాంటి పరిస్థితికి దారితీస్తుందో తెలుసా? వ్యాయామం చేయడం వల్ల ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదలై ఒత్తిడి హార్మోన్లను తగ్గిస్తాయి. అయితే, మితిమీరి వర్కవుట్స్ చేయడం వల్ల కార్టిసాల్ అనే స్ట్రెస్ హార్మోన్ కూడా ఎక్కువగా విడుదలవుతుంది. దీంతో శరీరమే కాదు... మనసూ అలసిపోతుంది. కాబట్టి తీసుకునే ఆహారాన్ని బట్టి రోజూ 45 నిమిషాల నుంచి గంట వరకూ కసరత్తులకు కేటాయించుకుంటే సరిపోతుంది. అధిక వ్యాయామం వల్ల గ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు ఉత్పత్తి అవుతాయి. దీంతో కసరత్తులతో కరిగించిన కెలోరీలు కంటే ఎక్కువగా ఆహారం తీసుకునేలా చేస్తాయి. దీంతో నాజూగ్గా మారాలన్న లక్ష్యం పక్కకెళ్లి... మరింత బరువు పెరిగే ప్రమాదం ఉంది. మితంగా చేసే వ్యాయామం... హార్మోన్లను సమతుల్యం చేస్తుంది. అదే విశ్రాంతి లేకుండా అతిగా చేస్తే శరీరంపై ఒత్తిడి పెరిగి అవి హెచ్చుతగ్గులకు గురవుతాయి. ముఖ్యంగా కార్టిసాల్ ఎక్కువగా ఉత్పత్తి అయ్యి ఇతర హార్మోన్లను దెబ్బతీస్తుంది. ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ తగ్గుతాయి. నెలసరిని క్రమం తప్పిస్తాయి. భవిష్యత్తులో ఆస్టియోపోరోసిస్ వంటి వ్యాధుల బారిన పడేలానూ చేస్తాయి. కాబట్టి ఆ సమయం గంట దాటకుండా ఉంటే మేలు.



# ఇన్ఫోసిస్ ఉద్యోగులకు 85 శాతం బోనస్

భారత ఐటీ రంగం దిగ్గజం ఉద్యోగులకు గుడ్ న్యూస్ అందించింది. 2025–26 ఆర్థిక సంవత్సరంలోని మూడో త్రైమాసికానికి సంబంధించి ఉద్యోగులకు చెల్లించే పనితీరు ఆధారిత బోనస్‌ను సగటుగా 85 శాతంగా ప్రకటించింది. ఇది ఇటీవల త్రైమాసికాలతో పోలిస్తే అత్యధిక బోనస్‌గా నిలవడం గమనార్హంగా చెప్పుకోవచ్చు. ఈ బోనస్ మొత్తం ఉద్యోగులకు ఫిబ్రవరి నెల జీతంతో పాటు చెల్లించనున్నట్లు సంస్థ అంతర్గత సమాచారంలో పేర్కొంది. ఇటీవల కాలంలో ఐటీ రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ.. మాత్రం వ్యాపార పరంగా స్థిరమైన ప్రదర్శన చూపింది. ముఖ్యంగా కొత్త ఒప్పందాలు దక్కించుకోవడం, ప్రాజెక్టుల అమలు మెరుగ్గా సాగడం వంటివి ఈ బోనస్ పెంపుకు ప్రధాన కారణాలుగా పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. బోనస్ శాతం పెరగడం వల్ల ఉద్యోగుల మనోధైర్యం గణనీయంగా పెరిగిందని.. మార్కెట్‌లో టెక్నాలజీ షేర్లపై ఒత్తిడి ఉన్నా ఉద్యోగుల్లో మాత్రం సానుకూల భావన కనిపిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ త్రైమాసికంలో ఉద్యోగుల వ్యక్తిగత పనితీరు ఆధారంగా బోనస్ శాతాలు మారాయి. కొంతమంది ఉద్యోగులు 75 శాతం నుంచి 100 శాతం వరకు బోనస్ పొందినట్లు తెలిపారు. గత త్రైమాసికంతో పోలిస్తే సుమారు 10 నుంచి 15 శాతం వరకు ఎక్కువ బోనస్ దక్కిన సందర్భాలు కూడా ఉన్నాయి.




అత్యుత్తమ పనితీరు కనబరిచిన కొందరికి పూర్తిస్థాయి. అంటే 100 శాతం బోనస్ లభించడం విశేషం. గత కొన్ని త్రైమాసికాల్లో ఇంత అధిక స్థాయిలో బోనస్ ఇవ్వడం అరుదైన విషయమని ఉద్యోగులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం ఎని*నీబ*బలో సుమారు 3.2 లక్షల మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ బోనస్ నిర్ణయం ఇటీవల విడుదలైన ఉద్యోగుల పనితీరు రేటింగ్స్ తర్వాత రావడం గమనించదగ్గ అంశం. గత సంవత్సరం కూడా పనితీరు ఆధారంగా సంస్థ 5 శాతం నుంచి 8 శాతం వరకు జీత పెంపు ఇచ్చిన సంగతి ఉద్యోగుల్లో ఆశలు పెంచుతోంది. ఈసారి బోనస్ పెరగడానికి ప్రధాన కారణం కంపెనీ ఆర్థిక పనితీరు మెరుగ్గా ఉండటమే. ఆదాయ వృద్ధి అంచనాల్లో స్థిరత్వం, లాభాల్లో మెరుగుదల, అలాగే కీలక మార్కెట్ల నుంచి వచ్చిన ఆర్డర్లు సంస్థకు బలాన్నిచ్చాయి. జనవరిలో ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో కంపెనీ మేనేజ్‌మెంట్ కూడా భవిష్యత్తుపై సానుకూల దృక్పథాన్ని వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు ఇచ్చిన అధిక బోనస్ సంస్థ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోంది. బోనస్ పెరగడంతో పాటు, ఇప్పుడు ఉద్యోగులు తదుపరి దశగా జీతం పెంపుపై ఆశలు పెట్టుకున్నారు. కంపెనీ మానవ వనరుల విభాగం గతంలో నిర్వహించిన టౌన్‌హాల్ సమావేశాల్లో కూడా వేరియబుల్ పే మెరుగ్గా ఉంటుందన్న సంకేతాలు ఇచ్చింది.




# లీడ్ బ్యాంక్ పథకానికి కొత్త రూపు

ముంబయి: జిల్లా స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయం చేసేందుకు 1969లో ప్రవేశపెట్టిన లీడ్ బ్యాంక్ పథకం (ఎల్‌బీఎస్)లో మార్పులు చేయాలని ఆర్‌బీఐ ప్రతిపాదించింది. ఇందు కోసం కొన్ని నిబంధనలను సవరిస్తూ, శుక్రవారం ముసాయిదాను విడుదల చేసింది. బ్యాంకులు, ప్రభుత్వ విభాగాలు, ఇతర అభివృద్ధి సంస్థలను సమన్వయం చేస్తూ, ప్రాధాన్య రంగాలకు రుణ మంజూరును పెంచడం ఈ పథకం ప్రధాన లక్ష్యం. తాజా ప్రతిపాదనల ప్రకారం.. పథకం లక్ష్యాలు, నిర్మాణం, సభ్యత్వం, వివిధ వేదికల అజెండా, కీలకఅధికారుల బాధ్యతలు, రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ (ఎస్‌ఎల్‌బీసీ), లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ కార్యాలయాలను బలోపేతం చేయడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నారు. ప్రతి జిల్లాలోనూ ఒక వాణిజ్య బ్యాంకును లీడ్ బ్యాంక్‌గా ఆర్‌బీఐ నియమిస్తుంది. రాష్ట్రంలోని అన్ని బ్యాంకుల కార్యకలాపాలను ఎస్‌ఎల్‌బీసీ కన్వీనర్ బ్యాంకులు సమన్వయం చేస్తాయి. రుణా ల మంజూరులో ఎదురయ్యే సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో చర్చిస్తూ, బ్యాంకులకు అవసరమైన సహకారాన్ని అందిస్తాయి. ముఖ్యంగా రోడ్లు, డిజిటల్ కనెక్టివిటీ, శాంతిభద్రతలు, నిరంతర విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంతో సంప్రదింపులు నిర్వహిస్తూ, ప్రతిప్రాంతానికి బ్యాంకింగ్ సేవలు అందేలా చూడాలి. రుణ ప్రణాళికల రూపకల్పనలో క్షేత్రస్థాయి నుంచి పరిశీలించాలని ముసాయిదాలో పేర్కొన్నారు.




# ఫుడ్ డెలివరీ మార్కెట్‌లోకి అడుగు పెట్టిన ఫ్లిప్‌కార్ట్!

ఈ కామర్స్ విభాగంలో ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇచ్చి ముందంజలో ఉన్న ఫ్లిప్‌కార్ట్.. ఇప్పుడు ఫుడ్ డెలివరీ రంగంలో కూడా అడుగుపెట్టనుంది. అయితే, కంపెనీ నిజానికి ఎప్పుడు ఈ సేవను ప్రారంభించనుందో, జొమాటో స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ లీడర్లకు గట్టి పోటీ ఇచ్చగలదా అనే విషయాలు ఆసక్తి కలిగిస్తున్నాయి. వార్తల ప్రకారం, ఫ్లిప్‌కార్ట్ 2026 మే–జూన్ నాటికి బెంగళూరులో ప్రయోగాత్మకంగా ఫుడ్ డెలివరీ ప్రారంభించే అవకాశం ఉంది. ఆ తరువాత, 2026 చివరి లేదా 2027 ప్రారంభంలో దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా ఈ సర్వీస్ అందుబాటులోకి రానుందని అంచనా.వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ డెలివరీలోకి అడుగుపెట్టిన తర్వాత, జొమాటో స్విగ్గీ వంటి లీడర్లకు గట్టి పోటీగా మారే అవకాశం ఉంది. కంపెనీ మార్కెట్ విలువ 2025 ఆర్థిక సంవత్సరానికి 9 బిలియన్ డాలర్లుగా ఉండగా, 2030 నాటికి 25 బిలియన్ డాలర్ల వరకు చేరుతుందని అంచనా.ఫుడ్ డెలివరీ కోసం ఫ్లిప్‌కార్ట్ ఇప్పటికే ప్రత్యేక టీమ్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. గమనించదగ్గ విషయం ఏమిటంటే, రెండేళ్ల క్రితం ఫ్లిప్‌కార్ట్ ఓలా, పేటీఎం వంటి సంస్థలతో కలిసి ఔఆఅ ద్వారా ఫుడ్ డెలివరీ రంగంలోకి రావాలని యోచించినప్పటికీ, ఆ చర్చలు ముందుకు వెళ్లలేదు. ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ మళ్లీ తెరదకు వచ్చింది, కానీ ఫ్లిప్‌కార్ట్ నుండి ఇంకా అధి కారిక ప్రకటనలేదు.ప్రస్తుతం ఫుడ్ డెలివరీ కోసం మార్కెట్లో పలు ప్లేయర్లు ఉన్నా, జొమాటో స్విగ్గీ మాదిరిగానే సక్సెస్ సాధించలేకపోయారు. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ ప్రవేశించడం వల్ల ఫుడ్ డెలివరీ విభాగంలో ఎంత వరకు విజయం సాధించగలదో త్వరలోనే తెలుస్తుంది. ఇప్పటికే ఫ్లిప్‌కార్ట్ ఫుడ్ డెలివరీ వార్తలు బయటి వినిపించగానే, జొమాటో, స్విగ్గీ షేర్లలో కొద్దిగా తగ్గుదల కనిపించింది.




# జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్ ఆదాయం రూ.4,083 కోట్లు

జీఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్, డిసెంబరు త్రైమాసికంలో ఏకీకృత ఖాతాల ప్రకారం రూ.4,082.77 కోట్ల ఆదాయంపై రూ.173.96 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. 2024–25 ఇదే కాలంలో సంస్థ ఆదాయం




రూ.2,748.22 కోట్లు, నికర లాభం రూ.202.10 కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 9 నెలల కాలానికి ఆదాయం రూ.11,157.85 కోట్లు, నికర లాభం రూ.71.90 కోట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం మూడు త్రైమాసికాల్లో కలిపి రూ.7,859.20 కోట్ల ఆదాయం, నికర నష్టం రూ.564.24 కోట్లుగా ఉన్నాయి. నిర్వహణ పరంగా కంపెనీ పనితీరు మెరుగుపడిందని యాజమాన్యం పేర్కొంది. దిల్లీ, హైదరాబాద్ విమానాశ్రయాలకు సంబంధించి రాబోయే టారిఫ్ ఆర్డర్ల అమలుతో, భవిష్యత్తులో ఆదాయం, మార్జిన్లు మెరుగుపడతాయని కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది.

## కవాసకీ నింజాపై రూ. 2.50 లక్షల భారీ తగ్గింపు!



ఫిబ్రవరి 2026 నెలకు గానూ కవాసకీ ఇండియా తమ నింజా 650, నింజా 500, నింజా 300 వంటి ఎంపిక చేసిన మోడల్స్‌పై రూ.2.50లక్షల వరకు నగదు తగ్గింపుతో పాటు ఉచిత యాక్సెసరీలను అందిస్తోంది. ఇ20 ఇంధన నిబంధనలకు అనుగుణంగా లేని పాత స్టాక్‌ను క్లియర్ చేయడానికి ఈఆఫర్లు ఫిబ్రవరి 28 వరకు అందుబాటులో ఉన్నాయి. ఈ తగ్గింపులు ప్రీమియం బైక్స్‌ను యువతకు మరింత చేరువ చేసేందుకు ఉద్దేశించబడ్డాయి. ఆసక్తి ఉన్నవారు వెంటనే డీలర్‌ను సంప్రదించాలి.కవాసకీ అందిస్తున్న ఈ భారీ తగ్గింపులు అన్ని బైక్స్‌కు వర్తించవు. కేవలం ఎంపికచేసిన మోడల్స్ అయిన నింజా 650, నింజా 500 మరియు నింజా 300 వంటి పాపులర్ బైక్స్‌పై మాత్రమే ఈ ఆఫర్లు ఉన్నాయి. అయితే ఇక్కడ ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే, ఈ డిస్కౌంట్లు ప్రధానంగా పాత స్టాక్‌ను క్లియర్ చేయడానికి ఉద్దేశించినవి. ప్రస్తుతం మార్కెట్లోకి వస్తున్న ఇ20 ఇంధన నిబంధనలకు అనుగుణంగా లేని పాత మోడల్స్‌పై కంపెనీ ఈ భారీ తగ్గింపులను ఇస్తోంది.

# రిలయన్స్ చేతికి వెనెజువెలా చమురు!

వెనెజువెలా నుంచి ముడిచమురును నేరుగా కొనుగోలు చేయడానికి, అమెరికా నుంచి సాధారణ లైసెన్స్‌ను ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్‌ఐఎల్) పొందింది. ప్రపంచంలోనే, ఒకేచోట అతిపెద్ద రిఫైనింగ్ సముదాయాన్ని గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో కంపెనీ నిర్వహిస్తున్న ఆర్‌ఐఎల్, ఇందుకోసం భారీఎత్తున చమురు దిగుమతి చేసుకుంటూ ఉంటుంది. పాశ్చాత్య దేశాల ఆంక్షల నేపథ్యంలో, రష్యా నుంచి చమురు దిగుమతులను సంస్థ నిలిపేసిన సంగతి విదితమే. వెనెజువెలా నుంచి చమురు దిగుమతులు ప్రారంభమైతే, రిలయన్స్ రిఫైనింగ్ మార్జిన్లూ బలోపేతం కానున్నాయి. గత నెలలో వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను నిర్బంధంలోకి తీసుకున్న అమెరికా, ఆ దేశ ముడిచమురు పరిశ్రమపై ఆంక్షలను సడలించింది. ఇప్పటివరకు ట్రేడర్ల ద్వారా వెనెజువెలా చమురును విక్రయించడానికి అమెరికా అనుమతి ఇచ్చింది. ఇప్పుడు ఆర్‌ఐఎల్‌కు లభించిన సాధారణ లైసెన్స్ వల్ల, ఏదైనా సంస్థ వెలికితీసిన లేదా ఆధీనంలో ఉన్న చమురును నేరుగా కొనుగోలు చేసే అధికారం లభిస్తుంది. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో పాలనపై 2019–20లో అమెరికా ఆంక్షలు విధించింది. అప్పటివరకు వెనెజువెలా ముడిచమురును ఆర్‌ఐఎల్ కొనుగోలు చేసినా, అంతటితో ఆపేసింది. 2024లో తాత్కాలిక ఉపశమనం ఇవ్వడంతో, మళ్లీ చమురును కొనుగోలు చేసింది. ఈ ఏడాదిలో ట్రేడర్ల ద్వారా వెనెజువెలా విక్రయాలు ప్రారంభమయ్యాక.. అంతర్జాతీయ ట్రేడింగ్ సంస్థ విటోల్ నుంచి 2 మిలియన్ బ్యారెళ్లు కొనుగోలు చేయడానికి ఒప్పందం కుదుర్చుకుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ రంగ సంస్థలు ఐఓసీ, హెచ్‌పీసీఎల్ కూడా 2 మిలియన్ బ్యారెళ్లు కొనుగోలు చేశాయి. ఇందులో 5 లక్షల బ్యారెళ్ల చమురును విశాఖపట్నంలోని యూనిట్‌కు హెచ్‌పీసీఎల్ కేటాయించిందని సమాచారం.







## చెలరేగిన సాయితేజ..యూఎస్ఏ భారీ విక్టరీ




టీ20 వరల్డ్ కప్‌లో యూఎస్ఏ జట్టు భారీ విజయం సాధించింది. చెన్నయ్ వేదికగా నెదర్లాండ్స్‌ను ఎదుర్కొన్న ఈ జట్టు అదరగొట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన యూఎస్ఏకు కెప్టెన్ మోనాంక్ పటేల్ (36), షాయన్ జహంగీర్ (20) మంచి ఆరంభం అందించారు. సాయితేజ ముక్కమల్ల (79) హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు. చివర్లో శుభమ్ రాంజానే (48 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 196/6 పరుగుల భారీ స్కోరు చేసింది. నెదర్లాండ్స్ బౌలర్లలో బాస్ డి లీడ్ మూడు వికెట్లతో రాణించాడు. అనంతరం ఛేజింగ్‌కు దిగిన నెదర్లాండ్స ఏమాత్రం పోటీ ఇవ్వలేకపోయింది. బాస్ డి లీడ్ (23), కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్ (20) మాత్రమే కొంత పోరాటపటిమ కనబరిచారు. మిగతా వాళ్లంతా దారుణంగా విఫలమయ్యారు. దీంతో ఆ జట్టు 15.5 ఓవర్లలో 103 పరుగులకు ఆలౌట్ అయింది. అమెరికా బౌలర్లలో హర్మీత్ సింగ్ నాలుగు, షాడ్లీ వాన్ షాక్విక్ మూడు, మహమ్మద్ మొహ్సిన్ రెండు వికెట్లతో ఆకట్టుకున్నారు. యూఎస్ విజయంలో కీలక పాత్ర పోషించిన హర్మీత్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

# ఆసీస్‌పై జింబాబ్వే విజయం



టీ20 వరల్డ్ కప్ లో ఆస్ట్రేలియాకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. జింబాబ్వే జట్టు 23 పరుగుల తేడాతో సంచలన విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన జింబాబ్వే 20 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది. 170 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా, రెన్షా (65), మాక్స్ వెల్ (31) మినహా మిగిలిన బ్యాటర్స్ విఫలమవడంతో 19.3 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. జింబాబ్వే బౌలర్లు బ్లెస్సింగ్ ముజార్బాని (4 వికెట్లు), బ్రాడ్ ఎవాన్స్ (3 వికెట్లు) కీలక పాత్ర పోషించారు.జింబాబ్వే బ్యాటర్ బ్రియాన్ బెన్నెట్ 56 బంతుల్లో 64 పరుగులతో నాటౌట్ గా ఉన్నారు. ఇది టీ20 ప్రపంచ కప్‌లో అతని తొలి హాఫ్ సెంచరీ. తడివానాషే మరుమాణి, ర్యాన్ బర్ల్ కూడా తలా 35 రన్స్ చేశారు. చివర్లో కెప్టెన్ సికందర్ రజా 13 బంతుల్లో 25 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియా బౌలింగ్ లో మార్కస్ స్టోయినిస్, కామెరాన్ గ్రీన్ చెరో వికెట్ తీసుకున్నారు.

## టీ20 వరల్డ్ కప్‌లో ఐర్లాండ్ విధ్వంసం.. 'వరల్డ్ కప్' చరిత్రలో మరో రికార్డు

స్కోరు టీ20 వరల్డ్ కప్‌లో ఐర్లాండ్ జట్టు విధ్వంసం సృష్టించింది. గ్రూప్ స్టేజ్ లో భాగంగా శనివారం ఉదయం ఒమన్‌తో జరిగిన మ్యాచ్‌లో ఐర్లాండ్ బ్యాటర్లు రెచ్చిపోయారు.శ్రీలంకలోని




కొలంబో వేదికగా జరిగిన ఈ మ్యాచులో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 235 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఐర్లాండ్ కెప్టెన్ లోర్కాన్ టక్కర్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ముందుండి నడిపించారు. కేవలం 51 బంతుల్లోనే 10 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 94 పరుగులు చేసి అజేయంగా నిలిచారు. ఒకానొక దశలో వికెట్లు కోల్పోయి ఒత్తిడిలో ఉన్న జట్టును టక్కర్ తన అద్భుత బ్యాటింగ్‌తో ఆదుకోవడమే కాకుండా, ప్రత్యర్థి జట్టు ముందు భారీ లక్ష్యాన్ని ఉంచారు. ఈ మ్యాచ్ ప్రారంభంలో ఐర్లాండ్ బ్యాటర్లు తడబడినప్పటికీ, టక్కర్‌కు తోడుగా గారెత్ డెలానీ (56) మెరుపు అర్ధసెంచరీతో రాణించారు. దీంతో వీరిద్దరూ కలిసి ఐదో వికెట్‌కు వేగంగా పరుగులు జోడించడంతో ఐర్లాండ్ పటిష్ట స్థితికి చేరుకుంది. ఆఖరి ఓవర్లలో జార్జ్ డాక్రెల్ (35 నాటౌట్) కేవలం 9 బంతుల్లోనే 5 సిక్సర్లతో విరుచుకుపడటంతో ఐర్లాండ్ స్కోరు 230 దాటింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఐర్లాండ్‌కు ఇదే అత్యధిక స్కోరు కావడం విశేషం. కాగా మొత్తం టీ20 ప్రపంచ కప్ చరిత్రలోనే ఇదే రెండవ అత్యధిక స్కోరుగా రికార్డుల్లో నిలిచింది. 260 పరుగులతో శ్రీలంక మొదటి స్థానంలో కొనసాగుతోంది. ఈ మ్యాచులో ఒమన్ జట్టు విజయం సాధించాలంటే నిర్ణీత 20 ఓవర్లలో 236 పరుగులు చేయాల్సి ఉంది.

## పాకిస్తాన్‌తో మ్యాచ్.. భారత్‌కు బిగ్ రిలీఫ్

భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ కు సమయం దగ్గర పడుతోంది. మరికొన్ని గంటల్లోనే ఈ దాయాదుల మధ్య ఫైట్ జరగనుంది. ఆసియా కప్ 2025 సమయంలో ఇండియా అటు పాకిస్తాన్ రెండు జట్లు తలపడ్డాయి. మళ్లీ చాలా రోజుల తర్వాత టీ20 వరల్డ్ కప్ 2026 లో భారత్, పాకిస్తాన్ మధ్య ఫైట్ జరగనుంది. అసలు ముందుగా, భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ ఉండబోదని అందరూ అంచనా వేసుకున్నారు. బంగ్లాదేశ్ కారణం చూపి, భారత్ మ్యాచ్ ను బాయ్ కాట్ చేస్తామని హెచ్చరించింది పాకిస్తాన్ క్రికెట్ బోర్డు. ఈ తరుణంలోనే రంగంలోకి దిగిన ఐసీసీ, మ్యాటర్ సెటిల్ చేసింది. దీంతో భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ యథావిధంగా షెడ్యూల్ అయింది. కొలంబో వేదికగా జరగనున్న ఈ మ్యాచ్ కంటే ముందు భారత జట్టుకు బిగ్ రిలీఫ్ దక్కింది. నబియాతో మ్యాచ్ కు దూరమైన భారత ఓపెనర్ అభిషేక్ శర్మ కోలుకున్నట్లు తెలుస్తోంది. పాకిస్తాన్ తో జరిగే మ్యాచ్ కు అభిషేక్ శర్మ దూరమవుతాడని అందరూ టెన్షన్ పడ్డారు. తాజా సమాచారం ప్రకారం ఈ మ్యాచ్ కోసం అభిషేక్ శర్మ సిద్ధమయ్యాడని అంటున్నారు. ఇందులో భాగంగా భారత జట్టుతో పాటు శ్రీలంక చేరుకున్నాడట అభిషేక్ శర్మ. ఈ




మేరకు నేషనల్ డియాలో కథనాలు వస్తున్నాయి. ఈ లెక్కన ఇండియా వర్సెస్ పాకిస్తాన్ మధ్య జరిగే మ్యాచ్ కు అభిషేక్ శర్మ అందుబాటులో ఉంటాడని అంటున్నారు. దీంతో భారత అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. అభిషేక్ శర్మ జట్టులో ఉంటే కొండంత బలం అంటు న్నారు. సంజు శాంసన్ లాంటి ప్లేయర్ తో పాకిస్తాన్‌పై ఆడితే ఇండియా ఓడిపోయే ప్రమా దం ఉంటుందని కామెంట్స్ చేస్తున్నారు. ఇలాంటి నేపథ్యంలో అభిషేక్ శర్మ జట్టులోకి రావడం చాలా ప్లస్ అంటున్నారు. టీ20 ప్రపంచ కప్ టోర్నమెంట్ నేపథ్యంలో అభిషేక్ శర్మ అనారోగ్యం బారిన పడ్డాడు. అతడికి వైరల్ ఫీవర్ సోకడమే కాకుండా, తీవ్రమైన కడుపు నొప్పి కూడా చోటు చేసుకుందని వార్తలు వస్తున్నాయి. దీంతో అమెరికాతో జరిగిన మ్యాచ్ లో ఆడిన అభిషేక్ శర్మ, నబియా తో జరిగిన మ్యాచ్ కు దూరమయ్యాడు. ఆ సంద ర్భంగా ఆసుపత్రిలో ట్రీట్మెంట్ తీసుకున్నాడట అభిషేక్ శర్మ. దీంతో అభిమానులు అంద రూ టెన్షన్ పడ్డారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఫిబ్రవరి 15వ తేదీన మ్యాచ్ జరగనుంది.

# రాజస్థాన్ రాయల్స్ కొత్త బాస్ 'రియాన్ పరాగ్'..



ఐపీఎల్ చరిత్రలో అత్యంత ఆసక్తికరమైన మార్పులకు రాజస్థాన్ రాయల్స్ శ్రీకారం చుట్టింది. జట్టు నూతన సారథిగా యువ బ్యాటర్ రియాన్ పరాగ్‌ను నియమిస్తున్నట్లు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది.గత సీజన్‌లో సంజూ శాంసన్ గైర్హాజరీలో కొన్ని మ్యాచులకు విజయవంతంగా కెప్టెన్సీ వహించిన పరాగ్, ఇప్పుడు పూర్తిస్థాయిలో జట్టును నడిపించనున్నాడు. సోషల్ డియా వేదికగా ఈ విషయాన్ని వెల్లడించిన రాయల్స్ యాజమాన్యం, పరాగ్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని స్పష్టం చేసింది.ఈ సందర్భంగా రాజస్థాన్ రాయల్స్ ఒక ప్రత్యేకమైన పోస్టర్‌ను విడుదల చేసి గత స్మృతులను నెమరువేసుకుంది. దివంగత లెజెండ్ షేన్ వార్న్ నుంచి మొదలుకొని రాహుల్ ద్రవిడ్, షేన్ వాట్సన్, అజింక్యా రహానే, స్టీవ్ స్మిత్ మరియు సంజూ శాంసన్ వరకు జట్టును నడిపించిన దిగ్గజాల పేర్లను అందులో ప్రస్తావించింది. ఈ మహామహుల సరసన ఇప్పుడు రియాన్ పరాగ్ చేరడం విశేషం. పాత తరం అనుభవం నుంచి కొత్త తరం దూకుడు వరకు జట్టు ప్రయాణం సాగిన తీరును ఈ పోస్టర్ అద్దం పడుతోంది. గతేడాది వరకు జట్టుకు వెన్నుముకగా నిలిచిన సంజూ శాంసన్ నిష్క్రమణ అభిమానులను కొంత ఆశ్చర్యానికి గురిచేసింది. ట్రేడింగ్ విండోలో భాగంగా సంజూ శాంసన్ చెన్నై సూపర్ కింగ్స్ (అ*ఐ) జట్టులోకి వెళ్లడంతో రాజస్థాన్ కొత్త కెప్టెన్ కోసం అన్వేషణ మొదలుపెట్టింది. గత కొన్ని సీజన్లుగా నిలకడైన ప్రదర్శనతో పాటు, 2025 సీజన్‌లో తాత్కాలిక కెప్టెన్‌గా పరాగ్ చూపిన పరిణతి అతని వైపు మొగ్గు చూపేలా చేసింది. అస్సాం నుంచి వచ్చి ఐపీఎల్ జట్టుకు కెప్టెన్ కావడం పరాగ్ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోనుంది.రియాన్ పరాగ్ నియామకంతో రాజస్థాన్ రాయల్స్ ఒక కొత్త శకంలోకి అడుగుపెట్టినట్లయింది. యువ ఆటగాళ్లకు పెద్దపీట వేసే రాయల్స్ సిద్ధాంతానికి పరాగ్ ఎంపిక సరైన ఉదాహరణగా నిలుస్తుంది. మైదానంలో దూకుడుగా ఉండే పరాగ్, సీనియర్ ఆటగాళ్లను ఎలా సమన్వయం చేసుకుంటాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రాబోయే సీజన్‌లో తనదైన శైలిలో జట్టును ప్లే ఆఫ్స్‌కు చేర్చి, రెండోసారి ట్రోఫీని గెలవడమే లక్ష్యంగా పరాగ్ సేన బరిలోకి దిగనుంది.

## భారత్-పాక్ సమరానికి వరుణుడి సెగ..

ఎన్నో మలుపులు, మరెన్నో వివాదాల మధ్య ఎట్టకేలకు భారత్–పాక్ దేశాల మధ్య జరగనున్న హై–వోల్టేజ్ పోరుకు రంగం సిద్ధమైంది. క్రికెట్ అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఈ దాయాదుల పోరు ఎల్లుండి జరగాల్సి ఉంది.అయితే, మైదానంలో ఆటగాళ్ల మధ్య పోరు కంటే ముందు, ప్రకృతితో



పోరాటం చేయాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఈ ప్రతిష్టాత్మక మ్యాచ్‌కు ఆతిథ్యమిస్తున్న కొలంబో వేదికపై ప్రస్తుతం నీలినీడలు కమ్ముకున్నాయి.వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, మ్యాచ్ జరిగే సమయంలో కొలంబోలో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. అక్యూవెదర్ నివేదికల ప్రకారం, సాయంత్రం వేళ ఉరుములతో కూడిన వర్షం పడే అవకాశం 50 నుండి 65 శాతం వరకు ఉంటుందని అంచనా. గత కొన్ని రోజులుగా కొలంబోలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో, మైదానం పరిస్థితి ఎలా ఉంటుందోనన్న ఆందోళన నిర్వాహకుల్లోనూ, అటు అభిమానుల్లోనూ నెలకొంది.మరోవైపు, శ్రీలంక వాతావరణ విభాగం (ఎఠఅ) కూడా హెచ్చరికలు జారీ చేసింది. ఈ నెల 15వ తేదీ నాటికి ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయని వారు వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రోజుల్లో శ్రీలంకలో వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ అల్పపీడన ప్రభావం మ్యాచ్‌పై పడితే, కనీసం నిర్ణీత ఓవర్ల ఆట కూడా సాధ్యపడకపోవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.



# వుదయం సినిమా



# మరుపురాని మహా నటుడు!

**మరుపురాని నటుడు,నటనా నిఘంటువు ఎవరంటే తక్కువ అక్షరాలతో ఎస్వీయార్, కొంచెం పెద్దగా రంగారావు కాస్త బరువుగా తను చేసిన అన్ని పాత్రలు గుర్తు రావాలంటే పిలిచే పేరు ఎస్.వి.రంగారావు. తనుపోషించిన పౌరాణిక, జాన పద, చారిత్రక, సాంఘిక చిత్రాల్లోని పాత్రల ద్వారా స్వాభిమానం, అహంభావం, అమాయకత్వం, పొగరుమోతుతనం, నిర్లక్ష్యం, బోళాతనం, హాస్యం, శాంత స్వభావం వంటివి స్వచ్ఛమైన నటనతో చూపిన ఎస్.వి.ఆర్ మరుపురాని మనీషి.**



సినీనటుడుకావాలనెలా అనిపించిందంటే కృష్ణా జిల్లా నూజివీడులో 371918న ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరనాయుడు,లక్ష్మీనర్సాయమ్మ దంపతులకు పుట్టారు. బదిలీలవల్లమద్రాసులో ఎస్.ఎస్.ఎల్.సి వరకునాయనమ్మ దగ్గర చదువుకున్నారు. అక్కడ 15వ ఏట హిందూ హైస్కూల్లో మాంత్రికుని సహాయకుడిగా నటించి ప్రశంసలు పొందారు. అమ్మమ్మ ఏలూరు మకాంమార్చడంతో విశాఖలో ఇంటర్, కాకినాడలో బి.ఎస్.సి. చదివారు. అక్కడ యంగ్ మెన్స్ "హ్యాపీ క్లబ్ ప్రదర్శించే నాటకాల్లో పాల్గొంటూ వుండేవారు. అపుడే బి.ఎ.సుబ్బారావు, ఆది నారాయణ రావు, అంజమ్మ, రేలంగి తదితరులతో పరిచయం పెరిగింది. రంగస్థల నటుడుగా షేక్ స్పియర్ నాటకా ల్లోను, అందులోని షైలాక్ పాత్రతోను, సీజర్, ఆంటోని పాత్రల్లోను, ఖిల్జీ రాజ్య పతనంలో 'లోభి'గాను,స్ట్రీట్ సింగర్ తదితర నాటకాల్లో అమోఘమైన గుర్తింపు వచ్చింది సామర్ల వెంకట రంగారావుకి. క్రీడాకారునిగా గుర్తింపు వుంది. ఎం.ఎస్.సి. చదువుదామనుకుని కొందరి సలహాతో ఫైర్ ఆఫీసర్‌గా బందరు, విజయనగరంలలోపనిచేశారు.ఆటైమ్‌లో బంధువు బి.వి రామానందం తన దర్శకత్వంలో రూపొందించే 'వరూధిని' చిత్రంలో హీరోగా అవకాశం వచ్చింది. ఉద్యోగం మానేసి సేలం వెళ్లారు.హీరోగా నటించిన తొలి చిత్రం 'వరూధిని' 1966లో ఫ్లాప్ కావటంతో తదుపరి చిత్రాల్లో వేషాలకు ప్రయత్నించి అనేక అవమానాలను, సూటిపోటి మాటలను, హేళనలను చవి చూసి నిరాశ చెందారు. ఇక అక్కడ వుండలేక జెంషెడ్ పూర్ వెళ్లి టాటా కంపెనీ ఉద్యోగిగా మారి,నాటకాల్లోనటించేవారు.ఏలూరు మరదలు లీలావతితో 1947 లో పెళ్లి అయింది. మళ్లీ సినీ ప్రయత్నాల్లో చేదు అనుభవాలయినా పట్టు వీడలేదు. మిత్రుడు బి.ఎ.సుబ్బారావు 'పల్లెటూరి పిల్ల'లో విలన్ అవకాశమిస్తే మద్రాసుకు బయల్దేరుతుంటే తండ్రి మరణించారు. చివరకు 'పల్లెటూరి పిల్ల'లో చిన్న వేషం లభించింది. తరువాత 'షావుకారు' చిత్రంలోని సున్నడి రంగడు పాత్రలో (వెరైటీ రౌడీయిజం చూపి)గుర్తింపు తెచ్చుకున్నారు.కె.వి.రెడ్డి సూచనలు పాటించి 'పాతాళ భైరవి' లో మాంత్రికుడుగా రికార్డు నెలకొల్పారు. షావుకారు, పాతాళభైరవి చిత్రాల తర్వాత ఎస్.వి.రంగారావు పేరు ఇటుతెలుగు, అటు తమిళ చిత్ర సీమల్లో మారు మోగింది. ఇక అప్పటి నుంచి చిత్రచిత్రానికి,పాత్ర పాత్రకీ వైవిధ్యం, విలక్షణత్వం చూపడం కోసం ప్రతిభకు సాన పెట్టసాగారు ఎస్వీఆర్.చేసిన, చేస్తున్న పాత్రల ప్రభావమో, వేషాల ప్రయత్నం లోని చేదు అనుభవాల ఫలితమో ఇంటి వాతా వరణం వల్లన పరిశీలనాత్మక దృష్టి కారణమో గాని ఆయన వ్యవహార శైలిలో అభిజాత్యం, పౌరుషం, లెక్కచేయనితనం, మొండిదనం, స్వాభిమానం, అహంభావం, నిర్లక్ష్యం, కోపం, బోళాతనం,జాలి, శాంతం, సహాయం చేయడం నిజజీవితంలోనూచోటుచేసుకున్నాయి.

మాయాబజార్‌లో ఘటోత్కచునిగా, 'భక్త ప్రహ్లాద'లో హిరణ్యకశపునిగా, నర్తనశాలలో కీచకునిగా, శ్రీకృష్ణ లీలలు, యశోద కృష్ణలో కంసుడుగా మెప్పించారు. 'సతీ సావిత్రి'లో యముడిగా, హరిశ్చంద్రలో హరిశ్చంద్రునిగా, 'అనార్కలి'లో అక్బరుగా, మహాకవి కాళిదాసు'లో భోజ మహారాజుగా పేరు తెచ్చుకున్నారు. రౌడీ పాత్రలు పోషించిన 'మొనగాళ్లకు మొనగాడు, కత్తుల రత్తయ్య, జగత్ కిలాడీలు, జగత్ జెట్టీలు'లో అద్భుత ప్రతిభ చూపారు. 'మిస్సమ్మ, అప్పుచేసి పప్పుకూడు, ఆత్మ బంధువు,ఆడబ్రతుకు, లక్ష్మి నివాసం, సుఖదుఃఖాలు, నాదీ ఆడ జన్మే, చదరంగం, గుండమ్మకథ, బాంధవ్యాలు, పండంటి కాపురం, తాత మనవడు, సంబరాల రాంబాబు, దసరా బుల్లోడు, దేవుడు చేసిన మనుషులు, అందరూ దొంగలే' వంటి సాంఘిక చిత్రాల్లో అనితర సాధ్యమైన పాత్రల్లో మెప్పించారు. బొబ్బిలి యుద్ధంలో తాండ్ర పాపారాయుడుని మరిచిపోగలరా! మోహినీ భస్మాసురలో భస్మాసురుని నటన, పద్మినితో చేసిననాట్యంమరు పురానిదే. 'పాండవ వన వాసం'లోఈయనదుర్యోధనుడు, ఎన్టీఆర్ భీముడు. వస్త్రాపహరణం తర్వాత ఎన్టీఆర్ ఆవేశంగా పద్యం చెబితే విని తన ధోరణిలో "ప్ఛ్" అని ఎస్వీఆర్ అన్నారు.ఎన్.టి.ఆర్ ని ఎగతాళిచేసినట్టు అందరూ గ్రహిస్తారు. ఈ ప్రమాదం గుర్తించిన ఎగ్జిక్యూటివ్ నిర్మాత పర్వతనేని గంగాధరరావు షాట్ అవగానే సూచాయిగా విషయం చెప్పి, తదుపరి షాట్‌లో రియాక్షన్ తగ్గించమని చెప్పారు.ఎస్వీఆర్ కోపంగా చూడగానే చిరునవ్వు చిందిస్తూ చూపుడు వేలు మాత్రం పైకెత్తి చూపారు. చిత్రీ కరణలో ఎస్.వి.ఆర్ మార్పు చేయలేదు. అదే షాట్ మూడవ టేక్ ప్రారంభించారు. 'షాట్ రెడీ టేక్ త్రీ' అంటుంటే ఎస్.వి.ఆర్.కి ఎదురుగా దూరంగా నిలబడి రెండు వేళ్లు చూపారు గంగా ధర రావు. అది చూసి కళ్లెగరేసి, మార్పు చేసి నటించారాయన. ఇందులో కిటుకు ఏంటంటే మొదట ఫారిన్ విస్కీ బాటిల్ ఒకటి ఇస్తానన డం నచ్చక, రెండు వేళ్లు చూపగానే రెండు ఫారిన్ విస్కీబాటిల్స్ ఇవ్వడానికి నిర్ణయన్న మాట.'రేచుక్క పగటి చుక్క' చిత్రంలోఎస్వీఆర్ రాజు. ఆ వేషంలో అట్టహాసంగా రాజసభకు మేకప్ రూమ్‌లో అన్నీ ధరించి బయల్దేరారు. భుజాల మీంచి నడుం మీదుగా కాళ్ల కిందకు దాటిపోయే హూడ్ (పొడవైన వస్త్రం) తగిలిం చమన్నారు."ఇప్పుడయితే నలిగిపోతుంది. షూటింగ్ స్పాట్‌లో అది పెడతారు మీరిలాగే వచ్చేయండి" అన్నారు ప్రొడక్షన్ మేనేజర్ తరువాత నిర్మాత అయి, విలన్ గానూ నటించిన అట్లూరి పుండరీకాక్షయ్య. "నెవర్.నో.నేను రాజును సకల అలంకారాలతో వెళ్లాల్సిందే. హూడ్ లేకుండా రాజు నడవరు. నలగకుండా పాడవకుండా ఎత్తి పట్టుకోండి. రాజులు తమ బట్టలు తాము మోస్తారా!" అనేసి స్రరున బయల్దేరారు.హూడ్ పాడవ కుండా పుండరీకాక్షయ్య నానా తంటాలు పడుతూ స్పాట్ వరకూ మోశారు. 'తాత మనవడు' లో దర్శకుడు దాసరి నారాయణ రావు రాసిన డైలాగ్స్ చెప్పడం ఇష్టం లేక మార్చాలన్నారు. దాసరి కుదరదన్నారు. ఎస్వీఆర్ కోపంగా కారెక్కి వెళ్లిపోయారు. అప్పటికే చాలా లేటైతే ఎలాగో ఒప్పించి రప్పించిన నిర్మాత కె. రాఘవకు కోపమొచ్చి ఎస్వీఆర్ ని బ్రతిమాలడానికి వెళ్లారు. ఏదో ఆలోచనతో తనే తిరిగొచ్చి అవే డైలాగ్స్ ఇంకా ఇంకా బాగా చెప్పి నువ్వు సూపర్ డైరక్టర్ అవుతావని ఆశీర్వదించారు. మంచి నిర్మాతలు, దెబ్బతిన్న నిర్మాతలు పారితోషకం సరిగా ఇవ్వకపోయినా, కొంత ఎగ్గొట్టినా పట్టించుకునే వారు కాదు. కానీ భార్యకన్నీ లెక్కలే. విషయం ఆవిడకు తెలిసిందని తను గ్రహించే వారు. అలా ఇంకో చిత్ర నిర్మాత ఆర్థిక దుస్థితిలోవుండికాల్షీట్ల కోసంవచ్చారు. అప్పటికే మహారథితో మాట్లాడుతున్నారు ఎస్.వి.ఆర్. ఇవి చాటుమాటుగా వినేది భార్య. నిర్మాత డి.ఎల్. నారాయణ కాల్షీట్లు కోసం అడగగానే 'ముందు డబ్బు తెండి మీరు దెబ్బతింటే మేం నష్టపోవాలా?డబ్బు తెస్తేనే డేట్స్. ఇప్పుడు వెళ్లిపోవాల్సిందే'అని గట్టిగా అంటూ కన్ను గీటారు. భార్య ఆ తరువాత లోపలికి వెళ్లగానే చిన్నగా"షెడ్యూల్ వేసుకు చెప్పండి. వచ్చేస్తా. అడ్వాన్స్ గిడ్వాన్స్ వద్దులే" అన్నారు. ఎస్వీఆర్.ఇలాటివి అనేకం.

తమిళులకు ఆయన తమిళుడే! సుమారు 88 చిత్రాల్లో నటించి తమిళనాట మన్ననలు పొందారు. కన్నడంలో 2, మలయాళంలో 3, హిందీభాషలో 3 చిత్రాల్లో నటించారు. ఎస్.వి.ఆర్. దర్శకత్వం వహించిన చదరంగం, బాంధవ్యాలు చక్కని చిత్రాలే! ఇవి నంది అవార్డులు గెలుచుకున్నాయి. 1871974న మద్రాసులో మృతి చెందారు.



- ఎ.ఎస్.ఆర్. కేశవరావు
సెల్: 9989235320

## కపుల్ ఫ్రెండ్లీ మూవీకి ప్రభాస్ ప్రశంస



సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన కపుల్ ఫ్రెండ్లీ మూవీ ప్రేక్షకుల ముందుకొచ్చి మంచి విజయాన్ని సాధించింది. ఈ సినిమా పై ప్రశంసలు కురిపిస్తూ ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ చేశారు రెబల్ స్టార్ ప్రభాస్. తనకు వర్షం సినిమాలా, సంతోష్ శోభన్ కు కపుల్ ఫ్రెండ్లీ గుర్తుండిపోయే మూవీ అవుతుందని ప్రభాస్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇదొక లవ్లీ బ్యూటిఫుల్ ఫిలిం అని, ఈ చిత్రాన్ని చూడటాన్ని ఎంజాయ్ చేశానంటూ ప్రభాస్ తెలిపారు. సంతోష్, మానస జోడీ అద్భుతంగా ఉందని, అశ్విన్ ఎంతో ప్రతిభావంతంగా సినిమాను తెరకెక్కించారని ప్రభాస్ ప్రశంసించారు. ఇలాంటి మంచి కథలను తెరపైకి తీసుకొచ్చిన కో ప్రొడ్యూసర్ అజయ్, యూవీ క్రియేషన్స్ కు ప్రభాస్ శుభాకాంక్షలు తెలిపారు. కపుల్ ఫ్రెండ్లీ మూవీని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజయ్ కుమార్ రాజు. పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. దర్శకుడు అశ్విన్ చంద్రశేఖర్ రూపొందించారు. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో డిస్ట్రిబ్యూట్ చేశారు.

## క్వీన్ టైటిల్ గ్లింప్స్ రిలీజ్

ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ యామినీ ఈఆర్ ను హీరోయిన్ గా పరిచయం చేస్తున్నారు టాలెంటెడ్ యంగ్ డైరెక్టర్ రతన్ రిషి. ఆయన గతంలో రూపొందించిన ఉత్తర, ఆర్టిస్ట్ మూవీస్ మంచి ఫిలింమేకర్ గా పేరు తీసుకొచ్చాయి. ప్రస్తుతం తన మూడో చిత్రంగా యామినీ ఈఆర్ తో హీరోయిన్ సెంట్రిక్ కథతో "క్వీన్" సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను వన్ సర్కిల్ ఫిలింస్ బ్యానర్ నిర్మిస్తోంది. ఈ చిత్రంలో కాళకేయ ప్రభాకర్, అజయ్ ఘోష్ విలన్స్ గా నటిస్తున్నారు. ఈ మూవీలో ఎంతో స్పెషల్ గా, ఇంట్రెస్టింగ్ గా ఉండే హీరోయిన్ తండ్రి పాత్ర కోసం 90's హీరోల్లో ఒకరిని సంప్రదిస్తున్నారు.

ఈ రోజు వాలెంటైన్స్ డే సందర్భంగా "క్వీన్" సినిమా టైటిల్ గ్లింప్స్ రిలీజ్ చేశారు. ఈ టైటిల్ గ్లింప్స్ చూస్తే ప్రస్తుత సొసైటీతో ముడిపడి ఉన్న ఒక ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీని చూపించబోతున్నట్లు తెలుస్తోంది. రాళ్లమీద పేర్లతో కొన్ని ప్రేమ కథలు మిగిలిపోతాయి. తాజ్ మహల్ మీద గుర్తులుగా మరికొన్ని ప్రేమ కథలు మిగిలిపోతాయి. కానీ దేశపు మనుగడను మార్చే కొత్త శాసనంగా ఈ ప్రేమ కథ అని చెబుతూ..భారత రాజ్యాంగం, ఆర్టీఐ యాక్ట్, పీపుల్ సెంట్రిక్ గవర్నమెంట్ సిస్టమ్, యాక్ట్ ఆఫ్ లవ్ వంటివి చూపించడం క్వీన్ సినిమా టైటిల్ గ్లింప్స్ పై క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది. తను ప్రేమించిన వ్యక్తి కలను నిజం చేస్తూ... అతని కలకు చట్టబద్ధమైన గుర్తింపు తీసుకొచ్చేందుకు ఒక అమ్మాయి ఎలాంటి పోరాటం చేసింది అనేది ఈ చిత్రంలో స్ఫూర్తి కలిగించేలా చూపించనున్నారు దర్శకుడు రతన్ రిషి. ఈ సినిమా ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది.




## పురుష నుంచి చాటు చాటు సాంగ్ రిలీజ్



బత్తుల సరస్వతి సమర్పణలో కళ్యాణ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద బత్తుల కోటేశ్వరరావు నిర్మిస్తున్న కొత్త సినిమా 'పురుష:'. పక్కా ఫ్యామిలీ కథతో వినూత్నంగా ఎంటర్టైన్ చేయడానికి ప్రస్తుత తరానికి తగ్గట్టుగా ట్రెండీ మేకింగ్‌తో 'పురుష:' సినిమా రాబోతోంది. వీరు వులవల దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంతో పవన్ కళ్యాణ్ బత్తుల హీరోగా పరిచయం కాబోతున్నారు. హాసిని సుధీర్, రాయంచ కొక్కురి, విశిక, సప్తగిరి, కసిరెడ్డి రాజకుమార్ ముఖ్య పాత్రలలో కనిపించనున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు ఆడియన్స్ దృష్టిని ఆకర్షించగా.. రీసెంట్ గా వదిలిన టీజర్ సినిమాపై ఆసక్తి పెంచేసింది. ఈ నేపథ్యంలోనే ప్రమోషనల్ కంటెంట్ వదులుతూ తమ మూవీపై అంచనాలు క్రియేట్ చేస్తున్నారు మేకర్స్. ఈ క్రమంలోనే తాజాగా పురుష: నుంచి చాటు చాటు అనే లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. సికింద్రాబాద్ లోని కస్తూర్బా ఉమెన్స్ డిగ్రీ అండ్ పీజీ కాలేజీలో స్టూడెంట్స్ నడుమ ఈ సాంగ్ రిలీజ్ చేయడం జరిగింది. చిన్మయి శ్రీపాద పాడిన ఈ పాటకు అనంత శ్రీరామ్ లిరిక్స్ అందించగా.. శ్రవణ్ భరద్వాజ్ బాణీలు కట్టారు. చాటు చాటు అంటూ ఆకట్టుకునే మెలోడీ ట్యూన్ తో సాగిపోతున్న ఈ పాట ఆద్యంతం ఆకట్టుకుంటోంది. న్యాచురల్ షూటింగ్ లొకేషన్స్, ట్యూన్ కి తగ్గట్టుగా ఇచ్చిన మ్యూజిక్ తో ఈ సాంగ్ కలర్‌ఫుల్‌గా అనిపిస్తోంది. విడుదల చేసిన కాసేపట్లోనే ఈ సాంగ్ వైరల్ గా మారింది. పోస్టర్లతోనే చిత్రంపై మంచి బజ్‌ను క్రియేట్ చేసి అంచనాల్ని పెంచిన చిత్ర యూనిట్.. తాజాగా వదిలిన పాటతో క్లాస్ ఆడియన్స్ ని అట్రాక్ట్ చేశారు. ఈ సినిమాకు ఎడిటర్‌గా కోటి, ఆర్ట్ డైరెక్టర్‌గా రవిబాబు దొండపాటి పని చేస్తున్నారు. చిత్రంలో వెన్నెల కిషోర్, వి.టి.వి.గణేష్, అనంత శ్రీరామ్, పమ్మి సాయి, మిర్చి కిరణ్ వంటి కమెడియన్స్ అందరినీ కడుపుబ్బా నవ్విస్తారని టీం చెబుతోంది. ప్రస్తుతం ఈ సినిమాకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ ప్రకటించనున్నారు.

## ప్రభాస్ గారు ప్రశంసించడం గెలిచాననే ఫీల్ కలిగించింది

సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన "కపుల్ ఫ్రెండ్లీ" సినిమా ఈ రోజు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వచ్చి ఘన విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ తెలుగు, తమిళ భాషల్లో నిర్మించింది. అజయ్ కుమార్ రాజు.పి కో ప్రొడ్యూసర్ గా వ్యవహరించారు. ఈ చిత్రానికి అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహించారు. "కపుల్ ఫ్రెండ్లీ" సినిమాను ప్యాషనేట్ ప్రొడ్యూసర్, డిస్ట్రిబ్యూటర్ ధీరజ్ మొగిలినేని ఏపీ, తెలంగాణలో రిలీజ్ చేశారు. "కపుల్ ఫ్రెండ్లీ" సక్సెస్ సాధించిన నేపథ్యంలో మూవీ టీమ్ హైదరాబాద్ గోకుల్ థియేటర్ లో ప్రేక్షకుల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సక్సెస్ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. డైరెక్టర్ అశ్విన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మా కపుల్ ఫ్రెండ్లీ సినిమాను సక్సెస్ చేసిన ప్రతి ఒక్కరికీ థ్యాంక్స్. మీరంతా వాలెంటైన్స్ డేను మా మూవీ చూస్తూ సెలబ్రేట్ చేసుకోవడం చూస్తుంటే హ్యాపీగా ఉంది. మా సినిమాను చూసి అప్రిషియేట్ చేసిన రెబల్ స్టార్ ప్రభాస్ గారికి కృతజ్ఞతలు. అన్నారు.



## హే భగవాన్ నవ్విస్తుంది

### ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి



ఇటీవల లిటిల్‌హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయి, ఈషా వంటి బ్లాక్‌బస్టర్స్ చిత్రాలను అందించిన బన్నీవాస్, వంశీ నందిపాటిల సక్సెస్‌ఫుల్ ద్వయం తాజాగా నందిపాటి ఎంటర్‌టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై 'హే భగవాన్' అనే ఫుల్‌లెంగ్త్ అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రంలో సుహాస్, శివానీ నగరం, సీనియర్ నటుడు నరేష్, యాంకర్ స్రవంతి ప్రముఖ పాత్రల్ని పోషించారు. గోపీ అచ్చర దర్శకత్వంలో త్రిశుల్ విజనరీ స్టూడియోస్ పతాకంపై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ మూవీని ఫిబ్రవరి 20న రిలీజ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం నిర్మాత వంశీ నందిపాటి విలేకరులతో ముచ్చటించారు. ఆ విశేషాలివి.

**'హేభగవాన్' ఎలాంటి సినిమా?**

హేభగవాన్.. ఎంటర్‌టైన్‌మెంట్ సినిమా.. స్టోరీ లెవల్ నుంచి ఈ ప్రాజెక్టులో ఉన్నాను. ప్రజెంటర్‌గా ఉన్నాను. ఈ సినిమా పాయింట్‌లో ఫన్ ఉంటుంది. సినిమాలో బిజినెస్ అనేది ఒక ఎలిమెంట్ ఉంది. ఒక కొడుకు తన తండ్రి గురించి అర్థం చేసుకోవడానికి ఆ ఎలిమెంట్ ఉపయోగపడుతుంది. ఫన్ ప్లస్ ఎమోషన్ ఈ సినిమాలో ఉంటుంది. ప్రతి ఒక్కరిని కడుపుబ్బ నవ్వించడంతో పాటు హృదయానికి హత్తుకునే సినిమా ఇది.

**సినిమా ట్రైలర్, టీజర్‌లో బిజినెస్ అంటూ ఓ ఆసక్తికరమైన టాపిక్ పెట్టారు ఎందుకని?**

ఆసక్తి, బజ్ పెంచడానికి అలా పెట్టాం. అయితే ఆ బిజినెస్ ఏమిటనేది ఎవరూ ఊహించలేకపోతున్నారు.

**'హేభగవాన్' టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

సినిమాలో ఫాదర్ పాత్ర పేరు భగవాన్ అందుకే హే భగవాన్.. టైటిల్ పెట్టాం. అయితే తాజాగా సెన్సారు అభ్యంతరం వల్ల టైటిల్ మారే అవకాశం ఉంది. సెన్సిటివ్ టైటిల్ అంటున్నారు. గతంలో ఇలాంటి టైటిల్స్ వచ్చాయి. కానీ ఇప్పుడు వద్దు అంటున్నారు.సెన్సారు బోర్డు వాళ్లతో చర్చలు జరుగుతున్నాయి. ఒకవేళ హే భావన్‌గా మారే అవకాశం ఉంది.

**సుహాస్‌కు ఈ సినిమా ఎంత వరకు ప్లస్ అవుతుంది?**

గత కొంతకాలం నుంచి సుహాస్ ఎదురుచూస్తున్న కమర్షియల్ సక్సెస్ ఈసినిమాతో సాధించబోతున్నాడు. ఖచ్చితంగా ఆయన కెరీర్‌లో ఇది బిగ్గెస్ట్ కమర్షియల్ హిట్‌గా నిలుస్తుంది. ఈసినిమా ఆయన కెరీర్‌లో మైలురాయిగా నిలుస్తుంది. సత్యదేవ్‌తో, శ్రీవిష్ణుతో కూడా సినిమాలు ఉన్నాయి.

**మీరు సినిమాలను మంచి బజ్ తీసుకొచ్చి విడుదల చేస్తున్నారు? ప్రొడ్యూసర్‌గా మీ స్ట్రాటజీ ఏమిటి?**

మోర్ దెన్ ప్రాపర్‌గా క్రియేటివ్ స్ట్రాటజీస్ట్‌గా అనేది కరెక్ట్ పదం. అన్నీ దగ్గరుండి అన్నీ చూసుకుంటాను. దర్శకుడికి ఎక్కడైనా అనిపించిన దగ్గర సలహా ఇస్తాం. వాళ్లు ఓకే అంటేనే మార్పులు చేశాం. దర్శకుడు హ్యాపీ అయితే సినిమా బాగుంటుందనేది నా నమ్మకం. మొత్తం వాళ్ల అనుమతి మేరకే జరుగుతుంది.

**మీరు చెప్పిన మార్పులకు దర్శకులు ఎలా కన్వీన్స్ అవుతున్నారు?**

క్రియేటివి ఫ్రీడమ్ దర్శకులకే. కన్విన్సింగ్‌గా చెప్పినట్లయితే వాళ్లు కూడా ఒప్పుకుంటారు. లేదా మాకు ముందు ఉన్న సక్సెస్‌లను కావొచ్చు. అయితే దర్శకుడికే పూర్తి ఫ్రీడమ్ ఇవ్వాలి. కంటెంట్‌లో బలం ఉంటేనే మనం కూడా ఏమైనా చేయగలం.

**ఇప్పుడు చిన్న సినిమాల నిర్మాణం బాగా తగ్గిందనుకోవచ్చా?**

లిటిల్ హార్ట్స్, రాజు వెడ్స్ రాంబాయ్ తరువాత చిన్న సినిమాలు పెరిగాయి. ఇటీవల ఛాంబర్‌లో ఒక నెలలోనే 300 సినిమాల టైటిల్స్ రిజిష్టర్ అయ్యాయి. ఓటీటీ బిజినెస్‌లు కావడం లేదని ఓ క్లారిటీ వచ్చింది. అయితే కేవలం ఓటీటీ కోసం కూడా చేసే సినిమాలు పెరిగాయి.

**మీరు భవిష్యత్‌లో దర్శకత్వం చేస్తారా?**

దర్శకత్వం చేయను. నిర్మాతగా మంచి చిత్రాలు అందించాలనేది నా లక్ష్యం.

**బన్నీ వాసు గారితో మీ అనుబంధం?**

బన్నీ వాసుగారు నాకు బ్రదర్‌లాంటి వాడు. ఆయనతో మొదట్నుంచీ కలిసి ట్రావెల్ అవుతున్నాం. ఆయన ఓకే చేసిన నేను ఓకే చేసినట్లే.. మా ఇద్దరి అభిప్రాయాలు ఒకేవిధంగా ఉంటాయి

**పొలిమేర-3 డిటైల్స్ చెప్పండి?**

పొలిమేర3 ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుగుతోంది. ఏప్రిల్ లేదా మేలో ప్రారంభిస్తాం. హిందీలో మినహా దక్షిణాది సినిమాల్లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ సినిమాకు లీడ్ రోల్‌లో ఎవరైనాస్టార్ యాడ్ అయితే బాగుంటుంది అనుకున్నాం. త్వరలోనే తెలియజేస్తాం.

**మీ భవిష్యత్ ప్రణాళికలు?**

ఈటీవీవిన్‌తో కలిసి ఓ ప్రాజెక్టు చేస్తున్నాను. ఈ నెల 27 అది అనౌన్స్‌మెంట్ చేస్తాను. ఈటీవీతో మరికొన్ని ప్రాజెక్టులు చేస్తున్నాను.

**శివాజీ సాంప్రదాయిని సుప్పిని సుద్ధపూసని చిత్రాన్ని మీరు థియేటర్‌లో విడుదల చేస్తున్నారా?**

మార్చి 6న ఆ చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. ఈ చిత్రానికి సంబంధించి డిస్ట్రిబ్యూటర్‌గా సినిమాను విడుదల చేస్తున్నాను.

## ఏమో ఏమో ఇది గ్లింప్స్ విడుదల

దర్శకుడు డా. శైలేష్ కొలను, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ సరికొత్త రొమాంటిక్ కామెడీ సినిమా కోసం చేతులు కలిపారు. రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే అందమైన టైటిల్ ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా టైటిల్ తో పాటు గ్లింప్స్ ను ఆవిష్కరించారు."ఏమో ఏమో ఇది" అనే టైటిల్ వినగానే ఉల్లాసమైన ప్రేమ భావనలు మనసులో మెదులుతున్నాయి. చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ తల్లి-కొడుకుల మధ్య సరదా సంభాషణతో ప్రారంభమవుతుంది. నవతరం ప్రేమ బంధాలు, ఆధునిక వివాహాలు వంటి అంశాలను వినోదాత్మకంగా చూపించారు. గ్లింప్స్‌లో కథానాయిక తన ప్లేలిస్ట్‌లోని అలనాటి క్లాసిక్ పాటను ఆస్వాదిస్తూ కనిపిస్తుంది. ఆ సన్నివేశం ద్వారా ఆమె లోతైన భావోద్వేగ అనుబంధాన్ని, ప్రేమను ఎంతో అందంగా ఆవిష్కరించారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Printed at LAKSHYAM TELUGU DAILY, D. No.1227/1, 11 GPR Flats, Pedakakani Village and Mandal, Guntur, Andhra Pradesh - 522509 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : Sirikonda Augustin, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.